అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
బుధవారం 18-10-2023
సంపుటి : 9 సంచిక : 288
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
14 పేజీలు వెల : 6.50



వైభవంగా జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రధానోత్సవం

- ఇది గొప్ప ఆనందం : వహీదా రెహమాన్
- డబుల్ ఎఛీవ్‌మెంట్ : అల్లు అర్జున్

14లో..

ప్రతిపక్షాలతో ప్రమాదం

ప్రజలు జాగ్రత్తగుండాలే...

- అబద్ధాలతో, ఆపద మొక్కులతో వచ్చే వాళ్లను నమ్మకండి..
- చేనేత కార్మికులను ఆదుకునే బతుకమ్మ చీరెల పంపిణీని రాజకీయం చేయొద్దు..
- నేను ఎమ్మెల్యేగా ఉన్నా ఇంత మంచిగా చేసే వాడిని కాదేమో
- కండ్ల ముందు కనబడుతున్న అభివృద్ధిని చూసి మమ్మల్ని ఆశీర్వదించండి : సిరిసిల్ల, సిద్దిపేట ప్రజా ఆశీర్వాదసభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్



నవతెలంగాణ – కరీంనగర్ ప్రాంతీయప్రతినిధి / సిరిసిల్ల రూరల్ / సిద్దిపేట

"అబద్ధాలు, ఆపద మొక్కులతో ప్రతిపక్షాలు దుర్మార్గపు హామీలిచ్చి మనల్ని మోసం చేస్తాయి. వారి మోసాన్ని పసిగట్టి, ఆ పార్టీల ప్రమాదం నుంచి తప్పించుకోవాలి. కండ్ల ముందు ఉన్న అభివృద్ధిని చూసి మమ్మల్ని ఆశీర్వదించండి. విపక్షాల మోసపూరిత మాటలకు లొంగకండి' అని ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యాఖ్యానించారు. సోమవారం సిరిసిల్ల, సిద్దిపేట నియోజకవర్గాల్లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు.

సిరిసిల్లతో తనకు ఎంతో అనుబంధం ఉందని గుర్తు చేసుకుంటూ తన 70 ఏండ్ల జీవితంలో సిరిసిల్లలో వందసార్లు పర్యటించానన్నారు. ఆనాడు సిరిసిల్ల ప్రాంతాన్ని చూస్తే కన్నీళ్లు వచ్చేవని, అప్పట్లో ఏడుగురు చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకోవడంతో ఎంతో చలించిపోయానన్నారు. అప్పుడు పార్టీ నిధులు, చందాలు సేకరించి చేనేత కార్మికులకు సాయం చేశామని గుర్తు చేశారు. ఇప్పుడు పరిస్థితి పూర్తి భిన్నంగా మారిందని, చేనేత శాఖ మంత్రిగా కేటీఆర్ వచ్చాక రూపురేఖలు మారిపోయిన సిరిసిల్ల కండ్ల ఎదుటే ఉందని వివరించారు. చేనేత కార్మికులను ఆదుకొని ఉపాధి కల్పించేందుకే బతుకమ్మ చీరల పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. చివరికి ఈ పథకాన్ని కూడా రాజకీయం చేశారని, చీరలు నచ్చకపోతే తీసుకోవద్దని, అంతేగానీ చీరల పంపిణీని రాజకీయం చేయొద్దని విజ్ఞప్తి చేశారు. షోలాపూర్ ఎలా ఉంటుందో.. సిరిసిల్లనూ అలా చేయాలనేదే తమ ...13లో

టార్గెట్ ఉత్తర తెలంగాణ!



ఈ వ్యూహంలో భాగంగానే బస్సుయాత్ర

- బీఆర్ఎస్ కీలక నేతలపై రేవంత్ దృష్టి
- ఇప్పటికే మండవ, రేవూరితో చర్చలు
- కవిత ముఖ్య అనుచరులతోనూ రహస్య మంతనాలు
- రానున్న రాహుల్, ప్రియాంక

దక్షిణ తెలంగాణలో బలంగా ఉన్న కాంగ్రెస్...తాజాగా ఉత్తర తెలంగాణే లక్ష్యంగా ముందుకెళ్తున్నది. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో కారు పార్టీకి బ్రేకులేసి, కమలం పువ్వు రెక్కలు రాలగొట్టేందుకు ఆయా పార్టీల్లోని నేతల ముఖ్య అనుచరులు, మండలస్థాయి నాయకులపై రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. కవిత ముఖ్య అనుచరులతోనూ రహస్యమంతనాలు జరుపుతున్నారనే ప్రచారం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమవుతున్నది.

నవతెలంగాణబ్యూరో –హైదరాబాద్

ఉత్తర తెలంగాణే లక్ష్యంగా కాంగ్రెస్ తన వ్యూహాలకు పదును పెడుతోంది. నిజామాబాద్ జిల్లాలోని పలు నియోజకవర్గాలపై ప్రభావం చూపే సత్తా ఉన్న బీఆర్ఎస్ నేత మండవ వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లాకు చెందిన బీజేపీ నేత రేవూరి ప్రకాశ్‌రెడ్డితో రేవంత్‌రెడ్డి ఇప్పటికే సంప్రదింపులు జరిపారు. వారు కూడా పార్టీ మారేందుకు సుముఖత వ్యక్తం చేశారు. వారిద్దరూ కాంగ్రెస్ కండువా కప్పుకోవడమే మిగిలి ఉంది. ఉత్తర తెలంగాణపై పట్టు సాధించడమే టార్గెట్‌గా పెట్టుకుని మరీ మూడు రోజులపాటు బస్సుయాత్రకు కాంగ్రెస్ పూనుకున్నది. ఆ యాత్రలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పాల్గొనడం ఆ పార్టీకి మరింత ఊపు తేనుంది.

రాష్ట్రంలో 2018 ముందస్తు ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ 21 స్థానాలు సాధించింది. దక్షిణ తెలంగాణ నుంచి 19 మంది విజయం సాధించారు. ఉత్తర తెలంగాణలో మాత్రం దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జగ్గారెడ్డి మాత్రమే గెలుపొందారు. ఎప్పటిలాగే దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ బలంగా ఉంది. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో ఆ పార్టీ రెండు, మూడు నెలల వ్యవధిలోనే తిరుగులేని శక్తిగా పుంజుకున్నది. ఆ రెండు జిల్లాల్లోని 22 స్థానాలకు 16 నుంచి 18 సీట్లు సులభంగా గెలిచే అవకాశం ఉందని కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లో కూడా ఆశించిన స్థాయిలో సీట్లు లభిస్తాయనే అంచనా ఆ పార్టీకి ఉంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ ఆ పార్టీ పుంజుకున్నది. దక్షిణాదిపై పట్టుదొరకడంతో ఉత్తరాదిపై ప్రధానంగా ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే ఎన్నికల ప్రచారాన్ని ఉత్తర తెలంగాణ నుంచి ప్రారంభిస్తున్నది. ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీని రంగంలోకి దించింది. బస్సుయాత్రలో భాగంగా అనేక వర్గాలతో సమావేశాలు ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రంలో మూడు రోజులపాటు వారు ...13లో



బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఉద్యోగాల భర్తీ ఏది?

- కాంగ్రెస్ హామీలనే పెంచి చెప్పిన కేసీఆర్
- మేము రెండులక్షల ఉద్యోగాలు భర్తీ అన్నాం... దాన్ని ఎందుకు పెంచలేదు?
- కేసీఆర్ డబ్బు, మద్యాన్ని నమ్ముకున్నారు
- బీజేపీ, బీఆర్ఎస్ పోటీ పడి ఉపఎన్నికల్లో వందల కోట్లు ఖర్చు చేశాయి
- ప్రవళికది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే
- ఫోరెన్సిక్ నివేదిక రాక ముందే... డీసీపీ ప్రెస్ మీట్ ఎలా పెడతారు?
- డీసీపీపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం
- **30 లక్షల మంది నిరుద్యోగులు తలుచుకుంటే 90 సీట్లతో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం : రేవంత్ రెడ్డి**

వివరాలు 13లో..

ఆ బాధ్యత పార్లమెంటుదే

స్వలింగ సంబంధాలను చట్టబద్ధం చేయలేం : సుప్రీం స్పష్టీకరణ



న్యూఢిల్లీ : ప్రస్తుత రూపంలోని ప్రత్యేక వివాహ చట్టం రాజ్యంగ స్వభావాన్ని సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం సమర్థించింది. అయితే, స్వలింగ సంపర్కుల సంబంధాలకు చట్టబద్ధమైన ప్రతిపత్తి కల్పించడంపై చర్చించి, నిర్ణయించాల్సిన బాధ్యతను పార్లమెంట్‌కు విడిచిపెట్టింది.

స్వలింగ సంపర్కమనేది కేవలం పట్టణ ప్రాంతాలకు లేదా కులీన వర్గాలకు మాత్రమే పరిమితమైన భావన కాదని ఐదుగురు న్యాయమూర్తులు అంగీకరించారు. అయితే స్వలింగ సంపర్కుల మధ్య సంబంధాలను లాంఛన ప్రాయంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని న్యాయస్థానం ఆదేశించగలదా లేదా అనే అంశంపై న్యాయమూర్తులు పరస్పరం విభేదించుకున్నారు. స్వలింగ సంపర్కులైన జంటలను గుర్తించేందుకు ఒక క్రమబద్దీకరణ యంత్రాంగాన్ని రాజ్యాంగ అధికారులు రూపొందించాలని ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్, మరో ...6లో

మంత్రులది అవకాశవాదం

దేశంలో కులగణన చేపట్టాలి

- కాంగ్రెస్‌తో చర్చలు జరుగుతున్నాయి
- రానున్న ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఓటమి తప్పదు : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



మాట్లాడుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ–సూర్యాపేట

రాష్ట్ర మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ ప్రకటనలు అవకాశవాద రాజకీయాలకు నిదర్శనంగా ఉన్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విఘ్నేశ్వర ఫంక్షన్‌హాల్‌లో జరుగుతున్న ఆ పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ పార్లమెంట్ ఎన్నికల్లో ఏ కూటమి వైపు ఉంటారో చెప్పకుండా గోడ మీద పిల్లి లాగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బీజేపీతో కలిసి పని చేయడానికి బీఆర్ఎస్ ఉవ్విళ్లూరుతుందన్నారు. దేశంలో కులగణన ...13లో

న్యూస్‌క్లిక్‌లో పెట్టుబడులు పెట్టలేదు !

- చైనా నుంచి నిధులు రాలేదు
- నా విరాళాలు అన్నీ నా స్వంత సంపాదనే
- భారత్ ప్రాదేశిక సమగ్రతను దెబ్బ తీయాల్సిన అవసరమే లేదు
- నాలుగు పేజీల లేఖను విడుదల చేసిన నెవిల్లె రాయ్ సింగమ్



షాంఘై : న్యూస్‌క్లిక్‌పై దాడి కేసులో నిందితుడుగా ఢిల్లీ పోలీసులు చేర్చిన అమెరికన్ కోటీశ్వరుడు నెవిల్లె రాయ్ సింగమ్ తనపై ఎఫ్ఐఆర్‌లో చేసిన ఆరోపణలను తోసిపుచ్చుతూ నాలుగు పేజీల లేఖను మంగళవారం విడుదల చేశారు. పోలీసులు చేసిన ప్రతి ఆరోపణను ఖండిస్తూ ఆయన వివరణ ఇచ్చారు. న్యూయార్క్ టైమ్స్‌లో వచ్చిన వ్యాసం తప్పుదారి పట్టించేదని, పరోక్ష దాడికి ఉద్దేశించిందని ఆయన ఆ లేఖలో స్పష్టం చేశారు. ప్రస్తుతం తాను షాంఘైలో నివసిస్తున్నానని, తాను పుట్టినప్పటి నుండి కేవలం అమెరికన్ జాతీయుడిగా మాత్రమే వున్నానని పేర్కొన్నారు.



న్యూయార్క్ టైమ్స్‌లో వ్యాసం ప్రచురితమైన 12 రోజుల తర్వాత, ఢిల్లీ పోలీసులు రహస్యంగా ఎఫ్ఐఆర్‌ను రూపొందించారని ఆ లేఖ పేర్కొంది. అప్రతిష్టపాల్జేసే ఆరోపణలు, అభియోగాలు, తప్పుడు అంశాలతో నిండిన ఆ ఎఫ్ఐఆర్‌తో దాదాపు వందమంది జర్నలిస్టులను ఇంటరాగేట్ చేశారు. డజన్ల సంఖ్యలో అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. ఆ అరెస్టుల ప్రహసనం పూర్తయిన తర్వాత, ఎఫ్ఐఆర్‌ను వెల్లడించారు. అందులో తనతో పాటూ చాలామందికి పరువు నష్టం కలిగించేలా ఆరోపణలు చేశారని ఆ లేఖలో నెవిల్లె రాయ్ పేర్కొన్నారు. భారత్‌తో తనకు గల సన్నిహిత సంబంధాలను ఆయన ఆ లేఖలో వివరించారు. 2000 దశకం ప్రారంభంలో భారత్‌లో తన ఐటి కంపెనీ థాట్ వర్క్స్ కార్యాలయాలను ప్రారంభించానని చెప్పారు. అనేకమంది భారతీయ సహచరులతో కలిసి పనిచేశానని గుర్తు చేసుకున్నారు.

ఈ ఏడాది జులై 22న అంటే న్యూయార్క్ టైమ్స్ వ్యాసం ప్రచురణ తేదీకంటే ముందుగానే వాస్తవ ఖండనలన్నింటినీ అందచేశానని, కానీ ఆ పత్రిక వాటినేవీ ప్రచురించలేదన్నారు. పత్రికా స్వేచ్ఛ ప్రయోజనాలను న్యూయార్క్ టైమ్స్ ...6లో

అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే !



- ఇజ్రాయిల్ చర్యలపై ఐక్యరాజ్య సమితి హెచ్చరిక
- పదాతి దాడులకు సిద్ధమైతే ముందస్తు చర్యలు తప్పవన్న ఇరాన్
- నెతన్యాహుతో భేటీ కానున్న బైడెన్
- గాజాపై కొనసాగుతున్న దాడులు
- సరిహద్దు క్రాసింగ్స్ తెరిచేది లేదన్న ఇజ్రాయిల్

వివరాలు 6లో..

క్వాష్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

- చంద్రబాబు కేసులో శుక్రవారం తీర్పు



నవతెలంగాణ–న్యూఢిల్లీ బ్యూరో

స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై సుప్రీం కోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. శుక్రవారం తీర్పు ఇవ్వనుంది. అలాగే ఫైబర్ నెట్ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణను కూడా శుక్రవారానికి ...6లో



సహకరించండి...

- రాజకీయపార్టీలకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి విజ్ఞప్తి
- పార్టీల ప్రతినిధులతో భేటీ

వివరాలు 6లో..

వన్నె తగ్గిన కాగ్

స్వతంత్ర సంస్థపై పట్టు బిగించిన మోడీ ప్రభుత్వం

- అక్రమాల నిగ్గు తేలిస్తే బదిలీ వేటు
- విధేయులకు పదవుల పందారం




ప్రభుత్వ సంస్థల పనితీరులోని లోపాలను ఎండగట్టడం కాగ్ పని. తద్వారా తాను ఆడిట్ చేసిన సంస్థల వ్యవహారాలలో ఆర్థిక జవాబుదారీతనం, పారదర్శకత పెంచేందుకు ఆ సంస్థ ప్రయత్నిస్తుంది. అయితే కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇలాంటి స్వతంత్ర సంస్థలపై తనదైన శైలిలో పట్టు బిగించారు. దీంతో వాటి పనితీరు మందగిస్తోంది. ఇలాంటి సంస్థల్లో కాగ్ కూడా ఉండడం ఆందోళన కలిగించే విషయమే. కాగ్ సమర్థవంతంగా పనిచేయకుండా అధికారంలో ఉన్న వారే అడ్డుకుంటున్నారని అనేకరుజువులు కన్పిస్తున్నాయి



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాలకు సంబంధించి 2015లో కాగ్ 55 నివేదికలు అందజేయగా 2020లో ఆ సంఖ్య 14కు తగ్గిపోయింది. అంటే నివేదికలు 75% తగ్గాయన్న మాట. 2015లో కాగ్ నుండి 55 నివేదికలు వస్తే ఆ తర్వాత సంవత్సరాలలో వాటి సంఖ్య 42, 45, 23, 21, 14కు తగ్గుతూ వచ్చింది. రక్షణ ఆడిట్ నివేదికలు 2017లో ఏడు అందగా 2020లో ఒక్కటీ రాలేదు. గతంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు కాగ్ తన నివేదికల ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టింది. 2జీ వేలం, బొగ్గు గనుల వేలం, కామన్వెల్త్ క్రీడలు ...6లో

అస్మదీయులకు అందలం



కాగ్‌లో మోడీ విధేయుడిగా పేరున్న గుజరాత్ కేడర్ అధికారి గిరీష్ ముర్ము తన బాస్‌కు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు చూపవద్దంటూ సీనియర్ అధికారులను బెదిరించారు. దీనికి సంబంధించిన టేపు సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. గిరీష్ బెదిరింపులను అనేక మంది సీనియర్ అధికారులు బాహాటంగా బయటపెట్టినా ఆయనపై ఎలాంటి చర్యలు లేవు. గుజరాత్ అల్లర్లపై విచారణ జరిపిన నానావతి కమిషన్ ఎదుట సాక్ష్యమిచ్చిన అధికారులను కూడా ఆయన బెదిరించారు. దీనికి ప్రతిఫలంగా మోడీ ఆయన్ని జమ్మూకాశ్మీర్‌కు గవర్నరును చేశారు. ఆ తర్వాత కాగ్‌లో నియమించారు.

దేశంలో 60 శాతం ప్రజలకు 'ఇండియా' ప్రాతినిధ్యం : రాహుల్ గాంధీ

ఐజ్వాల్ : ప్రతిపక్ష పార్టీల 'ఇండియా కూటమి' దేశంలోని 60 శాతం ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తోందని కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ మంగళవారం తెలిపారు. ఇది బిజెపికి కంటే ఎక్కువేనని చెప్పారు. మిజోరం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో ప్రచార కార్యక్రమాల్లో రాహుల్ గాంధీ పాల్గొంటున్నారు. మిజోరంలో పట్టు సాధించడానికి రాష్ట్రంలో ప్రధాన పార్టీలైన ఎంఎన్ఎఫ్, జెడ్‌పిఎంను బిజెపి ఉపయోగించుకుంటుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వృద్ధులకు నెలకు రూ.2 వేల పింఛన్, రూ.750కే గ్యాస్ సిలిండర్ సిలిండర్, పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం.. వంటి హామీలను రాహుల్ గాంధీ ఇచ్చారు. మతాలు, సంస్కృతులతో సంబంధం లేకుండా ప్రజలందరీ స్వేచ్ఛ, సామరస్యం, రాజ్యాంగ విలువలను రక్షిస్తూ 'దేశం యొక్క ఆలోచన'ను 'ఇండియా' కూటమి కాపాడుతుందన్నారు. మిజోరం ప్రజలు తమ స్వేచ్ఛ, విశ్వాసాలు, సంప్రదాయాలు, భవిష్యత్తు కోసం నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

పాలస్తీనాకు మద్దతుగా పోస్ట్.. యూపీలో కానిస్టేబుల్‌పై వేట

ఖీంపుర్‌ఖేరీ: పాలస్తీనాకు మద్దతుగా సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ పెట్టిన ఓ కానిస్టేబుల్‌పై ఉత్తర్‌ప్రదేశ్‌లో సస్పెన్షన్ వేటు పడింది. పాలస్తీనాకు విరాళాలు కోరుతూ సుహైల్ అన్సారీ అనే కానిస్టేబుల్ చేసిన విజ్ఞప్తి సోషల్ మీడియాలో వైరల్‌గా మారిందని స్థానిక ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఈ వ్యవహారంపై దర్యాప్తునకు ఆదేశించిన ఎస్పీ.. అన్సారీని విధుల నుంచి సోమవారం సస్పెండ్ చేశారని పేర్కొన్నారు.

వెనిజులా దౌత్యవేత్తను విడుదల చేయాలి

- అమెరికా అక్రమ నిర్బంధంలో ఉన్న సామాజిక సంస్థల భారీ ర్యాలీ

కారకాస్ : గత రెండేళ్లుగా అమెరికా అక్రమ నిర్బంధంలో ఉన్న వెనిజులా దౌత్యవేత్త అలెక్స్ సాబ్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాజధాని కారకాస్‌లో సామాజిక సంస్థలు భారీ ర్యాలీ నిర్వహించారు. వెనిజులా దౌత్యవేత్త అలెక్స్ సాబ్‌ను ఆఫ్రికా దేశం కాబో వెర్డేలో అక్రమంగా అరెస్టు చేసి తరువాత అమెరికాకు అప్పగించారు. అన్ని అంతర్జాతీయ చట్టాలను అమెరికా ఉల్లంఘిస్తూ అలెక్స్ సాబ్‌ను అక్రమంగా నిర్బంధంలో ఉంచుకుంది. చిత్రహింసలకు గురి చేస్తోంది. అలెక్స్ సాబ్ విడుదల కోసం 'ఫ్రీ అలెక్స్ సాబ్ మూవ్‌మెంట్' పేరుతో సామాజిక సంస్థలు, ఇతరులు ఉద్యమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగం జరిగిన ర్యాలీలో సాబ్ భార్య కామిలా ఫాబ్రితో పాటు పాలస్తీనా, రష్యా, చైనా, బెలారస్ దౌత్య ప్రతినిధులు కూడా హాజరయ్యారు. వెనిజులా ప్రజలకు మద్దతుగా చేసిన కృషిగానూ ఈ ఏడాది నోబుల్ శాంతి బహుమతికి అలెక్స్ సాబ్‌ను ట్యునీషియన్ లీగ్ ఫర్ హ్యూమన్ రైట్స్ అనే సంస్థ నామినేట్ చేసింది.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి మరియు సంస్థలకు తెలియజేయునది ఏమనగా నా యొక్క క్లయింట్, ఎం.అంజయ్య, తండ్రి: స్వర్గీయ ఎం.యాదయ్య, కేరాఫ్: ఇంటి నెం.1-2-234/13/49/41, అరవింద్ నగర్, దోమలగూడ, హైదరాబాద్ వారు దిగువ పేర్కొన్న ఆస్తిని అనగా ఫ్లాట్ నెం.304, రెండో అంతస్తు, ప్రత్యేక మున్సిపల్ నెం.1-2-215/బి/304 (పిటిఐఎన్ నెం.1090120591), విస్తీర్ణం 900చ.అ. (కామన్ ఏరియా మరియు ఒక స్కూటర్ పార్కింగ్‌తో కలుపుకొని) కొనుగోలు చేయాలని భావిస్తున్నారు. అవిభాజ్యమైన విస్తీర్ణంలో దీని యొక్క వాటా 21.00 చ.గ. చిత్రగుప్తా ప్యాలెస్, ఇంటి నెం.1-2-215/బి, గగన్‌మహల్, దోమల్‌గూడ, హైదరాబాద్ చిరునామా వద్ద ఉన్న ఆస్తిని దీని యొక్క యజమాని ప్రకాష్ చంద్ర శ్రీవాస్తవ, దీని యొక్క జి.పి.ఎ. హోల్డర్ అజయ్ జైన్ ద్వారా రిప్రెజెంట్ చేస్తున్నారు.

ఇందుమూలంగా ఎవరైనా వ్యక్తి లేదా వ్యక్తులకు పైన పేర్కొన్న ఆస్తికి సంబంధించి ఎలాంటి అభ్యంతరాలు/ హక్కులు ఉన్నట్లయితే దయచేసి దిగువ సంతకందారును ముందస్తు అనుమతిని పొందిన అనంతరం సంబంధిత డాక్యుమెంట్లతో పాటుగా ఈ ప్రకటన జారీ చేసిన తేదీ నుంచి 15రోజుల్లోపు దిగువ పేర్కొన్న చిరునామాలో సంప్రదించాల్సిందిగా కోరడమైనది. పైన పేర్కొన్న ఆస్తికి సంబంధించి నిర్దిష్ట గడువు లోపు ఎలాంటి అక్షేపణలు లేదా హక్కులు ఉన్నట్లు తమకు అందకపోయినట్లయితే సంబంధిత ఆస్తి కొనుగోలు లావాదేవీని కొనసాగిస్తారని తెలియజేయనైనది.

సం/-
(జి.వెంకటసుబ్బయ్య)
అడ్వకేట్
ఆఫీస్ నెం.221, రెండో అంతస్తు, కుబేరా టవర్స్, నారాయణగూడ, హైదరాబాద్-29. సెల్: 9866573130

IN THE COURT OF HON'BLE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT : HYDERABAD
O.S. No. 2662 OF 2023

Between :
M/s. ICICI BANK LIMITED ...Plaintiff
Versus
Mr. D RAJESH ...Defendant

To,
Mr. D Rajesh S/o. Dasaraju Chandrasekhar Raju, Aged : 31 years, Occ : Software Developer, R/o. 8-3-67 6/ 14/1, Engineers Colony, Khairatabad, Hyderabad, Telangana- 500045.
And also at
R/o. 8-115-6, HMM High School, Kodur, Kadapa, Andhra Pradesh- 516101.
And also at
Techwave Consulting India Pvt Ltd., Phoneix Avanee Seq, Phoneix Building, Phase II, Hitechcity, Hyderabad- 500081. (M) 8885802268
Email: drvarma91@gmail.com ...Defendant

Whereas the Plaintiff herein has instituted the suit **O. S No.2662 of 2023** against you for recovery of an amount of **Rs.7,73,418.00/-** along with interest. Take notice that the above suit is posted to **15-12-2023** for your appearamce on which day you are required to be present before the Hon'ble XXII Junior Civil Judge, City Civil Court, Hyderabad, at **10:30 A.M**, either personally or through a counsel duly instructed, in case you fail to appear before the Hon'ble XXII Junior Civil Judge, City Civil Court, Hyderabad, on **15-12-2023** at 10.30 A.M. the suit will be heard and determined in your absence.

(BY THE ORDER OF THE COURT)
B. Ravindra Reddy, Advocate,
Off : Flat No. 204, 3rd Floor, H. No. 2-2-14/2, Praveen Residency, D.D. Colony, Near OU Campus, Hyderabad- 500007.

IN THE COURT OF HON'BLE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT : HYDERABAD
O.S. No. 2663 OF 2023

Between :
M/s. ICICI BANK LIMITED ...Plaintiff
Versus
Mr. Vema Ramesh ...Defendant

To,
Mr. Vema Ramesh
S/o. Sri Vema Venkata Subbaiah, Aged : 32 years, Occ : Ass Cons, R/o. H No. 8-90/8, Sai Nagar Colony, Boduppal, Hyderabad- 500092.
And also at
2/34, Gollapalli, Kumarakalva, Cuddapah, Andhra Pradesh- 516259.
And also at
Infosys Ltd., Pocharam, Ghatkesar, Hyderabad- 500088. (M) 6304665894
Email: rameshvema23@gmail.com. ...Defendant

Whereas the Plaintiff herein has instituted the suit **O. S No.2663 of 2023** against you for recovery of an amount of **Rs. 8,29,748.00/-** along with interest. Take notice that the above suit is posted to **15-12-2023** for your appearamce on which day you are required to be present before the Hon'ble XXII Junior Civil Judge, City Civil Court, Hyderabad, at **10:30 A.M**, either personally or through a counsel duly instructed, in case you fail to appear before the Hon'ble XXII Junior Civil Judge, City Civil Court, Hyderabad, on **15-12-2023** at 10.30 A.M, the suit will be heard and determined in your absence.

(BY THE ORDER OF THE COURT)
B. Ravindra Reddy, Advocate,
Off : Flat No. 204, 3rd Floor, H. No. 2-2-14/2, Praveen Residency, D.D. Colony, Near OU Campus, Hyderabad- 500007.

TRIMURTHI LIMITED

CIN: L67120TG1994PLC018956,
Regd Off: 5-8-354/1106, Office No. 1106, Ratna Block, Raghav Ratna Towers, Chirag Ali Lane, Hyderabad, Telangana - 500001. Ph: 040-23314435;
E: info@trimurthidrugs.com; W: www. trimurthidrugs.com

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు సారాంశం

(ఇపిఎస్‌కు మినహా రూ.లక్షల్లో)

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	30.06.2023 (ఆడిట్‌చేయనివి)	30.09.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సం॥ 31.03.2023 (ఆడిట్‌చేసినవి)
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	92.84	195.37	4.47	140.46
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(6.77)	(15.52)	(7.96)	(5.85)
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(6.77)	(15.52)	(7.96)	(5.85)
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	(6.79)	(16.87)	(8.50)	(5.99)
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/ (నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(1.67)	(11.59)	(8.50)	(4.79)
6.	ఈక్విటీ వాటా మూలధనం	810.00	810.00	810.00	810.00
7.	రిజర్వులు (గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా (రివాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	(103.75)	(102.08)	(99.82)	(90.48)
8.	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-ల చొప్పున) (కొనసాగుతున్న ఆపరేషన్ల కొరకు) 1. బేసిక్:	(0.08)	(0.21)	(0.10)	(0.07)
	2. డైల్యూటెడ్:	(0.08)	(0.21)	(0.10)	(0.07)

గమనికలు:
సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్ఇతో దాఖలుచేయబడిన 30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. 30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్: www.bseindia.com పై మరియు కంపెనీ వెబ్‌సైట్: www.trimurthidrugs.com పై అందుబాటులో ఉంటాయి.

For Trimurthi Limited
సం/-
(రవి భంగాడియా)
డైరెక్టర్ (DIN: 03434400)
తేది: 17-10-2023
ప్రదేశం: హైదరాబాద్

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: "చోళ క్రెస్ట్", సి54& 55, సూపర్ బి-4, తిరు గ్రామం, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
బ్రాంచ్ చిరునామా: 102, మొదటి అంతస్తు, మందనా టవర్స్, 7-1-59/2, 59/6, హైదరాబాద్-500016.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

మీరు దిగువ పేర్కొన్న రుణగ్రహీత/ తాకట్టుదారునకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద మీపై ప్రొసీడింగ్స్‌ను కంపెనీ ప్రారంభించింది మరియు రుణగ్రహీత/ల కొరకు రిజిస్టర్డు పోస్టు అక్నాలెడ్జ్‌మెంట్ ద్యూచే చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద మీకు పంపబడిన నోటీసు చేరకుండానే వెనుదిరిగింది. కావున, మిమ్మల్ని కోరడమేమనగా ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోపు వడ్డీతో సదరు ఖాతాపై పేర్కొన్న బాకీపడిన రుణం మొత్తాలను చెల్లించుటకు నోటీసు స్వీకరించగలరు, విఫలం చెందిన విషయంలో, వడ్డీతో పాటు కాస్ట్‌లతో పాటుగా దీని బకాయిలను రాబట్టుటకు దిగువ పేర్కొన్న సెక్యూరిటీ ఎన్‌ఫోర్సింగ్‌నే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద దీని హక్కును వినియోగించుట ద్వారా మీపై కంపెనీ చర్యలు ప్రారంభించును. బ్యాంకుకు అందుబాటులోఉన్న ఏదేని ఇతర అవసరాలకు పక్షపాతం లేకుండా మీకు ఈ నోటీసు పంపబడినదని పేర్కొనడం అవసరం. కంపెనీకి అందుబాటులోఉన్న ఏదేని ఇతర రెమెడీకు దురభిప్రాయం లేకుండా ఈ నోటీసు పంపబడినదని పేర్కొనడం అవసరం.

లోన్ అకౌంట్ నెం.& రుణగ్రహీత/ల యొక్క పేరు మరియు చిరునామా	రుణ మొత్తం	బకాయి ఉన్న మొత్తం
లోన్ అకౌంట్ నెంబర్. HE01HYR00000018998. డిమాండ్ నోటీసు: తేది:09-10-2023 1) రజిని గుండ్ల ఉగ్గం వెంకటేశ్వర్లు (దరఖాస్తుదారుడు), 2) నాగేశ్వర్‌రావు గుండ్ల (సహ-దరఖాస్తుదారు) 3) వినాయక కిరాణ జనరల్ స్టోర్ (సహ-దరఖాస్తుదారు), అందరి చిరునామా: 6-40/1/3, నాగార్జున వెంచర్, ఇస్నాపూర్, పటాన్‌చెరు, హైదరాబాద్, కరెంట్ సబ్-స్టేషన్ దగ్గర, మెదక్, తెలంగాణ-502307.	రూ. 52,00,000/-	రూ.52,19,024.00 తేది:09-10-2023 నాటికి వడ్డీతో పాటు కలుపుకొని

ఆస్తి యొక్క షెడ్యూల్:
ఆస్తికి సంబంధించి ప్లాట్ నెం.120 సి (ఉత్తర భాగం), సర్వే నెం.496, విస్తీర్ణం 200 చ.గ. లేదా 167.2చ.మీ. దీని యొక్క ప్లాన్ అనెక్స్ చేయబడింది, నాగార్జున రెసిడెన్సి, ఇస్నాపూర్ గ్రామం, పటాన్‌చెరు మండలం, జిపి ఇస్నాపూర్, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ, ఎంపి పటాన్‌చెరు, జడ్‌పి మెదక్, సంగారెడ్డి రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్, సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ జిల్లా: సంగారెడ్డి మరియు **హద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం.120డి, దక్షిణం: ప్లాట్ నెం.120సి (దక్షిణ భాగం), తూర్పు: 33' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.120ఎఫ్.

తేది:18-10-2023, ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం:6వ అంతస్తు (లెవల్2), భవనం నెం.క్యూ2, అరంగ క్యూ పార్క్, జన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్డు, ఘన్సోలి, నవీ ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

ఏదైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు **శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్** వారు **శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌**తో అమాల్గమేట్ అయ్యారు, దీని తదనంతరం **శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ లిమిటెడ్‌ను శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌**గా మార్చడం జరిగింది. రుణ సదుపాయాన్ని పొందినప్పటికీ రుణగ్రహీతలు/హామీదారులు బకాయి ఉన్న తేదీల నాటికి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. బకాయిలను సకాలానికి చెల్లించని కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క నిర్దేశాలు/మార్గదర్శకాల ప్రకారం వారి యొక్క అకౌంట్‌ను నాన్ పెర్ఫామింగ్ అస్సెట్‌గా వర్గీకరించడం జరిగింది. దీనికి అనుగుణంగా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం మరియు సెక్షన్ 13(2)తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్3కు అనుగుణంగా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని బకాయిలు చెల్లించాల్సిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు దిగువ పేర్కొన్న తేదీల్లో పంపించారు. **సర్ఫేసి యాక్ట్,2002**లోని సెక్షన్ 13(2) ప్రకారం అసలు మరియు భవిష్య వడ్డీతో పాటుగా ఒప్పంద వడ్డీరేటు, ఇన్సిడెంటల్ వ్యయాలు, కాస్ట్స్, చార్జీలను కలుపుకొని నోటీసు ముట్టిన తేదీ నుంచి 60 రోజుల్లోపు బకాయిలను తిరిగి చెల్లించాలని కోరుతూ రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామీదారులకు తెలియజేయడం జరిగింది. వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు పంపించిన నోటీసులు బట్వాడా కాకుండా తిరుగు రశీదు లేకుండా వచ్చిన కారణంగా ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయనైనది. రుణగ్రహీతకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 ప్రకారం తనఖాపెట్టిన అస్తులను విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, తదితర వివరాలను పొందవచ్చును.

క్ర సం	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారుల యొక్క పేర్లు	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది:
1	1) **షకీల్ మొహమ్మద్ గౌస్, తండ్రి: షేక్ మహబూబ్,** వయస్సు:59 ఏండ్లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: చిరునామా-1: ప్లాట్ నెం.47, చంద్రగిరి కాలనీ, తిరుమలగిరి, సికింద్రాబాద్, చిరునామా-2: 9-1-83/84, ఎస్‌డి రోడ్డు, అమర్‌చంద్‌షామ్ కాంప్లెక్స్, హైదరాబాద్, 9703797452. 2) **లేక్ హుమాయూన్, తండ్రి:** సయ్యద్ జియా ఉల్ హక్, భర్త: కోశ్యాల్ షేక్ మహబూబ్, వయస్సు: 79 ఏండ్లు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం.2-3-290, మసీదు ప్రాంతం, సల్లగుట్ట, రామ్‌గోపాల్ పేట్, సికింద్రాబాద్-500003, 9703797452. 3) **మొహమ్మద్ ఇబ్రహీమ్, తండ్రి:** సయ్యద్ షేక్, వయస్సు: 64ఏండ్లు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి, నివాసం: ఇంటి నెం.401, జెవిఆర్ ఎన్‌క్లేవ్, నేచర్ క్యూర్ హాస్పిటల్, బల్కంపేట్, హైదరాబాద్, కార్యాలయం: గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ-అటవీ శాఖ, ఉద్యోగం: కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, ఐడి నెం.008, ఆదిలాబాద్, 8732226915. .....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారుకులు/చట్టబద్ధమైన వారసులు	13.06.2013 రుణం మొత్తం: రూ.25,00,0000/-	10.05.2023 బకాయి ఉన్న మొత్తం: రూ.1,21,48,627/-

స్థిరాస్తి యొక్క వివరాలు: సిహెచ్‌ఇడిపిటిఎఫ్05220002 **షెడ్యూల్ "ఎ":** ఆస్తికి సంబంధించి మున్సిపల్ పరిధిలోని నివాసం నెం.248/బి (2-3-260), విస్తీర్ణం 63.22 చ.గ. లేదా 52.86చ.మీ. రామ్‌గోపాల్‌పేట్, సికింద్రాబాద్, లీజ్‌హోల్డ్ ఇంటరెస్ట్‌తో పాటుగా స్థలం ఉన్నది మరియు దీని యొక్క **హద్దులు: తూర్పు:** 20 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** బ్లాక్ నెం.241/బి, **ఉత్తరం:** బ్లాక్ నెం.248/బి యొక్క పోర్షన్, **దక్షిణం:** బ్లాక్ నెం.249/బి.

పైన పేర్కొన్న పరిస్థితుల కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలకు, సహ-రుణగ్రహీతలకు మరియు/లేదా వారి యొక్క హామీదారులకు (ఎక్కడైతే వర్తింపదగినట్లయితే) తెలియజేయునది ఏమనగా బకాయి ఉన్న మొత్తాన్ని భవిష్య వడ్డీ మరియు వర్తింపదగిన చార్జీలతో కలుపుకొని నోటీసు ప్రచురణ తేదీ నుంచి 60రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరడమైనది, ఒకవేళ బకాయిని తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) ప్రకారం మరియు ఇతర వర్తింపదగిన నిబంధనలకు అనుగుణంగా బకాయిలను రాబట్టుకునేందుకు రుణగ్రహీతలు మరియు తనఖాపెట్టినవారి యొక్క సెక్యూరిటీ అస్తులను స్వాధీనం చేసుకోవడంతో పాటుగా చర్యలు చేపట్టబడునని తెలియజేయనైనది. దయచేసి గమనించాల్సిన విషయం ఏమిటంటే సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం, రుణగ్రహీత ఎవ్వరూ కూడా అతడి యొక్క సెక్యూర్డ్ అస్తులను అనగా నోటీసులో పేర్కొనబడినవి విక్రయం ద్వారా బదలాయించడం, లీజుకు ఇవ్వడం లేదా మరే ఇతర మార్గాల ద్వారా లావాదేవీలు నిర్వహించకూడదు, ఎలాంటి చర్యలు చేపట్టాలని భావించినా కచ్చితంగా సెక్యూర్డ్ క్రెడిటార్ నుంచి లిఖితపూర్వకంగా అనుమతి పొందాల్సి ఉంటుంది.

తేది:18-10-2023, ప్రదేశం: సికింద్రాబాద్
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం:6వ అంతస్తు (లెవల్2), భవనం నెం.క్యూ2, అరంగ క్యూ పార్క్, జన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్డు, ఘన్సోలి, నవీ ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

ఏదైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు **శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్** వారు **శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌**తో అమాల్గమేట్ అయ్యారు, దీని తదనంతరం **శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ లిమిటెడ్‌ను శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌**గా మార్చడం జరిగింది. రుణ సదుపాయాన్ని పొందినప్పటికీ రుణగ్రహీతలు/హామీదారులు బకాయి ఉన్న తేదీల నాటికి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. బకాయిలను సకాలానికి చెల్లించని కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క నిర్దేశాలు/మార్గదర్శకాల ప్రకారం వారి యొక్క అకౌంట్‌ను నాన్ పెర్ఫామింగ్ అస్సెట్‌గా వర్గీకరించడం జరిగింది. దీనికి అనుగుణంగా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం మరియు సెక్షన్ 13(2)తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్3కు అనుగుణంగా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని బకాయిలు చెల్లించాల్సిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు దిగువ పేర్కొన్న తేదీల్లో పంపించారు. **సర్ఫేసి యాక్ట్,2002**లోని సెక్షన్ 13(2) ప్రకారం అసలు మరియు భవిష్య వడ్డీతో పాటుగా ఒప్పంద వడ్డీరేటు, ఇన్సిడెంటల్ వ్యయాలు, కాస్ట్స్, చార్జీలను కలుపుకొని నోటీసు ముట్టిన తేదీ నుంచి 60 రోజుల్లోపు బకాయిలను తిరిగి చెల్లించాలని కోరుతూ రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామీదారులకు తెలియజేయడం జరిగింది. వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు పంపించిన నోటీసులు బట్వాడా కాకుండా తిరుగు రశీదు లేకుండా వచ్చిన కారణంగా ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయనైనది. రుణగ్రహీతకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 ప్రకారం తనఖాపెట్టిన అస్తులను విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, తదితర వివరాలను పొందవచ్చును.

క్ర సం	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారుల యొక్క పేర్లు	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది:
1	1) **తిరుమల రెడ్డి కోట, తండ్రి: నర్సింహా రెడ్డి,** వయస్సు: 45 ఏండ్లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ప్లాట్ నెం.113, రోడ్ నెం.1, ద్వారకామయి నగర్ కాలనీ, వనస్థలీపురం, హైదరాబాద్-500070, బి/ఓ: "బాలాజీ మోటార్స్& సర్వీసెస్" 11-1443/5, ఎన్‌టీఆర్ నగర్, ఎల్‌బి నగర్, హైదరాబాద్-500074, 9912314555, 2) **సుముల మహావీర్, తండ్రి:** పెంటయ్య, వయస్సు: 43 ఏండ్లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ఇంటి నెం.1-6-/6, కొట్ల గుడ్డ, బొటానికల్ గార్డెన్, హైదరాబాద్-500032, 9393939210. 3) **ముద్దగౌని శ్రీనివాస్, తండ్రి:** బాషయ్య అలియాస్ భాస్కర్ రావు, వయస్సు: 36ఏండ్లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ఇంటి నెం.5-3-308, సాహెబ్ నగర్, వనస్థలీపురం, హైదరాబాద్-500070, 900643304. .....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారుడులు/చట్టబద్ధమైన వారసులు	14.12.2012 రుణం మొత్తం: రూ.25,00,0000/-	14.03.2023 బకాయి ఉన్న మొత్తం: రూ. 1,69,70,569/-

స్థిరాస్తి యొక్క వివరాలు: విఎపిఎస్‌విఎస్‌టిఎఫ్1205310001 **షెడ్యూల్ "ఎ":** ఆస్తికి సంబంధించి ఖాళీ స్థలం యొక్క ప్లాట్ నెం.3, విస్తీర్ణం 530చ.గ. లేదా 443.13చ.మీ. సర్వే నెం.250 మరియు 253, అబ్దుల్లాపూర్ గ్రామం, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధి, ఎస్‌ఆర్‌ఓ అబ్దుల్లాపూర్, రంగారెడ్డి జిల్లా మరియు **హద్దులు: తూర్పు:** 20' వెడల్పు రోడ్డు, **పడమర:** 66' వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.4, **దక్షిణం:** ప్లాట్ నెం.2.
విఎపిఎస్‌విఎస్‌టిఎఫ్1205310001- స్థిరాస్తి యొక్క వివరాలు: **షెడ్యూల్ "బి":** ఆస్తికి సంబంధించి ఖాళీ స్థలం యొక్క ప్లాట్ నెం.2, విస్తీర్ణం 542చ.గ. లేదా 453.16చ.మీ. సర్వే నెం.250 మరియు 253, అబ్దుల్లాపూర్ గ్రామం, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధి, ఎస్‌ఆర్‌ఓ అబ్దుల్లాపూర్, రంగారెడ్డి జిల్లా మరియు **హద్దులు: తూర్పు:** 20' వెడల్పు రోడ్డు, **పడమర:** 66' వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.3, **దక్షిణం:** ప్లాట్ నెం.1.

పైన పేర్కొన్న పరిస్థితుల కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలకు, సహ-రుణగ్రహీతలకు మరియు/లేదా వారి యొక్క హామీదారులకు (ఎక్కడైతే వర్తింపదగినట్లయితే) తెలియజేయునది ఏమనగా బకాయి ఉన్న మొత్తాన్ని భవిష్య వడ్డీ మరియు వర్తింపదగిన చార్జీలతో కలుపుకొని నోటీసు ప్రచురణ తేదీ నుంచి 60రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరడమైనది, ఒకవేళ బకాయిని తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) ప్రకారం మరియు ఇతర వర్తింపదగిన నిబంధనలకు అనుగుణంగా బకాయిలను రాబట్టుకునేందుకు రుణగ్రహీతలు మరియు తనఖాపెట్టినవారి యొక్క సెక్యూరిటీ అస్తులను స్వాధీనం చేసుకోవడంతో పాటుగా చర్యలు చేపట్టబడునని తెలియజేయనైనది. దయచేసి గమనించాల్సిన విషయం ఏమిటంటే సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం, రుణగ్రహీత ఎవ్వరూ కూడా అతడి యొక్క సెక్యూర్డ్ అస్తులను అనగా నోటీసులో పేర్కొనబడినవి విక్రయం ద్వారా బదలాయించడం, లీజుకు ఇవ్వడం లేదా మరే ఇతర మార్గాల ద్వారా లావాదేవీలు నిర్వహించకూడదు, ఎలాంటి చర్యలు చేపట్టాలని భావించినా కచ్చితంగా సెక్యూర్డ్ క్రెడిటార్ నుంచి లిఖితపూర్వకంగా అనుమతి పొందాల్సి ఉంటుంది.

తేది:18-10-2023, ప్రదేశం: అబ్దుల్లాపూర్
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

విఎస్‌టి ఇండస్ట్రీస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: ఆజామాబాద్, హైదరాబాద్ - 500 020.
Phone: 91-40-27688000; Fax:91-40-27615336;
CIN: L29150TG1930PLC000576, Email:investors@vstind.com, website: www.vsthyd.com

30 సెప్టెంబర్ 2023 తో ముగిసిన మూడు నెలలు మరియు అర్థ సంవత్సర కాలానికి ఆడిట్ కాని ఆర్థిక ఫలితాలు యొక్క సారాంశము

(₹ లక్షలలో)

క్ర సం.	వివరములు	ముగిసిన ప్రస్తుత 3 నెలల కాలానికి 30-09-2023 (ఆడిట్ చేయని గణాంకాలు)	సంవత్సరప్రారంభం నుండి ముగిసిన ప్రస్తుత కాలానికి 30-09-2023 (ఆడిట్ చేయని గణాంకాలు)	సంబంధిత ముగిసిన 3 నెలల కాలానికి 30-09-2022 (ఆడిట్ చేయని గణాంకాలు)
1ఎ	కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం	45225	89310	43966
1బి	ఇతర ఆదాయం	2928	4135	3296
	మొత్తం ఆదాయం	48153	93445	47262
2	కాలానికి నికర లాభం (పన్ను, మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంలకు ముందు)	9912	20846	11876
3	కాలానికి నికర లాభం పన్నుకు ముందు (మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంలకు తరువాత)	9912	20846	11876
4	కాలానికి నికర లాభం పన్నుకు తరువాత (మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంలకు తరువాత)	7595	15965	9216
5	కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [కాలానికి లాభం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి ఉంది]	7540	15951	9170
6	ఈక్విటీ వాటా మూలధనం	1544	1544	1544
7	రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా)			
8	ప్రతి వాటా ఆర్జనలు (ఇపిఎస్) (ఒక్కొక్కటి ₹ 10/-) (వార్షికం కానిది)			
	ఎ) బేసిక్ మరియు డైల్యూటెడ్ ఇపిఎస్ అసాధారణ ఐటంలకు ముందు	49.18	103.38	59.68
	బి) బేసిక్ మరియు డైల్యూటెడ్ ఇపిఎస్ అసాధారణ ఐటంల తరువాత	49.18	103.38	59.68

సూచన :
1. పైన తెలిపిన ఫలితాలు సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్‌ఎక్స్ఛేంజీలతో దాఖలు చేసిన 30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసిక మరియు అర్థ సంవత్సర కాలం కొరకు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనా యొక్క సారాంశం. 30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసిక మరియు అర్థ సంవత్సర కాలం కొరకు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల యొక్కపూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజీ వెబ్‌సైట్‌లు (www.bseindia.com, www.nseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ (www.vsthyd.com) లలో అందుబాటులో ఉన్నవి.
2. సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ అవసరాలు) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్స్ 33 ప్రకారం పైన పేర్కొన్న ఫలితాలు సంస్థాగత ఆడిటర్లచే పరిమిత సమీక్ష చేపట్టబడినవి, వారు దానిపై ఎటువంటి ఆక్షేపణలు లేని నివేదికను జారీ చేసినారు.

విఎస్‌టి ఇండస్ట్రీస్ లిమిటెడ్ కొరకు
సం/-
ఆదిత్య దేవ్ గుప్తా
మేనేజింగ్ డైరెక్టర్
DIN : 07849104

స్థలం : లక్నో
తేది : 17 అక్టోబర్, 2023

Dr.Reddy's

పోస్టల్ బ్యాలెట్ యొక్క ప్రకటన

సభ్యులకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సమయానుసారం అమలులో ఉన్న ఏదేని చట్టబద్ధమైన మార్పులు లేదా రీ-ఎనాక్ట్‌మెంట్‌తో సహా కంపెనీల (యాజమాన్య & పరిపాలన) రూల్స్ 2014 ("రూల్స్") యొక్క రూల్ 22 మరియు చట్టం యొక్క ఇతర వర్తించు ఏర్పాట్లు, రూల్స్, సర్క్యులర్లు మరియు అందులో నోటిఫికేషన్లతో చదువుకొనే కంపెనీల చట్టం 2013 ("ఇకమీదట చట్టంగా వ్యవహరించబడుతుంది") యొక్క సెక్షన్ 110 యొక్క నిబంధనలకు అనుగుణంగా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ('ఎంసిఎ సర్క్యులర్లు')చే జారీ చేయబడిన జనరల్ సర్క్యులర్లు నెం. 11/2022 తేది డిసెంబరు 28, 2022 మరియు 9/2023 తేది సెప్టెంబర్ 25, 2023తో సహా ఇతర సంబంధిత సర్క్యులర్లతో చదువుకొనే వరుసగా జనరల్ సర్క్యులర్లు నెం. 14/2020 తేది ఏప్రిల్ 8, 2020 మరియు 17/2020 తేది ఏప్రిల్ 13, 2020 ప్రకారం కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 149 షరతులను అనుసరించి కంపెనీ యొక్క స్వతంత్ర డైరెక్టర్లగా డాక్టర్ అల్పానా హన్స్‌రాజ్ సేత్ (DIN:01183914) యొక్క నియామకం యొక్క ఆమోదంనకు "ప్రత్యేక తీర్మానం" కొరకు ఎలక్ట్రానిక్ పద్ధతుల ద్వారా ఓటింగ్ (రిమోట్ ఇ-ఓటింగ్), పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ద్వారా వారి ఆమోదము పొందుటకు డా. రెడ్డీస్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ ('ది కంపెనీ') పొందగోరుచున్నది.

ఎంసిఎ సర్క్యులర్లకు అనుగుణంగా రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియ మరియు విధానం ఇతర విషయాలను సూచిస్తూ పోస్టల్ బ్యాలెట్ నోటీస్ ('నోటీస్') డిపాజిటరీస్ మరియు కంపెనీ / డిపాజిటరీతో నమోదు చేసుకున్న ఇ-మెయిల్ చిరునామాలు గల వారి నుండి అక్టోబర్ 6, 2023 ('కటాఫ్ తేది') స్వీకరించిన నాటికి సభ్యుల రిజిస్టర్ / బెనిఫిషియల్ స్వంతదారుల జాబితాలో పేర్లు గల సభ్యులకు ఎలక్ట్రానిక్ పద్ధతుల ద్వారా సోమవారం, అక్టోబర్ 16, 2023న పంపించడమైనది. కటాఫ్ తేదీ నాటికి సభ్యులు కాని ఏ వ్యక్తి అయినా ఈ నోటీసును సమాచారం కొరకు మాత్రమే అని భావించవలెను.

ఇ-ఓటింగ్ సదుపాయమును నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ ('ఎన్ఎస్‌డిఎల్') ది ఏజెన్సీ యొక్క సేవలను కంపెనీ వినియోగిస్తున్నది. ఇ-ఓటింగ్ కాల వ్యవధి మంగళవారం అక్టోబర్ 17, 2023 (ఉ. గం. 9.00 ఐఎస్‌టి) వద్ద ప్రారంభమవుతుంది మరియు బుధవారం నవంబర్ 15, 2023 (సా.గం.5.00 ఐఎస్‌టి) వద్ద ముగుస్తుంది. అతరువాత ఓటింగ్ కొరకు ఎన్ఎస్‌డిఎల్‌చే ఇ-ఓటింగ్ మాడ్యూల్ నిలిపివేయబడుతుంది. ఇ-ఓటింగ్ కొరకు వివరణాత్మక సూచనలు నోటీస్ యొక్క భాగంగా ఇవ్వబడినవి మరియు సభ్యులు వారి ఓటు వేయుటకు ముందు శ్రద్ధగా చదువుకొనవలసినదిగా అభ్యర్థించడమైనది.

ఒకవేళ ఏవేని విచారణలు విషయంలో www.evoting.nsdl.com యొక్క "డౌన్‌లోడ్స్" సెక్షన్ వద్ద అందుబాటులో గల వాటాదారులకు ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్ మరియు వాటాదారుల కొరకు తరుచుగా అడుగు ప్రశ్నలు (ఎఫ్ఎక్యూలు)ను సభ్యులు చూడవచ్చును లేదా టోల్ ఫ్రీ నెం. +91-22-48867000 మరియు +91-22-24997000పై ఎన్ఎస్‌డిఎల్ హెల్ప్‌డెస్క్‌కు కాల్ చేయవచ్చును లేదా evoting.nsdl.co.in వద్ద అభ్యర్థనను పంపించవచ్చును.

వివరణాత్మక నివేదికతోపాటు నోటీసును www.drreddys.com వద్ద కంపెనీ యొక్క వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. ఇది www.bseindia.com మరియు www.nseindia.com వద్ద స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల యొక్క వెబ్‌సైట్‌పై మరియు అదేవిధంగా www.evoting.nsdl.com వద్ద ఎన్ఎస్‌డిఎల్ యొక్క వెబ్‌సైట్‌పై కూడా లభిస్తుంది.

పారదర్శకత మరియు సక్రమమైన పద్ధతిలో ఇ-ఓటింగ్ ప్రక్రియ ద్వారా పోస్టల్ బ్యాలెట్‌ను నిర్వహించుట కొరకు పరిశీలకులుగా శ్రీమతి కంచన్ శర్మ (మెంబర్ షిప్ నెం. ఎ 44664 మరియు సిఒపి నెం. 25913), భాగస్వామి శ్రీ అతుల్ మెహతా (మెంబర్ షిప్ నెం. ఎఫ్ 5782 మరియు సిఒపి నెం. 2486), భాగస్వామి మెస్సర్స్ మెహతా & మెహతా, కంపెనీ సెక్రటరీలును కంపెనీ యొక్క డైరెక్టర్ల బోర్డు నియమించినది.

పోస్టల్ బ్యాలెట్ యొక్క ఓటింగ్ ఫలితాలు నవంబరు 16, 2023న కంపెనీచే ప్రకటించబడతాయి. ఈ ఫలితాలు కంపెనీ యొక్క నమోదిత కార్యాలయం వద్ద ప్రదర్శించబడతాయి. కంపెనీ యొక్క సెక్యూరిటీలు లిస్ట్ అవుతున్న స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు మరియు ఎన్ఎస్‌డిఎల్‌కు తెలియజేయబడతాయి మరియు పరిశీలకుని యొక్క నివేదికతో పాటు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.drreddys.com పై ప్రదర్శించబడతాయి.

వారి ఇ-మెయిల్ చిరునామాలను ఇంకా నమోదు చేసుకొనని / అప్‌డేట్ చేసుకొనని మరియు అందువలన పైన తెల్పిన నోటీసును స్వీకరించని సభ్యులు https://drreddys.com/ivestors/goverance/committees-of-the board/#investor-services #shareholder-information పై వారి ఇ-మెయిల్ చిరునామాలను నమోదు / అప్‌డేట్ చేసుకొనవలసినదిగా అభ్యర్థించడమైనది. లేదా వారి డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో లేదా వారి ఫోలియో నెంబరు / డిపి ఐడి మరియు క్లైయింట్ ఐడి మరియు చెల్లుబాటు చిరునామాతో పాటు shares@drreddys.com వద్ద వారి అభిప్రాయమును తెలుపవచ్చును.

డా. రెడ్డీస్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ తరఫున
కె.రణధీర్ సింగ్
కంపెనీ సెక్రటరీ మరియు కాంప్లయెన్సీ ఆఫీసర్ మరియు హెడ్-సిఎస్ఆర్
తేదీ : అక్టోబర్ 16, 2023
ప్రదేశం: హైదరాబాద్

డా. రెడ్డీస్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: 8-2-337, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034
CIN: L85195TG1984PLC004507, Tel: 91 40 4900 2900, Fax: 91 40 4900 2999
E-mail: shares@drreddys.com, Website: www.drreddys.com

homefirst We'll take you home

Home First Finance Company India Limited,
CIN:L65990MH2010PLC240703, Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)కి నియమాలను చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతతకు ప్రకటన ఇవ్వడమేమనగా, కాలం (3) ప్రకారం దిగదువ నిర్దీత ఆస్తులను కాలం (2) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినది/ చార్జీయేబడినది, ఇందు దిగువ వివరించిన దానిబకాయి ప్లస్ వడ్డీ రియలైజేషన్ కొరకు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనంచేసుకోబడినది మరియు ఆ విధంగా బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలంచెందినట్లైతే, క్రింది సంతకందారు ఇందు దిగువ వివరించినట్లు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది మరియు అది అక్కడ అలాగే"** ప్రాతిపదికన సదరు ఆస్తులను అమ్మటు ద్వారా బకాయిలను రాబట్టుదారు. **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** వారికి బకాయి కాలం (1) ప్రకారం రుణగ్రహీత/ మరియు సహ-రుణగ్రహీత నుండి బకాయిని రాబట్టుటకు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద క్రింది సంతకందారు అధికారాలను వినియోగిస్తారు.

క్ర. సం.	రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(ల) పేరు	ఆస్తి చిరునామా	ఇన్వెంటరీ వివరాలు	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు మొత్తం	స్వాధీనతా తేది	రిజర్వు ధర మొత్తం	ధరావత్తు మొత్తం	ఈ వేలం తేది & సమయం	ఇఎండి & పత్రాలు దాఖలుచేయుటకు చివరి తేది& సమం	అధీకృత అధికారి నెంబరు
1.	శ్రీనివాస్ చారీ, నిర్మళ కె	ఫ్లాట్ నెం.2-305, సర్వే నెం.163/పార్ట్, మచ్చ బొల్లారం గ్రామం, అల్వాల్ సర్కిల్, మల్కాజిగిరి మండలం, సర్వే నెం.163/పార్ట్‌లోని ఫ్లాట్ నెం.42పైగల పార్ట్ ఎం.ఇ.ఎస్.హౌసింగ్ కాలనీ, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500010	బకెట్ చైర్స్, కుట్టు మిషన్, పానసానిక్ టివి, టివి స్టాండ్, ఎయిర్‌కూలర్, గ్యాస్ స్టౌవ్, కిచెన్ యుటెన్సిల్స్, 4 చైర్లతో డైనింగ్ టేబుల్, లాయిడ్ రిఫ్రిజిరేటర్, బెడ్, మానిటర్, డ్రెస్సింగ్ టేబుల్, మెటల్ కబోర్డు.	08-05-2022	16,35,090	19-04-2023	16,000	1,600	26-10-2023 (11am-2pm)	24-10-2023 (upto 5 pm)	9030441188

ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్	వివరాలు, ఇతర నియమ నిబంధనల కొరకు ఇ-వేలం వెబ్‌సైట్	ధరావత్తు/ ఇతర మొత్తాలను డిపాజిట్ చేయుటకు ఖాతా నెం:	బ్రాంచి ఐఎఫ్ఎస్‌సి కోడ్	లబ్ధిదారుని పేరు
మెసర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్-ఆక్షన్ టైగర్, సంప్రదించాల్సిన వ్యక్తి: రామ్ శర్మ-80000-23297 e-Mail ID: ramprasad@auctiontiger.net and support@auctiontiger.net Helpline- 079-35022160/ 149/ 182	http://www.homefirstindia.com https://homefirst.auctiontiger.net	912020036268117- హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్- యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, ఎంఐడిసి, అంధేరి ఈస్ట్.	UTIB0000395	అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

నియమ & నిబంధనలు:
ఇ-వేలం అనునది "ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే" ప్రతిపాదికన మరియు **'ఆన్‌లైన్'** ద్వారా నిర్వహించబడును. హోమ్ ఫస్ట్ యొక్క ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ **మెసర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఆక్షన్ టైగర్**, వెబ్‌పోర్టల్: https://homefirst.actiontiger.net ద్వారా వేలం నిర్వహించబడును. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నియమాలు & నిబంధనలతో కలిగియున్న ఇ-వేలం టెండర్ పత్రం పోర్టల్ సైటు వద్ద అందుబాటులో ఉంటుంది. అధీకృత అధికారి తెలిసినంతవరకు ఆస్తిపై రుణభారాలు ఏవీ లేవు. అయితే, ఆసక్తిగల బిడ్డరుదారులు రుణభారాలకు సంబంధించి వారి స్వతంత్ర విచారణ జరుపుకొనవలెను. వేలం కొరకు పెట్టిన ఆస్తిల టైటిల్ మరియు వారి బిడ్ దాఖలుకు ముందు ఆస్తికి సంబంధించిన క్లెయింలు/ హక్కులు/బకాయిలను సరిచూసుకోవలెను. ఇ-వేలం ప్రకటన అనునది హోమ్ ఫస్ట్ యొక్క ఏదేని భరోసా ఏదేని బాధ్యతను తీసుకోదు లేదా కాన్‌స్టిట్యూట్ ఏదేని కామిట్‌మెంట్‌గా భావించబడదు. హోమ్ ఫస్ట్ వారికి తెలిసిన లేదా తెలియని ప్రస్తుత మరియు తదుపరి రుణభారాలు అన్నింటితో విక్రయించబడుతుంది. అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదేని థర్డ్ పార్టీ క్లెయింలు/ హక్కులు/బకాయిల బాధ్యత తీసుకోదు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సిఫారసు చేసిన నియమాలు& నిబంధనల ప్రాతిపదికన విక్రయించబడుతుంది. ఇ-వేలం యొక్క ఇతర నియమ నిబంధనలు దిగువ వెబ్‌సైట్స్‌లో ప్రచురించబడినవి. **01:** http://www.homefirstindia.com, **02:** https://sarfaesi.auctiontiger.net,

SARFAESI చట్టం, 2002 క్రింద చట్టబద్ధమైన అమ్మకపు ప్రకటన

రుణగ్రహీత/హామీదారులు ఇ-వేలం తేదీకి ముందు అప్‌టు డేట్ వడ్డీ మరియు అన్సిలరీ వ్యయాలకోపాటు డిమాండ్ నోటీసులో పేర్కొన్నట్లుగా చెల్లించవలసిందిగా గమనించగలరు, విఫలం చెందినచో, వడ్డీ మరియు ఖర్చులతో వసూలుచేయుట కొరకు ఆస్తి వేలం వేయబడుతుంది / విక్రయించబడుతుంది.

తేది: 18-10-2023, ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

సచివాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ తెలంగాణా సచివాలయంలో తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. తెలంగాణా సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ పండగకు సచివాలయంలోని ఉన్నతాధికారుల నుంచి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులతో ఒక చోట ఉంచి ఆటపాటలతో సంబరాలు చేసారు. దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో సచివాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగుల సంఘం నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





గాంధీ భవన్‌లో బతుకమ్మ వేడుకలు...

ఈటలది దుర్మార్గపు ఆలోచన

- ఎనిమిదేండ్లు బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదవులు అనుభవించావ్..
- సీఎం కేసీఆర్ బొమ్మతోనే ఇన్నాళ్లు గెలిచావ్..
- ఇప్పుడు ఏ బొమ్మ పెట్టుకుని గెలుస్తావో చూస్తా : హుజూరాబాద్ ఎమ్మెల్యేపై మంత్రి గంగుల కమలాకర్ ఫైర్



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

'2018 ఎన్నికల్లో తనను ఓడించేందుకు కుట్రలు పన్నారని ఈటల రాజేందర్ చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదు. ఆయన ఎనిమిదేండ్లు కేసీఆర్ పక్కనే మంత్రి పదవులు అనుభవించారు. కేసీఆర్ బొమ్మతోనే ఇన్నాళ్లు 50-60వేల ఓట్ల తేడాతో గెలుస్తూ వచ్చారు.

మొన్న కాంగ్రెస్‌తో కుమ్మక్కై స్వల్ప ఓట్లతోనే గట్టెక్కారు. ఈ ఎన్నికల్లో ఎవరి బొమ్మ పెట్టుకుని ఎలా గెలుస్తారో చూద్దాం' అని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై మంత్రి గంగుల కమలాకర్ ఫైర్ అయ్యారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చే బీఫామ్‌లు తమకు భగవద్గీతతో సమానమని, ఆయన బీ ఫామ్ ఇచ్చి ఎందుకు ఓడగొట్టాలని చూస్తారని ప్రశ్నించారు. ఈటల మంత్రిగా ఉన్నప్పుడే రైతుబంధును హుజూరాబాద్‌లోనే ప్రారంభిం చారని గుర్తు చేశారు. దళితబంధు కూడా ఆ నియోజకవర్గం నుంచే ప్రారంభించారని చెప్పారు. ఎన్నికల్లో ఇవ్వని హామీలను సైతం ప్రభుత్వం సంక్షేమం రూపంలో అందిస్తూ వస్తోందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి ఇలా అనేక సంక్షేమాలు ఎన్నికలతో సంబంధం లేకుండా అందిస్తున్న విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోలేరా అని ప్రశ్నించారు. హుజూరాబాద్‌లో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌ను తీసుకొచ్చి నిర్వహించిన సభలో ఎవరూ లేరని ఆరోపించారు. ఇన్నాళ్లు కేసీఆర్ బొమ్మ పెట్టుకుని గెలిచిన ఈటల రాజేందర్ ఇప్పుడు ఎలా గెలుస్తారో చూద్దామని అన్నారు. కేసీఆర్‌ను తిడితే ప్రజలు ఓట్లు వేయరని, ఆయన ప్రజల ఆస్తి అని గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు.

తనకు వందలాది మంది గజ్వేల్ నేతల సహకారం

- వారిని హరీశ్‌రావు బెదిరిస్తున్నాడు : ఈటల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గజ్వేల్‌లో తాను పోటీచేయబోతున్నాననీ, ఆ నియోజకవర్గంలోని వందలాది మంది నేతలు తనకు సహకరించేందుకు నిర్ణయం తీసుకున్నారని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చెప్పారు. అక్కడ కేసీఆర్ ఓడిపోతాడేమోనన్న భయం బీఆర్ఎస్‌లో మొదలైందన్నారు. తనకు సహకరిస్తారన్న అనుమానంతో గజ్వేల్ నేతలను హరీశ్‌రావు ఫోన్లు చేసి బెదిరిస్తున్నాడని ఆరోపించారు. గజ్వేల్లో పేదల భూములు గుంజుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఇస్తున్న దుర్మార్గపు వ్యవస్థ నడుస్తున్నదని ఆరోపించారు. గజ్వేల్‌లో పెద్దగా అభివృద్ధి జరగలేదన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాయంలో నల్లగొండ నాగార్జున సాగర్, సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్ నేతలు, తెలంగాణ వాదులు రంజిత్ యాదవ్, పాశం గోపాల్‌రెడ్డి, నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మెన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చల్లా శ్రీలతారెడ్డి, యడవల్లి చంద్రశేఖర్‌రెడ్డి, ఓరుగంటి కిట్టు ఆపార్టీలో చేరారు. ఈటలతో కలిసి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధి పోరెడ్డి కిశోర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ..బీజేపీలో చాలామంది చేరుతున్నా మీడియా సరిగా చూపించడం లేదన్నారు. ప్రజాక్షేత్రమే తమకు సరైన వేదిక అని చెప్పారు. పోలీసుల పహారామధ్య ఎమ్మెల్యే అభ్యర్థులకు కేసీఆర్ డబ్బులు పంపిస్తున్నారని ఆరోపించారు.

పీఈసెట్ తుదివిడతలో 527 మందికి సీట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రస్తుత విద్యాసంవత్సరం (2023-24)లో రాష్ట్రంలో బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (పీఈసెట్) తుది విడత కౌన్సెలింగ్‌లో 527 మంది అభ్యర్థులకు సీట్లు కేటాయించారు. ఈ మేరకు పీఈసెట్ ప్రవేశాల కన్వీనర్ పి రమేష్‌బాబు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. డీపీఈడీ, బీపీఈడీలో మొత్తం 1,331 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మొదటివిడతలో డీపీఈడీలో 155 మంది, బీపీఈడీలో 630 మంది కలిపి మొత్తం 785 మందికి సీట్లు కేటాయించామని పేర్కొన్నారు. వారిలో 488 మంది అభ్యర్థులు కాలేజీల్లో రిపోర్టు చేశారని వివరించారు. తుదివిడతలో బీపీఈడీలో 334 మంది, డీపీఈడీలో 193 మంది కలిపి మొత్తం 527 మందికి సీట్లు కేటాయించామని తెలిపారు. సీట్లు కేటాయించిన వారు ఈనెల 21 వరకు కాలేజీల్లో రిపోర్టు చేయాలని కోరారు.



ఏఐపీఎన్‌బీఓఏ రక్తదాన శిబిరం

హైదరాబాద్ : ఆల్ ఇండియా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏఐపీఎన్‌బీఓఏ) డైమాండ్ జూబ్లీ హియర్ ఉత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నగరంలోని జోనల్ ఆఫీసులో హైదరాబాద్, సికింద్రాబాద్ సర్కిళ్లలోని ఏఐపీఎన్‌బీఓఏ ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 150 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జోనల్ మేనేజర్ దీపక్ కుమార్ శ్రీవాస్తవా, ఒజీఎస్ ఎం శివ మోహన్, ఎజీఎస్ జి వెంకన్న తదితరులు పాల్గొని రక్తదాతలను ప్రశంసించారు.

ఉద్యోగాల భర్తీపై బహిరంగ చర్చకు సిద్ధమా?

21న సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కు రండి : మంత్రి కేటీఆర్‌కు కోదండరామ్ సవాల్

- ప్రవళికది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే
- కేటీఆర్ వ్యాఖ్యలు బాధ్యతారహితం
- ఆమె కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి
- టీఎస్‌పీఎస్సీ పాలకమండలిని రద్దు చేశాకే నియామకాలు చేపట్టాలి : నిరుద్యోగ జేఏసీ సమావేశంలో వక్తల డిమాండ్
- ప్రెస్‌క్లబ్ వద్ద భారీగా మోహరించిన పోలీసులు



కేటీఆర్ క్షమాపణ చెప్పాలి

ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధి డాలీశర్మ మాట్లాడుతూ ప్రశ్నాపత్రాల లీకేజీ, పరీక్షలను వాయిదా వేయడం వల్లే ప్రవళిక ఒత్తిడికి గురై ఆత్మహత్య చేసుకుందని చెప్పారు. దానిపై బీఆర్ఎస్ ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తున్నదని అన్నారు. ఆమె వ్యక్తిగత జీవితం గురించి కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నిజాలు తెలుసుకోకుండా గ్రూప్స్‌కు దరఖాస్తు చేయలేదంటూ ఎలా మాట్లాడతారని ప్రశ్నిం చారు. ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

డాలీ శర్మ, ఏఐసీసీ అధికార ప్రతినిధి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'రాష్ట్రంలో 2.24 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని మంత్రి కేటీఆర్ అంటున్నారు. నిజంగానే అన్ని ఉద్యోగాలు భర్తీ చేశారా?. మహా అయితే లక్ష ఉద్యోగాలు ఇచ్చి ఉండొచ్చు. 2.24 లక్షల ఉద్యోగాలను ఏ శాఖలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో పూర్తి వివరాలను ప్రకటించాలి. ఈనెల 21న సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌కు వచ్చి రుజువు చేయాలి. ఉద్యోగాల భర్తీపై బహిరంగ చర్చకు సిద్ధమా?. టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ జనార్దన్‌రెడ్డిని పిలవాలి. మేం మేధావులు, ప్రజాసంఘాల నాయకులను పిలుస్తాం. అన్నింటిపై చర్చిద్దాం'అంటూ మంత్రి కేటీఆర్‌కు టీజేఎస్ అధినేత కోదండరామ్ సవాల్ విసిరారు. మంగళవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యం, టీఎస్‌పీఎస్సీ వైఫల్యం వల్ల ఆత్మహత్య చేసుకున్న ప్రవళిక మృతి పట్ల ప్రభుత్వం, పోలీసుల అసత్య ఆరోపణలను ఖండిస్తూ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. అక్కడ పోలీసులు భారీగా మోహరించడం గమనార్హం. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ ప్రవళిక మీద పోలీసులు, మంత్రి కేటీఆర్ ప్రకటనలతో ఆమెను రెండోసారి హత్య చేశారని విమర్శించారు. ఆమె వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడి ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. తల్లిదండ్రులు కష్టం చేసి, అప్పులు చేసి పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఉద్దేశంతో చదివిస్తారని చెప్పారు. ఉద్యోగాల కోసం హైదరాబాద్‌లో కోచింగ్‌కు పంపిస్తారని అన్నారు. ఎన్నో కలలు, ఆశలతో నిరుద్యోగ యువకులు హైదరాబాద్‌కు వస్తారని వివరించారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని చెప్పారు. ప్రశ్నాపత్రం లీకేజీతో మొదటిసారి, బయోమెట్రిక్ హాజరు చేపట్టకపోవడం, ఓఎంఆర్‌లో అభ్యర్థుల వివరాల్లేకపోవడంతో హైకోర్టు రెండోసారి గ్రూప్-1ను రద్దు చేసిందని గుర్తు చేశారు. ఎన్నికల నేపథ్యంలో గ్రూప్-2, డీఎస్సీ రాతపరీక్షలు వాయిదా పడ్డాయని వివరించారు. దీంతో ఉద్యోగాలు రావనే నైరాశ్యంలో నిరుద్యోగులున్నారని చెప్పారు. ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన ప్రవళిక నష్టజాతకురాలినంటూ అనుకుంద న్నారు. ఉద్యోగాలు కల్పించే బాధ్యత ప్రభుత్వాలదేనని అన్నారు. ప్రభుత్వ ంపై ఒత్తిడి పెంచి ఉద్యోగాలు సాధించుకోవాల్సిన బాధ్యత నిరుద్యో గులపై ఉందన్నారు. అంతేకానీ ఆత్మహత్యలు చేసుకో వద్దనీ, ధైర్యంగా పోరాడి ఉద్యోగాలు సాధించు కోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రెస్‌మీట్ పెడితే ఇంత మంది పోలీసులు మోహరించడం సరైంది కాదన్నారు. ఎన్నికల కోడ్ పేరుతో భావప్రకటనా స్వేచ్ఛను హరిస్తున్నారని విమర్శించారు. ఇది ప్రగతి భవన్ కాదనీ, ప్రెస్‌క్లబ్ అని చెప్పారు. ఉద్యోగాల భర్తీపై మంత్రి కేటీఆర్ చెప్పిన లెక్కలన్నీ అబద్ధాలేనని విమర్శించారు. టీఎస్‌పీఎస్సీ పాలకమండలిని రద్దు చేసి కొత్త బోర్డు ఏర్పాటు చేయాలన్న దానిపై ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పెన్షన్, రైతుబంధు, గ్యాస్ ధర తగ్గింపు తప్ప ఎక్కడా ఉద్యోగాలపై ప్రస్తావన లేదని విమర్శించారు. ఈనెల 21న మేధావులు, వర్సిటీల ప్రొఫెసర్లు కలిసి ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాల లెక్క తేల్చుతామన్నారు.

ప్రవళిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : వక్తలు

టీపీసీసీ అధికార ప్రతినిధి రియాజ్, సీనియర్ జర్నలిస్ట్ విఠల్, ప్రొఫెసర్ వినాయక్‌రెడ్డి, ఓయూ విద్యార్థి నేత బాలలక్ష్మి, మహిళా జేఏసీ నేతలు సజయ, కృష్ణకుమారి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ధనలక్ష్మి, వ్యవస్థాపకులు భూమన్న, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కెఎస్ ప్రదీప్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పి రామకృష్ణ, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మహేష్, పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మంద నవీన్ మాట్లాడుతూ ప్రవళిక కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలనీ, రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆమె కుటుంబంలో ఒకరికి ఉద్యోగమివ్వాలని కోరారు. మూడెకరాల భూమి, డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వాలని చెప్పారు. టీఎస్‌పీఎస్సీ పాలక మండలిని రద్దు చేసి కొత్త బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త బోర్డు వచ్చాకే ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపట్టాలనీ, రాతపరీక్షలను నిర్వహించాలని కోరారు. మద్యం కుంభకోణంలో కల్వకుంట్ల కవితను కాపాడ్డంలో ఉన్న శ్రద్ధ ఉద్యోగాల కల్పన, ప్రవళికను కాపాడ్డంలో ఈ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. తిరిగి అధికారంలోకి వచ్చేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు చేస్తున్నదని చెప్పారు.

బీఆర్ఎస్‌కు షాక్

కాంగ్రెస్ గూటికి గ్రేటర్‌లో బీఆర్ఎస్ కార్పొరేటర్లు,

- నల్లగొండలో కౌన్సిలర్లు, నాయకులు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి / విలేకరులు

రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. హైదరాబాద్, నల్లగొండ జిల్లాల్లో బీఆర్ఎస్‌కు చెందిన పలువురు కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఫ్లోర్ లీడర్లు మంగళవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు పార్టీకి రాజీనామా చేశారు. జీహెచ్ఎంసీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్, ఆయన సతీమణి హఫీజ్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్‌గౌడ్ వారి అనుచరులతో కలిసి జూబ్లీహిల్స్‌లోని రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి రేవంత్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అయితే జగదీశ్వర్‌గౌడ్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే టికెట్ ఆశించారు. కానీ బీఆర్ఎస్ అధినేత సిట్టింగ్‌లకే టికెట్ కేటాయించడంతో శేరిలింగంపల్లి టికెట్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీకే దక్కింది. బీ ఫాం కూడా ఇవ్వడంతో తనకు టికెట్ రాదని భావించిన జగదీశ్వర్‌గౌడ్ కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ నుంచి శేరిలింగంపల్లి టికెట్ జగదీశ్వర్‌గౌడ్‌కు ఇవ్వనున్నట్టు సమాచారం. తాజాగా జగదీశ్వర్‌గౌడ్ దంపతులు కాంగ్రెస్‌లో చేరడంతో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీకి మరింత బలం చేకూరిందని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

నల్లగొండ పట్టణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కంచర్లభూపాల్‌రెడ్డి తమకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని అసహనంతో కౌన్సిలర్లు ఖయ్యూంబేగ్, ప్రదీప్‌నాయక్, జేరిపోతుల అశ్విని భాస్కర్‌గౌడ్, పబ్బు సాయిశ్రీ సందీప్, రాష్ట్ర హౌస్ కమిటీ సభ్యులు అజీజుద్దీన్ బషీర్, అలాగే మరో ఎంపీటీసీ, సర్పంచ్ హైదరాబాద్‌లోని కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు.

బహుజనుల బతుకులకు భరోసా..

ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

- బీఎస్పీ మ్యానిఫెస్టో-2023 విడుదల
- ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్
- ప్రజా ఆరోగ్యానికి రూ.25వేల కోట్ల పడ్జెట్
- రైతు ఇంటివద్దకే ఉచిత విత్తనాలు, ఎరువులు



నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

బహుజన బతుకులకు భరోసా కల్పిస్తామని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హామీ ఇచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బీఎస్పీ ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ప్రణాళికలో పొందుపరిచిన పది ప్రధాన హామీలను వెల్లడించారు. శ్రీకాంతాచారి ఉద్యోగహామీ ద్వారా ప్రతి ఏడాది టీఎస్‌పీఎస్సీ జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. పేపర్ లీకేజీ లేకుండా నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పారు. లిక్కర్ అమ్మకాలను నియంత్రిస్తామనీ, ఏటా రూ.25వేలకోట్లతో ప్రజా ఆరోగ్య బడ్జెట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. డ్రగ్స్ అమ్మకాలను అరికడుతామనీ, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో 60 శాతం బీసీ,ఎస్సీ, ఎస్టీలకు కేటాయిస్తామని తెలిపారు. మెదక్ జిల్లాకు ప్రజా యుద్ధనౌక గద్దర్ పేరు పెట్టి, ఆయన స్మారకార్థం గద్దర్ ఫ్రీడమ్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. అత్యాధునిక మౌలిక సదుపాయాలతో ప్రతి జిల్లాలో అబ్దుల్ కలాం ఇన్నోవేషన్ బిజినెస్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. యువ వ్యాపారస్తులకు వడ్డీ లేని రుణాలు, రాయితీలు కల్పిస్తామన్నారు. పూర్ణ-ఆనంద్ క్రీడా స్ఫూర్తితో ప్రతి జిల్లాలో అంతర్జాతీయ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తామన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు ప్రతి నెల రూ.15వేల ఉపకార వేతనం, క్రీడా పరికరాలు పోషకాహారాన్ని అందజేస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం కట్టిన క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా ఉన్నాయని విమర్శించారు. కాంట్రాక్టు ఆశా, అంగన్ వాడీ, పారిశుద్ధ్య కార్మికులను, ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామన్నారు. సీనియర్ సిటీజన్స్ కోసం ప్రత్యేక విధానాలు రూపొందిస్తామని చెప్పారు. చాకలి ఐలమ్మ డిగ్నిటీ పథకంతో శ్రామిక మహిళల ప్రజా రవాణాపై 50శాతం రాయితీ కల్పిస్తామని తెలిపారు. ప్రతి రైతుకు గ్రీన్ కార్డు అందజేస్తామన్నారు. రైతుకు ఎకరానికి రూ.10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. రైతు ఇంటి వద్దకు ఉచిత విత్తనాలు, ఎరువులు అందజేస్తామన్నారు. ప్రతి మండలానికి కోల్డ్ స్టోరేజ్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామన్నారు. జనాభాలో 99 శాతం ఉన్న పేద వర్గాలకు రాజ్యాధికారం దక్కాలన్నదే బీఎస్పీ లక్ష్యమన్నారు.ఈ సందర్భంగా ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ప్రవళిక చిత్రపటానికి నివాళులర్పించారు.

రెగ్యులర్ బిల్లులతో పాటు వేతన బిల్లులు తీసుకోవాలి

- డీటీఏకు తపస్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పాఠశాల విద్యాశాఖలో ఈనెలలో జరిగిన బదిలీలతో స్థానచలనం పొందిన ఉపాధ్యాయుల వేతన బిల్లులు రెగ్యులర్ బిల్లులతోపాటు సమర్పించేందుకు ఈనెలాఖరు వరకు అనుమతించాలని తపస్ కోరింది. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ రామచంద్రమూర్తిని మంగళవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మంతరావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ కలిసి వినతిపత్రం సమర్పించారు. వేతన బిల్లులు రెగ్యులర్ బిల్లులతోపాటు ఈనెలాఖరు వరకు తీసుకునేందుకు అంగీకరిస్తామంటూ ఆయన హామీ ఇచ్చారని తెలిపారు. 317 జీవో మాదిరిగా పూర్వ, ప్రస్తుత పాఠశాలల వేతన బిల్లులు కూడా రెండు ఒకేసారి అనుమతించేలా సాఫ్ట్‌వేర్‌ను మార్చాలని కోరితే పరిశీలిస్తామన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ అదనపు ప్రధాన కార్యదర్శి పెంటయ్య, కాశీరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ములు మృతి

నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మం నగరంలోని బల్లేపల్లి సమీపంలో మంగళవారం తెల్లవారుజామున లేలాండ్ ట్రక్కు బోల్తా పడిన సంఘటనలో అన్నదమ్ములు మృతి చెందారు. ఖానాపురం హవేలీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌లోని మహారాజు గంజి జిల్లా కర్మహా గ్రామం నుంచి ఆరేండ్ల కిందట ఖమ్మంకు వలస వచ్చిన అన్నదమ్ములు హిరాలాల్, జయరావు.. నగరంలో గ్లాస్ ఫిట్టింగ్ వర్క్ చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కాగా, పనుల నిమిత్తం భద్రాద్రి జిల్లా మణుగూరు వెళ్లి సోమవారం రాత్రి లేలాండ్ వాహనం ఎక్కి ఖమ్మం తిరిగి వస్తుండగా.. బల్లేపల్లి సమీపానికి రాగానే డ్రైవర్ నిద్ర మత్తుతో డ్రైవింగ్ చేయడంతో వాహనం బోల్తా పడింది. దాంతో ట్రక్కులో ఉన్న ఇద్దరు అన్నదమ్ములు కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలను అన్నం సేవా ఫౌండేషన్ సహకారంలో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

నవంబరు 15న ప్రజారక్షణ భేరి బహిరంగ సభ

అమరావతి : నవంబరు 15న ప్రజారక్షణ భేరి బహిరంగ సభ విజయవాడలో జరగనుందని, ఈ సభకు సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరవుతారని ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నవంబరు 7న జరగాల్సిన బహిరంగ సభ అనివార్య కారణాల వల్ల నవంబరు 15కు వాయిదా పడిందని పేర్కొన్నారు. అక్టోబరు 3వ వారంలో రాష్ట్రంలోని మూడు ప్రాంతాల నుంచి బయలుదేరాల్సిన మూడు జాతాలు షెడ్యూలు మారిందనీ, అక్టోబరు 30న గిరిజన ప్రాంతాలను కలుపుతూ బయలుదేరే జాతా సీతంపేటలో ప్రారంభమవుతుందని తెలిపారు.

భార్యను హత్య చేసి భర్త ఆత్మహత్య

- నాగోల్‌లో ఘటన

నవతెలంగాణ-నాగోల్

ఓ వ్యక్తి తన భార్యను దారుణంగా కత్తి పొడిచి హత్య చేసి అనంతరం తానూ భవనం పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన హైదరాబాద్‌లోని నాగోల్‌లో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన రాజు(40)కు కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన సంతోషి(36)తో 15 ఏండ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ఇంటర్ మొదటి సంవత్సరం చదివే కూతురు, 9వ తరగతి చదివే కుమారుడు ఉన్నారు. ప్రస్తుతం నాగోల్ డివిజన్‌లోని సాయి నగర్‌లో నివాసముంటున్నారు. కాగా, రాజు, సంతోషి మధ్య మనస్పర్థలు చోటుచేసుకోవడంతో తరచు గొడవలు జరుగుతుండేవి. ఇదిలా ఉండగా సోమవారం సరూర్‌నగర్ డివిజన్‌లోని తపోవన్ కాలనీలో రాజు చెల్లెలు మంజుల ఇంటికి రాజు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు. అనంతరం రాజు, సంతోషి వారి పిల్లలను అక్కడే ఉంచి ఇంటికి తిరిగి వచ్చారు. ఈక్రమంలో వారి మధ్య మళ్లీ గొడవ జరిగింది. దాంతో ఆవేశానికి గురైన రాజు తన భార్య మెడను కత్తితో కోసి ఆపై రోకలి బండను తీసుకొని కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం అదే రోజూ రాత్రి రాజు తన చెల్లెలు ఇంటికి చేరుకోగా అక్కడ అందరూ నిద్రలో ఉన్నారు. దాంతో అతను భవనం పై నుంచి కిందికి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం ఉదయం విషయం తెలుసుకున్న రాజు చెల్లెలు తన వదిన సంతోషికి ఫోన్ చేయగా ఎవరూ లిఫ్ట్ చేయలేదు. దాంతో రాజు బంధువులు సాయినగర్‌కు వెళ్లి తాళం పగలగొట్టి చూడగా సంతోషి రక్తం మడుగులో శవమై కనిపించింది. దాంతో వారు నాగోల్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించిన పోలీసులు.. అనంతరం శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అలాగే రాజు ఆత్మ హత్యకు సంబంధించి సరూర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

అంతర్రాష్ట్ర గంజాయి ముఠా గుట్టురట్టు

- నలుగురు నిందితుల అరెస్టు
- రూ.3.5కోట్ల విలువగల 1000కిలో గంజాయి పట్టివేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

గుట్టుచప్పుడు కాకుండా పోలీసుల కండ్లుగప్పి గంజాయిని సరఫరా చేస్తున్న ముఠా గుట్టును యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, బొల్లారం పోలీసులు మంగళవారం రట్టు చేశారు. నలుగురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు వారి నుంచి రూ.3.5కోట్ల విలువగల 1000కిలోల గంజాయి, డీసీఎం, కార్‌తోపాటు నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. యాంటీ నార్కోటిక్స్ బ్యూరో వెస్ట్‌జోన్ ఎస్పీ డీ.సునితారెడ్డి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కర్నాటకలోని బీదర్‌కు చెందిన సకారం రాథోడ్, హమీద్‌ఖాన్, దిగంబర్ రాము పవార్, మహారాష్ట్రకు చెందిన అజయ్ రామావతార్ చౌరాసియా.. ఒక ముఠాగా ఏర్పాడ్డారు. ఐదో తరగతి వరకు చదువుకున్న సకారం రాథోడ్ ఉపాధి కోసమని 2002లో హైదరాబాద్‌కు వచ్చి షేక్‌పేట్‌లో పానీపూరీ బండీ నడిపించాడు. అందులో నష్టాలు రావడంతో తిరిగి సొంతూరికి వెళ్లిన నిందితుడు స్థానికంగా ఉన్న షుగర్ ఫ్యాక్టరీకి లేబర్‌ను పంపించడం ప్రారంభించాడు. అయితే వారు గంజాయికి బానిసలయ్యారని గుర్తించిన నిందితుడు తానుకూడా గంజాయి సఫరా చేయాలని నిర్ణయించుకున్నాడు. ఒడిశా నుంచి గంజాయి సేకరించి అధిక ధరకు బీదర్, మహారాష్ట్ర, ముంబాయ్‌లో విక్రయించడం ప్రారంభించాడు. తన స్నేహితులైన కాశీరాం, లక్ష్మణ్, రవి సహాయంతో పెద్దఎత్తున గంజాయిని సరఫరా చేస్తున్నాడు. ఈ క్రమంలో సకారం రాథోడ్ పలుసార్లు పోలీసులకు చిక్కి జైలుకెళ్లాడు. నిందితుడిపై సంగారెడ్డి, హైదరాబాద్, పటాన్‌చెరు, వరంగల్ తదితర పోలీస్‌స్టేషన్లలో కేసులున్నాయి. అయితే ఎన్నిసార్లు జైలుకెళ్లొచ్చినా నిందితుడిలో మార్పురాలేదు. జైల్లో పరిచయమైన హమీద్‌ఖాన్, దిగంబర్ రాము పవార్, అజయ్ రామావతార్ చౌరాసియాలతో ఒక ముఠాగా ఏర్పడ్డాడు. జైలు నుంచి బయటకు రాగానే తిరిగి గంజాయిని సరఫరా చేస్తున్నాడు. తాజాగా బొల్లారం మీదుగా ఓ డీసీఎంలో గంజాయిని తరలిస్తున్నట్టు సమాచారం అందుకున్న యాంటీ నార్కోటెక్ బ్యూరో అప్రమత్తమైంది. బొల్లారం పోలీసులతో కలిసి ముఠాను అరెస్టు చేశారు. సమావేశంలో డీఎస్పీ కే.నర్సింగ్‌రావు, ఇన్‌స్పెక్టర్లు పీ.రాజేష్, జీ.గోపాల్, బీ.విజయ్ భాస్కర్‌రెడ్డి, ఎస్ఐలు సీ.వెంకటేష్‌తోపాటు బొల్లారం పోలీసులు పాల్గొన్నారు.

సంపాదకీయం

కాక పుట్టించిన కాగ్



నా ఖావుంగా... నా ఖానేదూంగా! అధికారంలోకి రాక ముందు మన మోడీ డైలాగిది. ఇప్పుడు మచ్చలు, మరకలు కాదు, తారు డబ్బాలో ముంచి లేపినట్లుంది మోడీ సర్కారు పద్ధతి. తమది అవినీతి మచ్చ అంటని ప్రభుత్వమని ప్రచారం చేసుకోవడంలో మోడీకి మించిన వారు లేరు. అందుకే ఇప్పుడు కాగ్ అధికారులు తన పాలనలోని అవినీతి బతుకులను బయటపెట్టారనే కడుపుమంట ఆపుకోలేకపోతున్నాడు. స్వచ్ఛత ముసుగులో వేలకోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వ పెద్దల భాగోతాన్ని కాగ్ అధికారులు వెలికితీశారు. ఆ లెక్కలను ప్రజల ముందు పెట్టారు. అది భరించలేక అధికారులను వేధింపులకు గురి చేస్తున్నారు. వారిపై బదిలీ వేటు వేశారు.

ద్వారక ఎక్స్‌ప్రెస్ వే, భారత్ మాల, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాల్లో దాదాపు రూ.3,600 కోట్ల అవినీతి జరిగింది. వీటిని లెక్కలతో సహా తేల్చిన కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విభాగంలోని అధికారులపై మోడీ సర్కారు పగ బట్టింది. ఈ మూడు పథకాలతోపాటు కేంద్రం చేపట్టిన అనేక మౌలిక వసతుల పథకాల్లో అంచనాలను అమాంతం పెంచి ఎలా దోచుకొన్నారో కాగ్ నివేదికను రూపొందించింది. దాన్ని గత పార్లమెంటు సమావేశాల్లో సమర్పించింది. దీంతో మోదీ సర్కారు బండారం దేశానికి తెలిసిపోయింది. దాంతో ఈ రిపోర్టును తయారుచేసిన అపూర్వ సిన్హా, దత్తప్రసాద్ సూర్యకాంత్ శిర్సత్, అశోక్ సిన్హా అనే సీనియర్ అధికారులను గుట్టు చప్పుడు కాకుండా బదిలీ చేసేశారు. దీనిపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. నిజాలు బయటపెట్టిన అధికారులపై కేంద్రం బెదిరింపులకు దిగుతుందని మండిపడ్డాయి. బదిలీ ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశాయి. అక్రమాలపై దర్యాప్తు జరిపిం చాలని కోరాయి. ఇవేవీ పట్టని కేంద్రం చిత్తశుద్ధితో పనిచేసే అధికారులను బదిలీ పేరుతో తలోమూల విసిరేసి తన కడుపు మంట చల్లార్చుకుంది.

ద్వారక ఎక్స్‌ప్రెస్ వే టెండర్లలో అధిక ధరలకు కాంట్రాక్టర్లకు కట్టబెట్టారని కాగ్ తేల్చింది. వారి లెక్కల ప్రకారం అసలు ధర కంటే 1,400 శాతం అధికంగా కోట్ చేసిన కంపెనీకి టెండర్ కట్టబెట్టారు. కేంద్రం చేపట్టిన జాతీయ రహదారుల నిర్మాణ ప్రాజెక్టుల్లో రూ.3,600 కోట్ల అవినీతి జరిగిన విషయాన్ని నివేదిక కుండబద్దలు కొట్టింది. భారత్ మాల పథకంలో కూడా అరవై శాతం అధిక ధరలకు కోట్ చేసిన కంపెనీకి టెండర్ కట్టబెట్టారని తేల్చింది. ఇక పేదలకు వైద్యం కోసం అమలుచేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకమైతే మరీ దారుణం. ఈ పథకంలో లబ్ధిదారులని చెప్తున్నవారిలో ఏకంగా ఏడున్నర లక్షల మంది ఒకే ఫోన్‌నంబర్‌పై రిజిస్ట్రేషన్ చేసుకొ న్నారంటే అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అంటే ఈ సొమ్మంతా అవినీతి పరుల ఖాతాల్లో చేరిపోయిందనే కదా!

ఆరోగ్య బీమా విషయంలోనూ ఇదే తంతు. 2.25 లక్షల మందికి శస్త్ర చికిత్స చేశామని చెప్పారు. అయితే చికిత్స చేసిన తేదీనీ రోగులను ఆసుపత్రి నుంచి పంపించిన తేదీ తర్వాత చూపించారు. అంటే దొంగతనానికి కూడా కొన్ని నియమాలు ఉంటాయన్న ఇంగితం కూడా మన పాలకులకు లేకుండా పోయింది. రైల్వే మంత్రిత్వ శాఖకు కేటాయించిన ధనాన్ని దర్జాగా ఖర్చు పెట్టేశారు. ఈ విషయాలు కూడా కాగ్ నివేదికలో బయటపడ్డాయి. ఈ లెక్కలన్నీ చూస్తే మోడీ సర్కారు అవినీతి ఏ స్థాయిలో ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. వాస్తవానికి మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా వరకు కాగ్ నివేదికలు పార్ల మెంటు గడప తొక్కకుండా అడ్డుకుంటున్నారు. అలాంటిది తమ అవినీతిని బయటపెట్టిన అధికారులను మోడీ ప్రభుత్వం ఎలా సహిస్తుంది?

ప్రస్తుతం కాగ్ అధిపతి గిరిశ్ చంద్ర ముర్ము గుజరాత్‌కు చెందిన ఉన్నతాధికారి. ఆయన మోడీకి, అమిత్ షాకు అత్యంత సన్నిహితుడు. అందుకే ఆయన్ని మాత్రం భద్రంగా కాపాడుకుంటున్నారు. ఆయన కింద పనిచేసి లొసుగులు ఎత్తి చూపిన అధికారులను మాత్రం బదిలీ చేశారు. ఎందుకంటే తమది మచ్చలేని పాలన అనే భ్రమలో ప్రజలు ఉంటేనే తన కుర్చీని కాపాడుకోవడం సాధ్యమని మన ప్రధానికి బాగా తెలుసు. దీని కోసం మరో పుల్వామాను సృష్టించినా ఆశ్చర్య పోవాల్సిన పని లేదు.


యూపీఏ హయాంలో వినోద్ రాయ్ కాగ్ అధిపతిగా ఉన్న సమయంలో 2జి, కామన్వెల్త్ క్రీడల కుంభకోణాల్లాంటివి రోజు కొకటి వెలికి వచ్చేవి. ఆ కాలంలో జరిగిన మరో ఘోరమైన అవినీతి కోల్‌గేట్ కుంభకోణం. వీటన్నింటినీ అడ్డుపెట్టుకుని అధికారంలోకి వచ్చిన మోడీ మరింత అవినీతికి పాల్పడుతున్నాడు. ఇటీవల పంజాబ్ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ దిగుమతి చేసుకునే బొగ్గు అదానీ పోర్టుల నుండే రావాణా జరగాలనే నిబంధన పెట్టారు. అలాగే అదానీకే బొగ్గు కాంట్రాక్ట్ ఇవ్వాలంటూ భారత సీఎంఓ శ్రీలంక ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అధికారిపై ఒత్తిడి తెచ్చింది. అంతే కాదు మోడీ మొదటిసారి ఆస్ట్రేలియా వెళ్ళినపుడు ఆయనతో పాటు అదానీని కూడా వెంటబెట్టుకెళ్ళి అక్కడి బొగ్గు గనుల కాంట్రాక్ట్ ఇప్పించి వచ్చాడు. ఇలా జనం కడుపులు కొట్టి తన ప్రియ మిత్రునికి దేశాన్ని దోచిపెడుతున్నాడు మోడీ. తమ సొమ్మును ఇంతలా లూటీ చేస్తుంటే ప్రజలు చూస్తూ ఊరుకుంటారో? లేదా రాబోయే ఎన్నికల్లో తమ ఓటుతో బుద్ధి చెప్తారో వేచి చూడాలి.

> **ప్రస్తుతం కాగ్ అధిపతి గిరిశ్ చంద్ర ముర్ము గుజరాత్‌కు చెందిన ఉన్నతాధికారి. ఆయన మోడీకి, అమిత్ షాకు అత్యంత సన్నిహితుడు. అందుకే ఆయన్ని మాత్రం భద్రంగా కాపాడుకుంటున్నారు. ఆయన కింద పనిచేసి లొసుగులు ఎత్తి చూపిన అధికారులను మాత్రం బదిలీ చేశారు. ఎందుకంటే తమది మచ్చలేని పాలన అనే భ్రమలో ప్రజలు ఉంటేనే తన కుర్చీని కాపాడుకోవడం సాధ్యమని మన ప్రధానికి బాగా తెలుసు. దీని కోసం మరో పూల్వామాను సృష్టించినా ఆశ్చర్య పోవాల్సిన పని లేదు.**

ఓటే వజ్రాయుధం..!

ఓటు ప్రజాస్వామ్యానికి పునాది. ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా ప్రకటించింది. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష, పేద, ధనిక అనే భేదం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులందరికీ భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా ఓటు హక్కును కల్పించింది. ఓటు కలిగి ఉండటం ప్రతీ పౌరుడి అస్తిత్వానికి ప్రతీక లాంటిది. ఈ ఓటు ద్వారా ప్రస్తుత సమాజ స్థితిగతులను మార్చేందుకు వీలవుతుంది. ఒక మంచి సమాజం అభివృద్ధి కావాలంటే ఆ సామాజిక వ్యవస్థకు మంచి ప్రజాప్రతినిధి ఎంత అవసరమో, ఆ ప్రజా ప్రతినిధిని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరం. కానీ సమాజంలో చాలామంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా, ఓ రాజకీయతంతుగా, అమ్ముకునే వస్తువుగానే భావిస్తున్నారా అనే సందేహం నేడు ఉత్పన్నమవుతున్నది. ఇది ఎంత మాత్రం సరికాదు. మద్యం, ధనం ప్రలోభాలకు లోనైతే గనుక మన జీవి తాలనే కాదు మన పిల్లల భవిష్యత్తును మనమే చేజేతులా నాశనం చేసినట్టవుతుంది.

నేడు కొందరు ఓటర్లు తమ ఓటును నోటుకు, మందుకు, తాత్కాలిక తాయిలాలకు, స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారే తప్ప దేశం, రాష్ట్రం, గ్రామం అభివృద్ధి చెందాలనీ, సమాజం పురోగతి సాధించాలనీ ఆలోచించడం లేదు. మనం బాగుపడాలనే తాపత్రయం ఏ ఒక్కరిలో కనిపించటం లేదు. ఇది బాధాకరం. అభివృద్ధి కావాలన్నా, సరైన మార్గంలో పురోగతి సాధించాలన్నా ఓటు సక్రమ వినియోగం చాలా ముఖ్యం. సరైన నాయకుడిని ఎన్నుకోవడం అనేది ప్రజాస్వామ్య ప్రక్రియలో అతి ముఖ్యమైనది. అందుకే భారత ప్రజాస్వామ్య పరిరక్షణకోసం సరైన నాయకుడిని ఎన్నుకోవడం కోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించుకోవాలి. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ఓటు వేయాలి. ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును నిజాయితీగా వినియోగించుకోవాలి.



సమాజం గురించి అన్నీ తెలిసినవాళ్లు, విద్యావంతులు కూడా ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఆసక్తి చూపటం లేదు. అధిక శాతం ప్రజాప్రతినిధులు ప్రజాసేవ కోసం కాకుండా కేవలం సంపాదన, స్వార్థ ప్రయోజనాల కోసం కోసం రాజకీయాలను ఆశ్రయించడం వల్ల ప్రజాస్వామ్యం పట్ల గౌరవం తగ్గిపోతున్నదా అన్న సందేహం కలుగుతోంది. కానీ ఓటు హక్కును విధిగా వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని గౌరవించాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉంది. దీనిని ప్రజాస్వామ్య సంస్కారంగా చెప్పవచ్చు. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే, ప్రజాస్వామ్యం పరిరక్షించబడాలంటే ప్రతి పౌరుడు తను స్వతహాగా ప్రజాస్వామిక సంస్కారాన్ని అలవర్చుకోవలసి ఉంటుంది. మొట్టమొదటిసారి రాజ్యాంగ నియమాల ప్రకారం 1952లో సార్వత్రిక ఎన్నికలు జరిగినప్పుడు భారతదేశంలో ప్రతిచోటా పండుగలా జరుపుకున్నారు. అయితే ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలు మాత్రమే కాదు. కానీ ఎన్నికలు లేకుండా ప్రజాస్వామ్య ప్రక్రియ పూర్తి కాదు. అందరికీ ఓటు హక్కు కల్పించడం, వారు సక్రమంగా, ప్రశాంతంగా ఓటు వేయడానికి అనుకూల పరిస్థితులు అందుబాటులోకి తేవడం కూడా కీలకమే. ఓటింగు ద్వారా మన అభిప్రాయాలను వ్యక్తం చేయగలం. మనం మన చేతిలోని ఓటు అనే ఆయుధం ద్వారా మన దేశం భవిష్యత్తును నిర్ణయించగలం. ఈ వాస్తవాన్ని అందరూ తెలుసుకోవాలి. ఓటు హక్కుని సక్రమంగా వినియోగించుకోవాలి.

- వై.చంద్రకాంత్ గౌడ్, 9441762105

బైడెన్ ఇజ్రాయెల్ పర్యటన- గాజాపై ముప్పేట దాడి!



ఎం కోటేశ్వరరావు
8331013288

"హంతకుల మీద ఈ రోజు మనం నెపం నెట్ట కూడదు. మన పట్ల వారి తీవ్ర ద్వేషాన్ని ఎందుకు గర్హించాలి? ఎనిమిది సంవత్సరాలుగా గాజాలోని శరణార్థి శిబిరాలలో వారు కూర్చున్నారు. వారు, వారి తండ్రులు నివసించిన చోట వారి భూములు, గ్రామాలను వారి కళ్ళ ముందే మన ఎస్టేట్లుగా మార్చి వేయటాన్ని వారు చూస్తున్నారు" ఈ మాటలు చెప్పింది జనరల్ మోషే డయాన్. నూటికి నూరుపాళ్లు యూదు దురహంకారే. 1948లో ఇజ్రాయెల్ మిలిటరీ పాలస్తీనా అరబ్బు ప్రాంతాల మీద జరిపిన దురాక్రమణ, హత్యాకాండకు నాయకత్వం వహించిన అధికారులలో ఒకడు. తరువాత మిలిటరీ ప్రధాన అధికారిగా పనిచేశాడు.1956లో పాలస్తీనా గెరిల్లాలు జరిపిన దాడుల తరువాత డయాన్ చేసిన వ్యాఖ్యలివి. తరువాత కాలంలో పాలస్తీనియన్లతో శాంతి పరిష్కారం కోరుకున్న కారణంగా అదే యూదు దురహంకారులు అతన్ని పక్కన పెట్టారు. ఈ రోజు హమస్ చేసిన దాడులతో మొత్తం పాలస్తీనా వాసులను నిందిస్తున్న వారు అర్థం చేసుకోవాల్సిన కీలక అంశం ఏమిటో డయాన్ చెప్పాడు.

పాలస్తీనా - ఇజ్రాయెల్ వివాదంలో ఒక యూదు దురహంకారికి తెలిసిన మేరకు కూడా మధ్యవర్తిగా ఉన్న అమెరికా అర్థం కానంత అమాయకంగా ఉందా? 1948 నుంచి పాలస్తీనియన్ల ప్రాంతాలను ఆక్రమించి వారిని తరమేయటంతో విదేశాల్లో శరణార్థులుగా, ఇజ్రాయెలీ పాలకులు బహిరంగ జైలుగా మార్చిన పాలస్తీనా ప్రాంతాలలో బందీల మాదిరి క్షణం క్షణం ఏం జరుగుతుందో తెలియని భయం, అనిశ్చితిలో బతుకుతున్నారు. మంగళవారం నాడు అల్‌జజీరా వెల్లడించిన సమాచారం మేరకు హమస్ దాడుల్లో 1,400 మందికి పైగా మరణించగా దానికి ప్రతిగా ఇప్పటివరకు గత పదకొండు రోజుల్లో ఇజ్రాయెల్ మిలిటరీ దాడుల్లో గాజాలోని పాలస్తీనియన్లు 2,808 మంది మరణించారు. వారిలో మూడోవంతు మంది పిల్లలు. అయినా రక్తదాహం తీరలేదు. ఈ స్థితిలో హమస్ దాడుల నుంచి ఆత్మరక్షణకు పూను కోవటం ఇజ్రాయెల్‌కు ఉన్న హక్కు, దాని బాధ్యత అని నొక్కివక్కాణించేందుకు అమెరికా అధినేత జో బైడెన్ బుధవారం నాడు ఇజ్రాయెల్ వచ్చి కొన్ని గంటల పాటు అక్కడ గడపుతాడని తాజా వార్తలు. నిరంతరం మానవ హక్కుల గురించి ప్రపంచానికి బోధ చేస్తున్న అమెరికా నేత ఇజ్రాయెల్ గడ్డ మీద కూర్చొని ఇంకా కొట్టండి, చంపండి అని గాక ఇంకా ఏం చెబుతాడో చూద్దాం. త్రివిధ దళాలతో గాజాలోని సామాన్య పౌరుల మీద దాడులకు ఇప్పటికే సన్నాహాలు పూర్తయ్యాయి. బైడెన్ తిరిగి అమెరికా వెళ్లిన తరువాత విరుచుకు పడవచ్చు. ఈ పూర్వరంగంలో మరో వైపున లెబనాన్- ఇజ్రాయెల్ సరిహద్దులో పరస్పరం దాడులకు దిగినట్లు, కొందరు మరణించినట్లు వార్తలు. రానున్న కొద్ది గంటల్లో ఇజ్రాయెల్ మీద ఆ ప్రాంతంలోని కొన్ని బృందాలు దాడులకు దిగవచ్చని ఇరాన్ విదేశాంగ మంత్రి చెప్పాడు. వివాదం మరింతగా ముదరకూడదని తాము కోరుకుంటున్నామని ఇరాన్ ఒక సందేశాన్ని పంపింది. అయితే గాజాలో పరిస్థితి దిగజారితే తాను జోక్యం చేసుకోవాల్సి వస్తుందని హెచ్చరించినట్లు కూడా వార్తలు. ప్రాంతీయ యుద్ధానికి దారి తీస్తే పరోక్షంగా లేదా ప్రత్యక్షంగా ఇరాన్ భాగస్వామి అవుతుందని కొందరు చెబుతున్నారు.

పాలస్తీనా విముక్తి కోసం పలు పద్ధతులలో పోరాడుతున్నవారు ఉన్నారు. హమస్ సాయుధపోరాట మార్గాన్ని ఎంచుకుంది. అదీ ఎప్పుడు? ఇజ్రాయిల్ ఆక్రమణలకు పాల్పడి అరబ్బుల తరిమివేత, హత్యాకాండను ప్రారంభించిన ఐదు దశాబ్దాల తరువాత. పాలస్తీనా ప్రాంతాలను అక్కడి జనాలకు అప్పగించి ఇజ్రాయెల్ తప్పుకుంటే సమస్య ఒక్క రోజులో పరిష్కారం అవుతుంది. అంతా అమెరికా చేతిలో ఉంది. ఐక్యరాజ్య సమితి తాను చేసిన తీర్మానాన్ని ఉల్లం ఘించిన వారి మీద చర్యకు ఎందుకు ఉపక్రమించటం లేదు? భద్రతా మండలి చేసే తీర్మానాన్ని ఇజ్రాయెల్‌కు అను కూలమైన అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వీటో చేస్తాయి. సాధా రణ అసెంబ్లీ చేసే తీర్మానాలకు విలువ ఉండదు. నాలుగు న్నర దశాబ్దాల తరువాత అమెరికా మధ్యవర్తిత్వంలో ఓస్లో ఒప్పందం కుదిరింది. ఆ మేరకు పాలస్తీనాలో పరిమిత అధికా రాలున్న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి, ఇజ్రాయెల్ తాను ఆక్రమించిన ప్రాంతాలను క్రమంగా ఖాళీ చేసి వెళ్లిపోవాలి. ఈ ఒప్పందాన్ని పాలస్తీనా విమోచనా సంస్థ(పిఎల్‌ఓ) చేసుకుంది. దాన్ని ఇతర పార్టీలు, సంస్థలు ఆమోదించలేదు. లొంగుబాటుగా వర్ణించాయి. వాటిలో హమస్ ఒకటి. ఎందుకంటే దానిలో అసలు పాలస్తీనా దేశం అనే పదాలే లేవు. ఆ ఒప్పందాలు జరిగి మూడు దశాబ్దాలు గడచింది. మొత్తం మీద చూసినపుడు ఒక్క నిబంధనను కూడా అమలు జరపలేదు. ఆక్రమణల నుంచి ఇజ్రాయెల్ వైదొలగలేదు, పాలస్తీనాకు అప్పగించలేదు. ఆక్రమణలు ఇంకా పెరిగాయి. జెరూసలెం పట్టణాన్ని కూడా ఆక్రమించేందుకు పూనుకుంది. మధ్యవర్తిగా ఉన్న అమెరికా అమలు జరిపేందుకు ఒత్తిడి తేవటం మాని యూదుల పక్షాన నిలబడింది.ఓస్లో ఒప్పందంపై సంతకాలు చేసి దాన్ని అమలు జరిపేందుకు పూనుకోవాలి అని చెప్పిన ఇజ్రాయెల్ ప్రధాని యట్జిక్ రబిన్‌పై తీవ్ర వాదులైన యూదు దురహం కారులు కుట్ర చేసి 1995లో హత్య చేశారు. ఎవరైనా అమలుకు పూనుకుంటే వారికి ఇదే గతి అన్న హెచ్చరికే అది.

ఇక హమస్ తాజా దాడులకు ఎందుకు పాల్పడింది అన్న అంశం మీద ప్రచారంలో ఉన్న కుట్ర సిద్ధాంతాలలో ఒకటేమిటంటే ఇజ్రాయెల్-సౌదీ అరేబియా మధ్య సయోధ్య కుదిర్చేందుకు అమెరికా చేస్తున్న యత్నాలను దెబ్బతీసేందుకు అన్నది ఒకటి. పాలస్తీనా అరబ్బులకు మద్దతు ఇస్తున్న దేశాలలో సౌదీ ఒకటి. అది ఇజ్రాయెల్‌తో కుదుర్చుకొనే ఒప్పందాలకు ప్రాతిపదికలు ఏమిటో బహిర్గతం కాలేదు. మీడియాలో వచ్చిన వార్తల ప్రకారం జెరూసలెంతో సహ పశ్చిమ గట్టు, గాజా ప్రాంతంలో ఇజ్రాయెల్ ఆక్రమించుకున్న ప్రాంతాలను పాలస్తీనాకు బదలాయిస్తేనే రెండు దేశాల మధ్య సాధారణ సంబంధాలను నెలకొల్పుకొనేందుకు అవకాశం ఉందని సౌదీ చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఇది ఉగ్రవాదులైన ఇజ్రాయెల్ మంత్రులు, యంత్రాంగానికి ఏమాత్రం ఆమోద యోగ్యం కాదు. ఈ కారణంగానే హమస్ సాయుధులు క్షిపణులతో సహా గాజా కంచెను దాటి ఇజ్రాయెల్ ప్రాంతంలోకి ప్రవేశించి దాడులు చేసేందుకు కావాలనే అవకాశం ఇచ్చారని, దాడులను సాకుగా చూపి ఉద్రిక్తతలను రెచ్చగొట్టి ఒప్పందాన్ని అడ్డుకోవాలన్నది ఒక కుట్ర కోణం. దాడి జరిగిన ఐదు గంటల తరువాత మాత్రమే ఇజ్రాయెల్ భద్రతాదళాలు ఆ ప్రాంతానికి చేరుకున్నాయి.ఈ కుట్రను అర్థం చేసుకోలేని హమస్ వచ్చిన అవకాశాన్ని దాడికి ఉపయోగించుకున్నట్లు కొందరు చెబుతున్నారు.

గాజాపై దాడికి ఇజ్రాయెల్ పూనుకున్న పూర్వరంగంలో పశ్చిమాసియాలో పర్యవసానాలు, చైనా పాత్ర గురించి కూడా విశ్లేషణలు ప్రారంభమయ్యాయి. ఇజ్రాయెల్‌తో ఒప్పందాన్ని సౌదీ పక్కన పెట్టినట్లు, ఇరాన్‌తో సంబంధాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు వార్తలు వెలువడ్డాయి. తాజా పరిస్థితికి బాధ్యత ఇజ్రాయెల్‌దే అన్న సౌదీ, పరిణామాలను దగ్గరగా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నది, హమస్ చర్యను ఖండించలేదు. గతంలో ఇజ్రాయెల్‌ను హెచ్చరించినట్లు కూడా పేర్కొన్నది. ఈ స్పందన మీద అమెరికా మండిపడింది. తమతో సాధారణ సంబంధాలను కోరుకోవాలనుకొనే వారి నుంచి రావాల్సిన



సాధారణ ప్రకటన ఇలా ఉండకూడదని వ్యాఖ్యానించింది. ఉప్పు-నిప్పుగా ఉన్న సౌదీ-ఇరాన్‌లను ఒక దగ్గరకు చేర్చి సంబంధాల ఏర్పాటుకు ఈ ఏడాది ఫిబ్రవరిలో చైనా మధ్యవర్తిత్వం వహించింది. బ్రిక్స్ కూటమిలోకి ఈజిప్టు, సౌదీ, యుఏఇ, ఇరాన్‌లను తెచ్చేందుకు కూడా చూస్తున్నది. ఈ పూర్వరంగంలో చైనా నుంచి దూరంగా జరిగితే పౌర అణు కార్యక్రమంలో భాగంగా ఒక విద్యుత్ కేంద్రాన్ని నిర్మిస్తామని అమెరికా ఇటీవల సౌదీకి ఒక బిస్కెట్ వేసింది. గత కొన్ని దశాబ్దాలుగా అమెరికా మిత్ర దేశంగా ఉన్నప్పటికీ గతంలో అలాంటి ప్రతిపాదన చేయలేదు. ఇరాన్‌తో కుదిరిన మైత్రిని దెబ్బతీసేందుకు పావులు కదుపుతోంది. మరోవైపున మధ్య ప్రాచ్యంలో తన పట్టుతగ్గలేదని, తనను ఎదిరిస్తే అంతు చూస్తానని బెదిరించేందుకు రెండు విమానవాహక యుద్ధ నౌకలను, యుద్ధ ఓడలను ఆ ప్రాంతానికి పంపింది. ఉక్రెయిన్ సంక్షోభంలో తటస్థంగా ఉన్న మన దేశం ఇప్పుడు ఇజ్రాయెల్‌కు మద్దతు ప్రకటించింది.

చైనా వైఖరిని ఇజ్రాయెల్, అమెరికా, ఐరోపా పశ్చిమ దేశాలు జీర్ణించుకోకపోగా మండిపడుతున్నాయి. తటస్థం అంటే ఇజ్రాయెల్ వ్యతిరేక వైఖరిని తీసుకోవటంగా చిత్రిస్తున్నాయి. అరబ్ దేశాల్లో తనకు అనుకూలమైన స్థితిని సృష్టించుకొనేందుకు చూస్తున్నదని, తన ప్రపంచ అజెండాను ముందుకు తీసుకుపోవటంలో ఇది భాగమని ఉక్రోషం వెల్లడిస్తున్నాయి. ఒకవైపున జనాలను వీధుల్లో హతమారుస్తున్నపుడు దాని గురించి మాట్లాడకుండా పాలస్తీనా ఏర్పాటు గురించి మాట్లాడటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ ఏడాది జూన్‌లో పాలస్తీనా పాలనా మండలి అధ్యక్షుడు అబ్బాస్‌ను ఒక దేశాధినేత హోదాలో చైనా ఆహ్వానించింది. పాలస్తీనా పౌరుల న్యాయమైన జాతీయ హక్కులకు మద్దతు ప్రకటించింది. ఇదే సమయంలో ఇజ్రాయెల్ ప్రధానిని కూడా చైనా ఆహ్వానించింది. పాలస్తీనా పౌరుల హక్కులను హరించినందుకు గాను గతంలో దౌత్య సంబంధాలు పెట్టుకొనేందుకు నిరాకరించిన చైనా ఇటీవలి కాలంలో వైఖరిని మార్చుకొని అటు పాలస్తీనా ప్రతినిధులతో పాటు ఇటు ఇజ్రాయెల్‌తో కూడా సంబంధాలను నిర్వహిస్తున్నది. మరోవైపున చైనా మీడియాలో అమెరికా పాత్రను ఎండగడుతూ విశ్లేషణలు వెలువడుతున్నాయి.ఒక వైపున అరబ్ దేశాలను ఇజ్రాయెల్‌కు దగ్గర చేసేందుకు, మరోవైపున యూదు దురహంకారులకు మద్దతు ఇస్తూ పాలస్తీనియన్ల మీద భరించరాని ఒత్తిడిని అమెరికా పెంచుతున్నదని, ఒకవైపు కొమ్ముకాస్తున్నదని పేర్కొంటున్నారు. చైనా పశ్చిమాసియా తాజా వివాదంలో తటస్థంగా ఉంది. ఉభయ పక్షాలు శాంతం వహించాలని కోరింది తప్ప హమస్‌ను ఖండించలేదు. మావో కాలం నుంచీ పాలస్తీనా పక్షమే వహిస్తున్నది. ఆత్మరక్షణ పేరుతో తన దాడులను ఇజ్రాయెల్ సమర్థించుకుంటున్నది. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ సౌదీ అరేబియా విదేశాంగ మంత్రి ఫైజల్ బిన్ ఫర్హాన్‌తో మాట్లాడుతూ ఆత్మ రక్షణ పరిధికి మించి ఇజ్రాయెల్ చర్యలు ఉన్నాయి. అది అంతర్జాతీయ పిలుపులను వినాలి, గాజా పౌరులందరినీ శిక్షించాలని చూస్తున్న చర్యలను ఐరాస ప్రధాన కార్యదర్శి నిలిపి వేయించాలని, స్వతంత్ర పాలస్తీనా దేశం ఏర్పడాలని కూడా చైనా మంత్రి స్పష్టం చేశాడు. చైనా ఇస్తున్న గట్టి మద్దతు అరబ్ ప్రపం చంలో పాలస్తీనీయన్లకు మరింత బలాన్ని ఇస్తుందని, అరబ్ దేశాలు వారి వైపున నిలిచే అవకాశం ఉందని, చైనా కోరుకుంటోంది కూడా అదేనని పరిశీలకులు భావిస్తున్నారు. ఉక్రెయిన్ సంక్షోభంలో కూడా తటస్థత అంటూ రష్యా దాడులను ఖండించలేదని మరోవైపున దానితో సంబంధాలను మరింతగా మెరుగుపరుచుకుందని పశ్చిమదేశాల విశ్లేషకులు చైనా మీద మండిపడుతున్నారు.

> **పాలస్తీనా విముక్తి కోసం పలు పద్ధతులలో పోరాడుతున్నవారు ఉన్నారు. హమస్ సాయుధపోరాట మార్గాన్ని ఎంచుకుంది. అదీ ఎప్పుడు ? ఇజ్రాయిల్ ఆక్రమణలకు పాల్పడి అరబ్బుల తరిమివేత, హత్యాకాండను ప్రారంభించిన ఐదు దశాబ్దాల తరువాత. పాలస్తీనా ప్రాంతాలను అక్కడి జనాలకు అప్పగించి ఇజ్రాయెల్ తప్పుకుంటే సమస్య ఒక్క రోజులో పరిష్కారం అవుతుంది. అంతా అమెరికా చేతిలో ఉంది. ఐక్యరాజ్య సమితి తాను చేసిన తీర్మానాన్ని ఉల్లంఘించిన వారి మీద చర్యకు ఎందుకు ఉపక్రమించటం లేదు?**

> **చైనా పశ్చిమాసియా తాజా వివాదంలో తటస్థంగా ఉంది. ఉభయ పక్షాలు శాంతం వహించాలని కోరింది తప్ప హమస్‌ను ఖండించలేదు. మావో కాలం నుంచీ పాలస్తీనా పక్షమే వహిస్తున్నది. ఆత్మరక్షణ పేరుతో తన దాడులను ఇజ్రాయెల్ సమర్థించుకుంటున్నది. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ సౌదీ అరేబియా విదేశాంగ మంత్రి ఫైజల్ బిన్ ఫర్హాన్‌తో మాట్లాడుతూ ఆత్మ రక్షణ పరిధికి మించి ఇజ్రాయెల్ చర్యలు ఉన్నాయి. అది అంతర్జాతీయ పిలుపులను వినాలి, గాజా పౌరులందరినీ శిక్షించాలని చూస్తున్న చర్యలను ఐరాస ప్రధాన కార్యదర్శి నిలిపివేయించాలని, స్వతంత్ర పాలస్తీనా దేశం ఏర్పడాలని కూడా చైనా మంత్రి స్పష్టం చేశాడు.**

రాష్ట్ర బడ్జెట్‌కు మద్యమే ఆదాయ మార్గమా?



మల్లు లక్ష్మి
9848481099

2023-24 రాష్ట్ర బడ్జెట్ రూ.2,89,672 కోట్లతో రూపొందించారు. ఇందులో రాష్ట్ర పన్నులు రూ.1,31, 028 కోట్లుగా చూపారు. ఇదే బడ్జెట్లో ఎక్సైజ్ (మద్యం) ఆదాయం అడ్డా పన్ను రూ.19,885 కోట్లు కాగా, మద్యం అమ్మకాలపై రూ.8,000 కోట్ల ఆదాయం వస్తున్నట్లు ప్రకటించారు. ఏటా ప్రభుత్వం రూ.4000 కోట్ల మద్యం అమ్మకాలు చేస్తున్నది. ఇదికాక విదేశీ మద్యాన్ని కూడా దిగుమతి చేసుకుంటున్నది. రాష్ట్రంలో 17 బేవరీస్ కార్పొరేషన్స్, 6 ఫారిన్ లిక్కర్ కార్పొరేషన్స్ అమ్మకాలు సాగిస్తున్నాయి. మద్యం రీటైల్ అమ్మకాల లైసెన్సులకు దరఖాస్తులు తీసుకొని వాటిలో నుండి లక్కీడ్రా ద్వారా వచ్చిన వారికి లైసెన్సులిస్తారు. 2023 సంవత్సరం లైసెన్సుల కోసం 11,31,954 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో దరఖాస్తుకు 2 లక్షల రూపాయలు డిపాజిట్ చేయాలి. వీటి ద్వారా రూ.2,639 కోట్లు ఆదాయం వచ్చినట్లు ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. లక్కీడ్రా ద్వారా 2,620 రిటైల్ షాపులను ఎంపిక చేస్తున్నారు. ఎంపిక చేసిన షాపులు అడ్డా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. 5 వేల జనాభాలోపు షాపుకు యేటా రూ.50 లక్షలు, 5వేల నుంచి 50 వేల లోపు జనాభాకు రూ.55 లక్షలు, 50 వేల నుండి లక్ష జనాభాకు 60 లక్షలు, లక్ష నుంచి 5 లక్షల జనాభాకు రూ. 65 లక్షలు, 5లక్షల నుంచి 20 లక్షల జనాభాకు రూ. 85 లక్షలు, 20 లక్షల పైన షాపుకు కోటి పది లక్షలు అడ్డా పన్ను చెల్లించాలి. తర్వాత ప్రభుత్వం నుండి కొనుగోలు చేసిన మద్యంకు, మద్యం ధరతో పాటు అమ్మకం పన్ను కూడా చెల్లించాలి. ఈ మధ్య ప్రభుత్వం మద్యం ధరలను 30 శాతం పెంచింది. తద్వారా ఆదాయం పెంచుకుంది.

2620 షాపులలో 786 షాపులకు రిజర్వేషన్ ప్రకటించారు. 15 శాతం గీత కార్మికులకు, 10 శాతం దళితులకు, 5 శాతం గిరిజనులకు కేటాయించారు. రిటైల్ షాపులకు లైసెన్స్ పొందిన వ్యక్తి తన ఏరియాలో బెల్టు షాపులు పెట్టే అవకాశం ఉన్నది. తద్వారా ప్రతి ఇంటికి మద్యాన్ని అందించే ఏర్పాటు చేయడం వల్ల పేదలు తమ ఆదాయంలో ఎక్కువ భాగాన్ని మద్యానికి వ్యయం చేస్తున్నారు. వారి ఆరోగ్యాలు కూడా దెబ్బతింటున్నాయి. విద్య, వైద్యం కన్నా మద్యం పై ప్రజలు ఎక్కువ మమకారం చూపుతున్నారు. ఎక్సైజ్ డిపార్టుమెంట్ లైసెన్సులోని చట్టాలను అమలు చేయకుండా విచ్చలవిడిగా బెల్టు షాపులకు అవకాశం కల్పించి, మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తున్నది. మద్యం అమ్మకాలు ప్రతి ఏటా పెరుగుతూ ప్రస్తుతం రూ.40 వేల కోట్లకు చేరుకున్నాయి. మద్యం అమ్మకాలు పెరుగడంతో రాష్ట్రంలో నేరాల సంఖ్య కూడా పెరుగుతున్నది. 2020లో ఆర్థిక నేరాలు 12,985 జరుగగా, 2021లో 20,759కి పెరిగింది. ఒక్క హైదరా బాద్‌లోనే 2022లో 22,060 కేసులు పెరిగినట్టు నేర రికార్డులు చెప్తున్నాయి. ఆర్థిక నేరాలే కాక సాంఘిక నేరాలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా మద్యం అమ్మకాలను పెంచుకోవడానికి దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల ఇండ్ల వద్ద ఎక్కువ బెల్టు షాపులు పెడుతున్నారు నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు, హాస్పిటల్స్, దేవాలయాలు, కార్యాలయాలు, కిరాణా దుకాణాలలో మద్యం అమ్మకాలు చేస్తున్నారు. వీరు పెట్టే బెల్టు షాపులకు ఎలాంటి లైసెన్సులు ఉండవు. కానీ, ఎక్సైజ్ శాఖ వీలైనంత మద్యం అమ్మకాలు పెంచడానికి బెల్టు షాపులను ప్రోత్సహిస్తుండటం విచారకరం.

మొత్తం బడ్జెట్‌లోని రాష్ట్ర పన్నుల ఆదాయంలో 30 శాతం మద్యం పైనే వస్తున్నది. దీనికితోడు ప్రజలపై భారాలు వేయడానికి భూ రిజిస్ట్రేషన్ ఛార్జీలను విపరీతంగా పెంచారు. 2020-21లో రూ. 5,243,28 కోట్ల ఆదాయం ఉండగా, 2023-24 బడ్జెట్లో రూ.18,500 కోట్లకు పెంచారు. రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచడమే కాక ఆస్తుల విలువను పెంచడం ద్వారా పేదలపై భారం పడుతున్నది. పేదలు స్థిరాస్తులను వారసుల పేరుమీద మార్చినప్పటికీ గతంలో లేని విధంగా రిజిస్ట్రే షన్ ఛార్జీలను నిర్ణయించారు. మహిళలకు ఇచ్చే "స్త్రీ ధనం" పై కూడా రిజిస్ట్రేషన్ ఛార్జీలు నిర్ణయించారు. ప్రస్తుతం ప్రభుత్వానికి వస్తున్న రిజిస్ట్రేషన్ ఆదాయంలో 50 శాతం పైగా పేద ప్రజల నుండే వస్తున్నది. రూ.1.31 లక్షల కోట్ల రాష్ట్ర పన్నుల్లో రూ.55 కోట్ల పన్నులు మద్యం, రిజిస్ట్రేషన్ ద్వారానే ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతున్నది. ఈ ఆదాయాన్ని ప్రభుత్వం ఉత్పత్తి రంగం కాకుండా, అనుత్పాదక రంగం పై వ్యయం చేయడం ద్వారా సాంఘీకంగా తెలంగాణ అభివృద్ధి కావడం లేదు. 2014లో ఉన్న అక్షరాస్యత 64 శాతం కొద్దిగా పెరిగి 65 శాతం వద్ద నిలిచిపోయింది. అక్షరాస్యత అనగా 10వ తరగతి ఉత్తీర్ణుడైతేనే అతన్ని గుర్తించాలి. కానీ, పాఠశాలలో పేరు నమోదు చేసు కుంటే గుర్తించడం అక్షరాస్యత కాదు. ఇప్పటికీ బాల కార్మికులు 6-14 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారున్నారు. హైదరాబాద్ పట్టణంలోనే ప్రమాదకర పనుల్లో 25 వేల మంది పిల్లలు పనిచేస్తున్నట్లు సర్వేలు చెప్తున్నాయి.



మద్యం ద్వారా ప్రభుత్వం ఆదాయ రాబడి చూస్తున్నదే తప్ప పేద ప్రజల ఆరోగ్యం, సంక్షేమం, ఆవాసం గురించి పట్టించుకోవడం లేదు. ఒకవైపున తలసరి వార్షికాదాయం రూ.3 లక్షలకు పైగా పెరిగిందని, దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నామని చెబుతూనే, మరోవైపున ఇండ్లు లేనివారు మద్యానికి బానిసై ఆస్తులు కోల్పోతున్నవారు, శారీరక ఆరోగ్యం దెబ్బతిని అర్థాంతరంగా మరణిస్తున్నవారి సంఖ్య పెరుగుతున్నది. మద్యం వల్ల బుద్ధిమాంద్యం పెరిగి చైతన్యం కోల్పోతున్నారు. ప్రతిరోజూ మద్యం దుకాణాల ముందు వందల సంఖ్యలో లైన్ కడుతున్నారు. వీరి ఒత్తిడికి తట్టుకోలేక దుకాణాలకు ఇనుప గ్రిల్స్ పెట్టి అమ్మకాలు సాగిస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలను చైతన్య పర్చాల్సిన ప్రభుత్వం బుద్ధి మాంద్యం గల సమాజాన్ని తయారు చేస్తున్నది. ఇది అత్యంత ప్రమాదకరం. ప్రభుత్వం ఇస్తున్న ఆసరా పెన్షన్లను పరిశీలిస్తే 5,73,050 మంది భర్తను కోల్పోయినవారు, 1,43,456 మంది ఒంటరి మహిళ లున్నట్లు తెలుస్తున్నది. పెన్షన్లు పొందకుండా ఉన్న వారి సంఖ్య సర్వే చేస్తే ఇంతకన్నా రెట్టింపు అవుతుంది. తొమ్మిదేండ్ల పాలనలో కనీసం అక్షరాస్యత 94 శాతానికి పెరగాలి. వయోజన విద్య పాఠశాలలు ఏర్పాటు చేస్తే పాఠశాలకు వెళ్ళనివారికి కూడా విద్య గరపాలి. అలాగే ప్రస్తుతమున్న ప్రభుత్వ హాస్పిటళ్లలో డాక్టర్లతోపాటు మందులను అందుబాటులో పెట్టాలి. ఖర్చు భరించలేనప్పటికీ ప్రభుత్వ హాస్పిటళ్ళకన్నా ప్రజలు ప్రయివేటు హాస్పిటళ్లకే వెళుతున్నారు. ప్రాణాలు రక్షించుకోవడం ముఖ్యంగా భావిస్తున్నారు. మురికి వాడలను బాగు చేయడానికి ఏటా పథకాలను ప్రకటించటమే తప్ప, అమలు చేయడం లేదు. కానీ, మురికివాడలలో మద్యం బెల్టు షాపులు మాత్రం తప్పనిసరిగా ఉంటాయి. వారికొచ్చే ఆదాయంలో 75 శాతం మద్యం దుకాణాలకే వెళ్లిపోతాయి. మద్యం వల్ల కుటుంబంలో తగాదాలేర్పడి, కుటుంబ విచ్ఛిన్నం జరుగుతున్నది. అయినా ప్రభుత్వం తన పథకాల ద్వారా రాష్ట్రం అభివృద్ధిలోకి వస్తున్నట్లు ప్రచారం చేస్తున్నది. రాష్ట్ర సమగ్ర సర్వేలో ఆస్తులు కోల్పోతున్నవారు, అనారోగ్యానికి గురౌతున్న వారి వివరాలు కూడా సేకరించారు. కానీ, వాటిని సరి చేయడానికి మాత్రం ఎలాంటి ప్రయత్నం జరగడం లేదు.

గతంలో ఉమ్మడి రాష్ట్రంలో మద్య నిషేధం చేయాలని నెల్లూరు జిల్లా, దూబగుంటలో రోషమ్మ నాయకత్వాన పెద్ద పోరాటం జరిగింది. రాష్ట్రంలోని మహిళలందరూ పాల్గొన్నారు. చివరికి ప్రభుత్వం దిగొచ్చి మద్యనిషేధాన్ని అమలు చేసింది. నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు మద్య నిషేధాన్ని అమలు చేస్తే, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం మద్య నిషేధాన్ని సడలించింది. నేటి ప్రభుత్వం మద్యంపైనే 30 శాతం బడ్జెట్ ఆదాయాన్ని రాబడుతున్నది. దీనిని గొప్పగా చెప్పుకుంటున్నది. ప్రయివేటు మద్యాన్ని, గుడుంబాను నియంత్రించామని, ఆరోగ్యకరమైన మద్యాన్ని అందిస్తున్నామని ప్రచారం చేయడం విడ్డూరంగా ఉన్నది. ప్రపంచంలో గానీ, దేశంలో గానీ ఇంత ప్రోత్సాహకరంగా మద్యాన్ని విక్రయిస్తున్న ప్రభుత్వం మరొకటి లేదు. ఇది ప్రభుత్వ ఆదాయానికి ఒక మార్గంగా ఉపయోగించుకుంటున్నది. ఇప్పటికైనా ప్రజల ఆర్థిక, సాంఘిక పరిస్థితులను, మెరుగుపర్చడానికి మద్యంపై నియంత్రణ పెట్టాలి. ప్రభుత్వం బడ్జెట్ పెంపునకు ఆస్థి పన్నును పెంచడం ద్వారా ఆదాయాన్ని రాబట్టాలి. అప్పుడే ప్రజల బతుకులు కొంతైనా బాగుపడే అవకాశం ఉంటుంది.

> **మద్యం ద్వారా ప్రభుత్వం ఆదాయ రాబడి చూస్తున్నదే తప్ప పేద ప్రజల ఆరోగ్యం, సంక్షేమం, ఆవాసం గురించి పట్టించుకోవడం లేదు. ఒకవైపున తలసరి వార్షికాదాయం రూ.3 లక్షలకు పైగా పెరిగిందని, దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నామని చెబుతూనే, మరోవైపున ఇండ్లు లేనివారు మద్యానికి బానిసై ఆస్తులు కోల్పోతున్నవారు, శారీరక ఆరోగ్యం దెబ్బతిని అర్థాంతరంగా మరణిస్తున్నవారి సంఖ్య పెరుగుతున్నది. మద్యం వల్ల బుద్ధిమాంద్యం పెరిగి చైతన్యం కోల్పోతున్నారు. ప్రతిరోజూ మద్యం దుకాణాల ముందు వందల సంఖ్యలో లైన్ కడుతున్నారు. వీరి ఒత్తిడికి తట్టుకోలేక దుకాణాలకు ఇనుప గ్రిల్స్ పెట్టి అమ్మకాలు సాగిస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలను చైతన్యపర్చాల్సిన ప్రభుత్వం బుద్ధిమాంద్యం గల సమాజాన్ని తయారు చేస్తున్నది. ఇది అత్యంత ప్రమాదకరం.**

ఈ ఓట్లు చాలా ఖరీదు గురూ..!

- జనరల్ నియోజకవర్గాల్లో రూ.300 కోట్ల పైమాటే..!
- రిజర్వుడ్ నియోజకవర్గాల్లోనూ రూ.150 కోట్లపైనే..!
- ఒక్కో ఓటుకు రూ.3000 పైనే పంచే చాన్స్...
- మునుగోడు ఉప ఎన్నికను తలదన్నేలా ఖర్చులు



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఓటుకు.. రాజకీయ విలువకన్నా ఆర్థిక విలువ గణనీయంగా పెరుగుతోంది. ఈ సాధారణ ఎన్నికల్లో ప్రధాన పార్టీలు ఒక్కొక్కటి కొన్ని నియోజకవర్గాల్లో రూ.300 నుంచి రూ.500 కోట్ల వరకు ఖర్చు చేసేందుకు సిద్ధమయ్యాయి. ప్రత్యర్థి పార్టీల నేతలను కొనడానికే కాకుండా సొంత పార్టీలోని నేతలు చేజారకుండా కూడా భారీ మొత్తాలు ఖర్చు చేస్తున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే ఈ ఎన్నికల్లో ఖర్చు డబుల్ అయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. రాష్ట్రంలోనే అత్యంత కాస్ట్లీ ఎన్నికగా రూ.1000 కోట్లకు పైగా ఖర్చు చేసిన మునుగోడు ఉప ఎన్నికను తలదన్నేలా ప్రధాన పార్టీలు బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ ఖర్చు చేయనున్నాయని సమాచారం. జనరల్ స్థానాల్లో రూ.300 కోట్లకు పైగా ఖర్చు చేసే ఈ పార్టీలు, రిజర్వుడ్ సీట్లలో రూ.150 కోట్ల వరకు వెచ్చించే అవకాశం ఉందని అంటున్నారు.

రెండు లక్షలకు పైగా ఓట్లున్న నియోజకవర్గాల్లో గతంలో ఒక్కో ఓటుకు గరిష్టంగా రూ.2000 వేల వరకు వెచ్చిస్తే.. ఈసారి మాత్రం రూ.3,000 పైమాటే అని అంచనా వేస్తున్నారు.

ఎన్నికల కమిషన్ స్పెషల్ ఫోకస్ పెట్టినా అంతే..

అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల ప్రచార ఖర్చులపై ఎన్నికల కమిషన్ స్పెషల్ ఫోకస్ పెట్టినా వ్యయాల విషయంలో ఏమాత్రం తగ్గడం లేదు. సభలు, సమావేశాల నిర్వహణకు అయ్యే ఖర్చులు, కార్యకర్తలకు కాఫీ, టిఫిన్, బిర్యానీల కోసం చేసే ఖర్చులను అభ్యర్థులు గతంలో తక్కువగా చూపించేవారు. కానీ ఈసారి అలాంటి అవకాశం లేకుండా ఎన్నికల అధికారులు ధరల జాబితాను రూపొందించారు. ఆ లిస్టు ప్రకారమే అభ్యర్థుల ఖర్చులను లెక్కకట్టనున్నారు.

వాటర్ ప్యాకెట్ నుంచి సమావేశాల్లో ఏర్పాటు చేసే భారీ బెలూన్లు, ఎల్ఈడీ స్క్రీన్లకు సైతం ధర నిర్ణయించారు. ఒక్కో బెలూన్‌కు రూ.4వేలు, ఎల్ఈడీ స్క్రీన్‌కు రూ.15వేలు రోజువారీ అద్దెగా నిర్ణయించారు. ఫంక్షన్‌హాల్స్‌లో సమావేశం నిర్వహిస్తే పట్టణాల్లో రూ.15వేలు అభ్యర్థి ఖర్చులో నమోదు చేయాలి. ఎన్నికల సంఘానికి అభ్యర్థి సమర్పించే ఎన్నికల వ్యయంలో కుర్చీలు, టేబుళ్లు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే కళాకారుల పారితోషికంతో సహా ప్రతి వివరాలను నమోదు చేయాలనే నిబంధన ఉంది. ఇలాంటి ఖర్చుల విషయంలోనూ రూ.10 వెచ్చిస్తే రూపాయి కూడా ఖర్చు చూపించని పరిస్థితి ఉంది.

ఎన్నికల వ్యయాలపై సవాళ్లు.. ప్రతి సవాళ్లు..

ప్రతిసారీ ఎన్నికలప్పుడు అధికార, విపక్షాలు వ్యయాలపై సవాళ్లు, ప్రతిసవాళ్లు చేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఢిల్లీ, కర్నాటకల నుంచి డబ్బు సంచులు వస్తున్నాయని కాంగ్రెస్‌పై ఆరోపణలు చేశారు. ఖమ్మంలో గతనెల 30న నిర్వహించిన బహిరంగసభలో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేయగా.. రెండు రోజుల క్రితం అభ్యర్థులకు బీఫామ్‌లు ఇచ్చే సందర్భంలోనూ కేసీఆర్.. పక్కరాష్ట్రాల నుంచి డబ్బులు వస్తున్నాయని, ప్రజలకు మందుపోసి మత్తులో ముంచి ఓట్లు కొల్లగొట్టాలని కాంగ్రెస్ చూస్తోందని వ్యాఖ్యానించారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కేసీఆర్‌కు సవాల్ విసిరారు. జరగబోయే శాసనసభ ఎన్నికల్లో చుక్క మందు పోయకుండా అణాపైసా పంచకుండా ఈ ఎన్నికల్లో సిద్ధాంతాలు, మ్యానిఫెస్టోల మీద ఓట్లు అడుగుదామని అన్నారు. 17వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు అమరవీరుల స్థూపం మీద ఒట్టేసి ప్రమాణం చేద్దామన్నారు. ఈ సవాల్‌కు అనుగుణంగానే ఆయన మంగళవారం హైదరాబాద్‌లో అమరవీరుల స్థూపం వద్దకు వెళుతుండగా గన్‌పార్క్ వద్ద పోలీసులు అరెస్టు చేశారు. దీన్ని బట్టి ఎన్నికల్లో ధన బలం ప్రాధాన్యతేంటో అర్థం చేసుకోవచ్చు

ఎన్నికల వ్యయం పెంచినా.. రెండు, మూడొందల రెట్లు అధికంగానే ఖర్చు..

ఎన్నికల్లో అభ్యర్థులు విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నా అత్యధిక మంది ఎలక్షన్ కమిషన్ నిర్ణయించిన పరిమితి లోపే లెక్కలు చూపిస్తున్నారు. ఈ పరిమితిని పెంచితే కొంతైనా అక్రమాలకు అడ్డుకట్ట వేయొచ్చని భావించిన కేంద్ర ఎన్నికల సంఘం అభ్యర్థుల ఖర్చును 2022లో సవరించింది. 2014లో ఎంపీ అభ్యర్థి వ్యయ పరిమితి గరిష్టంగా రూ.75లక్షలు ఉంటే 2022లో ఆ మొత్తాన్ని రూ.90లక్షలకు పెంచింది. ఎమ్మెల్యే అభ్యర్థి వ్యయాన్ని రూ.28 లక్షల నుంచి రూ.40 లక్షలకు సవరించింది. 8 ఏండ్ల వ్యవధిలో పెరిగిన ఓటర్ల సంఖ్య, ద్రవ్యోల్బణాన్ని పరిగణలోకి తీసుకుని వ్యయ పరిమితిని పెంచింది. ఎన్నికల కమిషన్ పెంచిన వ్యయం కన్నా రెండు, మూడొందల రెట్లు అధికంగా ప్రధాన పార్టీల అభ్యర్థులు ఖర్చు చేస్తున్నారని అంచనా. .

జనబలాన్ని నమ్ముకున్న కమ్యూనిస్టులు..

ధన బలం కన్నా జనబలాన్ని మాత్రమే కమ్యూనిస్టులు నమ్ముకున్నారు. ధనం, మద్యం ప్రవాహంలా సాగుతున్న ప్రస్తుత రాజకీయాలతో కమ్యూనిస్టులు పోటీపడలేని పరిస్థితి నెలకొంది. కేఎల్ నర్సింహారావు, మల్లు స్వరాజ్యం, మంచికంటి కిషన్‌రావు, బోడేపూడి వెంకటేశ్వరరావు, రజబ్‌అలీ, కుంజా బజ్జి, సున్నం రాజయ్య...వంటి నేతలు పైసా పోగేయకుండా.. పైసా ఖర్చు లేకుండా ఆదర్శ శాసనసభ్యులుగా నిలిచారు. కానీ నేడు ఎన్నికల్లో జన బలం కన్నా ధన బలం ప్రాధాన్యత పెరగటం విచారకరం.

సున్నా నాగేశ్వరరావు, సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి

66 ఏండ్ల ఉత్సవాల సందర్భంగా సాంస్కృతిక సంబురాలు



- కేజీకేఎస్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కల్లుగీత కార్మిక సంఘం మొదటి రాష్ట్ర మహాసభ జరిగి 66 ఏండ్లయిన సందర్భంగా ఈ నెల 20న సుందరయ్య కళానిలయం లో ఉత్సవాలు, సాంస్కృతిక సంబురాలు నిర్వహించనున్నట్టు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవీ రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం సంఘం రాష్ట్ర కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీరా, తాటి, ఈత ఉత్ప త్తులు, సేఫ్టీ మోకు, సర్దార్ సర్వాయి పాపన్న జీవిత పోరాట చిత్రాల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. 1957 అక్టోబర్ 19,20 తేదీల్లో మొదటి రాష్ట్ర మహాసభ మహబూబాబాద్ జిల్లా గార్లలో జరిగిందని తెలిపారు. బొమ్మగాని ధర్మబిక్షం, ఎస్ ఆర్ దాట్ల నాయకత్వంలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంఘం ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించిందని గుర్తుచేశారు. అనేక హక్కులు సాధించిందన్నారు. ఆ స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల ఉపాధి, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం సంఘం కృషి చేస్తుందని చెప్పారు. ఈ నెల 19 న అన్ని గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు చేయాలనీ, 21 నుంచి పది రోజులపాటు జిల్లా కేంద్రాల్లో ఉత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టీపీఎస్‌కే అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు, కేజీకేఎస్ ఉపాధ్యక్షులు వి. వెంకట నరసయ్య, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ యం. కృష్ణ స్వామి గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు బోయపల్లి సుధాకర్ గౌడ్, యం.యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆ 25 శాతం నిధులను పొందొచ్చు

- సీపీఆర్‌కు ఢిల్లీ హైకోర్టు అనుమతి

న్యూఢిల్లీ: సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్(సీపీఆర్)కు ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. 25 శాతం ఉపయోగించని నిధులను పొందడానికి అనుమతించింది. అలాగే సీపీఆర్ ఎఫ్‌సీఆర్ఏ లైసెన్స్ సస్పెన్షన్ కేసు విచారణను వచ్చే ఏడాది జనవరి 11కు షెడ్యూల్ చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 27న కేంద్రం ఎఫ్‌సీఆర్ఏ లైసెన్స్‌ను సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సీపీఆర్ హైకోర్టును ఆశ్రయించింది. ఇది ఏకకాలంలో ఎఫ్‌సీఆర్ఏ నిబంధనలలోని రూల్ 14 కింద ఒక దరఖాస్తును దాఖలు చేసింది. ఇది ఉపయోగించని నిధుల వినియోగాన్ని అనుమతిస్తుంది. ఈ నియమం కేంద్రం నుంచి ముందస్తు అనుమతితో ప్రకటించిన లక్ష్యాల కోసం ఉపయోగించని నిధులలో 25 శాతం వరకు ఖర్చు చేయడానికి అనుమతిస్తుంది. కాగా ఈ పిటిషన్‌ను జస్టిస్ సుబ్రమణియం ప్రసాద్ అనుమతించారు.

మార్చిలో ఈ దరఖాస్తుతో కేంద్రాన్ని సీపీఆర్ సంప్రదించింది. అయితే ఆరు నెలలు దాటినాకేంద్రం నిర్ణయం తీసుకోలేదు. సస్పెన్షన్ తమ కార్యకలాపాలను తీవ్రంగా ప్రభావితం చేసిందనీ, 80 మంది శాస్త్రవేత్తలు, ఉద్యోగులు ఆరు నెలల జీతాలు చెల్లించని కారణంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని సీపీఆర్ తరఫున సీనియర్ న్యాయవాది అరవింద్ పి దాతర్ కోర్టు తెలిపారు. కేంద్రం తరఫున న్యాయవాది అరుణిమా ద్వివేది వాదిస్తూ సీపీఆర్‌కు వ్యతిరేకంగా సాక్ష్యాధారాల ఆధారంగా విచారణ ప్రారంభించామని తెలిపారు.

రూ.25 లక్షల ఆరోగ్య బీమా..

- రూ.500కే గ్యాస్ సిలిండర్
- మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ మ్యానిఫెస్టో విడుదల

భోపాల్: మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రతిపక్ష కాంగ్రెస్ హామీల వర్షం కురిపించింది. తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ రూ.25 లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తామని పేర్కొంది. ఓబీసీలకు 27శాతం రిజర్వేషన్, ఐపీఎల్ జట్టు ఏర్పాటు సహా 59 హామీలిచ్చింది. ఈ మేరకు మంగళవారం 106 పేజీల ఎన్నికల మేనిఫెస్టోను మధ్యప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడు కమల్‌నాథ్ మంగళవారం విడుదల చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, మహిళలు, రైతుల సహా అన్నివర్గాల ప్రజలూ లబ్ధిపొందేలా మ్యానిఫెస్టోను రూపొందించినట్టు ఆయన తెలిపారు.

రూ. 500కే గ్యాస్ సిలిండర్

అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే అందజేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. దీంతోపాటు రూ.2 లక్షల మేర రైతు రుణాలను మాఫీ చేస్తామనీ, అర్హులైన మహిళలకు ప్రతి నెలా రూ.1500 భృతి చెల్లిస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొంది. రూ.10 లక్షల మేర



ప్రమాద బీమా కూడా కల్పిస్తామని తెలిపింది. పాత పింఛన్ విధానాన్ని అమలు చేస్తామని, పాఠశాల విద్యను పూర్తి ఉచితంగా అందించడంతోపాటు, నిరుద్యోగ యువతకు వాళ్ల అర్హత ఆధారంగా నెలకు రూ.1,500 నుంచి రూ.3 వేల చొప్పున రెండేళ్లపాటు నిరుద్యోగ భృతి చెల్లిస్తామని హామీ ఇచ్చింది. మధ్యప్రదేశ్‌లో తొలివిడతగా 144 స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించిన సంగతి తెలిసిందే. మధ్యప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడు, మాజీ సీఎం కమల్‌నాథ్‌ను ఈసారి కూడా ఛింద్వాడా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో దింపాలని పార్టీ నిర్ణయించింది.

తెలంగాణలో అవినీతి ప్రభుత్వాన్ని తరిమి కొట్టండి

- కేంద్ర మంత్రి పీయూష్ గోయల్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

తెలంగాణ ప్రాంతానికి అన్ని విధాలా నష్టం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో ఓడించేందుకు అందరూ సమాయత్తం కావాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ డివిజన్‌లోని సవేరా ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం కమీషన్ ప్రభుత్వమని విమర్శించారు. అన్ని రంగాల్లో నీకు ఎంత, నాకు ఇంత అనే సంప్రదాయంతో నడిపిస్తున్నారని ఆరోపించారు. పేపర్ లీక్‌తో నిరుద్యోగుల భవిష్యత్తు అంధకారంతో పెట్టడం చూస్తున్నామని, ఇప్పటి వరకు ఎన్ని ఉద్యోగాలు కల్పించారో చెప్పాల్సిన అవసరం కేసీఆర్‌కు ఉందన్నారు. కానీ, కేసీఆర్, ఆ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రజలు, విపక్షాలపై దండయాత్రలు చేయడం శోచనీయమన్నారు. అందరి విశ్వాసం, సహకారం, విజయం బీజేపీ సిద్ధాంతమని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏది వచ్చినా తెలంగాణకు నష్టమేనన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, కుంబాల గంగరాజు, అట్లూరు రామకృష్ణ, డాక్టర్ పద్మా వీరపనేని, జూటూరు కీర్తి రెడ్డి, లక్ష్మీనారాయణ, బంగారు ప్రశాంత్, ప్రేమ్ కుమార్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు కనకరాజు, విజయకుమార్, శివకుమార్, కొండపల్లి చంద్రమోహన్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కోదండరామ్‌తో మల్లు రవి భేటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి టీజేఎస్ అధ్యక్షులు కోదండరామ్‌తో మంగళవారం భేటీ అయ్యారు. సోమవారం జరిగిన చర్చల్లో టీజేఎస్ ఆరు స్థానాలు కేటాయించి పొత్తు పెట్టుకోవాలని ప్రతిపాదించగా, టీజేఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేయాలని మల్లు రవి సూచించిన సంగతి తెలిసిందే. ముందుగా నిర్ణయించుకున్న ప్రకారం మంగళవారం మరోసారి భేటీ అయిన వారు తాజా రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ పార్టీకి మద్దతు అంశాలపై చర్చించినట్టు సమాచారం. అనంతరం మల్లు రవి కుత్బుల్లాపూర్ నియోజక వర్గ నాయకులు భూపతిరెడ్డి నర్సారెడ్డి ఇంటికి, అలాగే మేడ్చల్ నియోజక వర్గ నాయకులు హరివర్ధన్ రెడ్డి ఇంటికి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా ఆయన వెంట టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చరణ్ కౌశిక్ ఉన్నారు.





అసత్య వార్తలపై చర్యలు తీసుకోండి

సామాజిక మాధ్యమాలకు కేంద్రం ఆదేశం

- అయితే వాటిని నిర్వచించని ప్రభుత్వం

న్యూఢిల్లీ : అసత్య వార్తలను నిరాకరించాలని, అలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని సామాజిక మాధ్యమాలైన యూట్యూబ్, ఎక్స్, మేటా, డెయిలీహంట్, షేర్‌ఛాట్, టెలిగ్రామ్ సంస్థలను కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. అయితే అసత్య వార్తలు లేదా తప్పుడు సమాచారం అంటే ఏమిటో మాత్రం నిర్వచించలేదు. తప్పుడు వార్తలకు అడ్డుకట్ట వేసేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ ఏడాది ప్రారంభంలో చేపట్టిన చర్యల్లో భాగంగా ఈ ఆదేశాలు జారీ అయ్యాయని విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ 'బిజినెస్ స్టాండర్డ్' పత్రిక తెలిపింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిబంధనల్లో కేంద్రం సవరణలు తీసుకొచ్చిన విషయం తెలిసిందే. తప్పుడు లేదా అసత్య లేదా తప్పుదారి పట్టించే సమాచారాన్ని తొలగించే అధికారం ఈ సవరణ ద్వారా ప్రభుత్వం నియమించిన నిజ నిర్ధారణ కమిటీకి లభిస్తుంది. అయితే ఈ చర్య అణచివేతకు, నిషేధానికి దారితీస్తుందని మీడియా సంస్థలు, ప్రజాస్వామిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అయినప్పటికీ మోడీ ప్రభుత్వం వాటిని బేఖాతరు చేసింది.

నవంబర్‌లో ఐదు రాష్ట్రాల శాసనసభలకు, వచ్చే సంవత్సరం ఏప్రిల్-మేలో లోక్‌సభకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా అడ్డుకునేందుకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార మంత్రిత్వ శాఖ డిజిటల్ వేదికలకు మెమొరాండం పంపిందని బిజినెస్ స్టాండర్డ్ పత్రిక వివరించింది. తాను పంపిన మెమొరాండం మేరకు అసత్య వార్తలు, చట్టవిరుద్ధ సమాచారంపై తీసుకున్న చర్యలను వివరిస్తూ పది రోజులలో నివేదికలు పంపాలని మంత్రిత్వ శాఖ ఆదేశించింది.

యూట్యూబ్ వెబ్‌సైట్‌కు మంత్రిత్వ శాఖ ప్రత్యేకించి ఓ సూచన చేసింది. ధృవీకరించుకోని వార్తకు 'టిక్కర్'ను జోడించాలని చెప్పింది. అసత్య వార్తలను చూపించే ఛానల్స్‌పై చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు వీలుగా ఓ విధానాన్ని రూపొందిస్తానని కూడా ఎలక్ట్రానిక్స్, సమాచార మంత్రిత్వ శాఖ తెలిపింది. మన దేశంలో 46.7 కోట్ల మంది ప్రజలు యూట్యూబ్‌ను చూస్తుంటారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం కూడా ఉంది. సామాజిక మాధ్యమాలకు మార్గదర్శ కాలు జారీ చేయాలని గత వారం జరిగిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ (కమ్యూ నికేషన్, ఐటీ) సమావేశంలో నిర్ణయించారు. తప్పుడు వార్తలకు కళ్లెం వేసేందుకు మరింత బలమైన చట్టం అవసర మని కూడా కమిటీ అభిప్రాయ పడింది. పార్లమెంట్ తదుపరి సమావేశాలలో కమిటీ తన చర్యలను ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

దిగ్గజ ప్రయివేటు బ్యాంక్‌లపై ఆర్‌బీఐ కొరడా

- ఐసీఐసీఐ బ్యాంక్, కొటాక్ మహీంద్రాకు జరిమానా
- నిబంధనల అమల్లో విఫలం
- బ్యాంక్ డైరెక్టర్లకు సులభంగా రుణాలు..!



ముంబయి : ప్రయివేటు రంగంలోని విత్త సంస్థలు నిబంధ నల అమల్లో విఫలమవుతున్నా యి. ఇటీవల పేటియం పేమెంట్ బ్యాంక్‌కు జరిమానా విధించిన రిజర్వ్ బ్యాంక్..తాజాగా ఐసీఐసీఐ బ్యాంక్, కొటాక్ మహీంద్రా బ్యాంక్ లపై కొరడా ఝులిపించింది. ఈ రెండు దిగ్గజ ప్రయివేటు విత్త సంస్థలు రెగ్యులేటరీ నిబంధనలు పాటిం చడంలో విఫలం అయినందుకు మంగళవారం భారీ జరిమానా విధించింది. ఐసీఐసీఐ బ్యాంక్‌కు రూ.12.19 కోట్లు, కొటక్ మహీంద్రా బ్యాంక్‌కు రూ.3.95 కోట్లు చొప్పున జరిమానా వేసింది. "బ్యాంకింగ్ నియంత్రణ చట్టం-1949లోని సెక్షన్ 20, సబ్ సెక్షన్ (1), సెక్షన్ 6లోని సబ్ సెక్షన్ (2), సెక్షన్ 8 ప్రకారం రుణాల అడ్వాన్స్‌లు, ఇతర చట్టబద్ధమైన నిబంధనల అమలులో ఐసీఐసీఐ బ్యాంకు విఫలమైంది. బ్యాంకు డైరెక్టర్లలో ఇద్దరికి గల కంపెనీలకు రుణాలు మంజూరు చేయడంలో నిబంధనలను ఉల్లంఘిం చింది." అని ఆర్‌బిఐ వెల్లడించింది. "బ్యాంకులకు ఔట్ సోర్సింగ్ సర్వీసులు అందిస్తున్న సంస్థల ప్రవర్తనా నియమావళి, మార్గదర్శకాలను కోటక్ మహీంద్రా బ్యాంక్ విస్మరించింది.. తమ సర్వీస్ ప్రొవైడర్ పనితీరుపై వార్షిక సమీక్ష నిర్వహించడంలోనూ కోటక్ మహీంద్రా బ్యాంక్ విఫలమైంది. రాత్రి ఏడు గంటల నుంచి ఉదయం ఏడు గంటల వరకూ కోటక్ మహీంద్రా బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సర్వీసులు అందించడంలో విఫలమైంది." అని ఆర్‌బీఐ తెలిపింది. రెగ్యులేటరీ నిబంధనలు పాటించనందుకు మాత్రమే రెండు బ్యాంకులకు జరిమానా విధించామని పేర్కొంది. ఖాతాదారుల లావాదేవీలకు ఈ జరిమానాలతో సంబంధం లేదని స్పష్టం చేసింది. ఇటీవల పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ కేవైసీ నిబంధనలు ఉల్లంఘించడంతో ఆ సంస్థకు రూ.5.39 కోట్ల జరిమానా విధించిన విషయం తెలిసిందే.

బీఓఎం లాభాల్లో 72 శాతం వృద్ధి



పూణె : ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బీఓఎం) మెరుగైన ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 72 శాతం వృద్ధితో రూ.920 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇదే సమయంలో బ్యాంక్ నిర్వహణ లాభాలు 31 శాతం పెరిగి రూ.1,920 కోట్లుగా నమోదయ్యాయి. వడ్డీయేతర ఆదాయం 33 శాతం ఎగిసి రూ.668 కోట్లకు చేరగా.. నికర వడ్డీ ఆదాయం 3.89 శాతం పెరిగింది. బ్యాంక్ మొత్తం ఆదాయం రూ.5,796 కోట్లుగా చోటు చేసుకుంది. స్థూల నిరర్థక ఆస్తులు 2.19 శాతానికి తగ్గగా.. నికర ఎన్‌పీఏలు 0.23 శాతానికి పరిమితమయ్యాయి.

టీసీఎస్ ఉద్యోగులకు డ్రెస్‌కోడ్..!

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద ఐటి కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) తమ ఉద్యోగులు ధరించే దుస్తుల విషయంలో పలు సూచనలు చేసిందని సమాచారం. వర్క్ ఫ్రం హోం, హైబ్రిడ్ పని విధానాన్ని రద్దు చేసి.. నవంబర్ 1 నుంచి పూర్తిగా ఆఫీసులకు రావాల్సిందేనని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో సిబ్బంది ధరించే దుస్తుల విషయంలో ఆదేశాలు జారీ చేసింది. వేషధారణ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్‌ఆర్ హెడ్ మిలింద్ లక్కడ్ ఉద్యోగులకు మెయిల్స్ చేశారు. పురుషులు తప్పని సరిగా ఫుల్ షర్టులతో టక్ చేసుకోవాలి. మహిళా ఉద్యోగులు బిజినెస్ ఫార్మల్స్, హాఫ్ స్లీవ్ షర్టులు, టర్టిల్‌నెక్, ఖాకీ చొక్కాలు, చినోలు, కుర్తీ, సల్వార్‌లను ధరించాలని సూచించింది.

1000 హార్లే డేవిడ్సన్ ఎక్స్440 విక్రయాల లక్ష్యం

- హీరో మోటో కార్ప్ వెల్లడి

న్యూఢిల్లీ : ప్రస్తుత పండగ సీజన్‌లో 1000 హార్లే డెవిడ్సన్ ఎక్స్440 యూనిట్లను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని హీరో మోటో కార్ప్ తెలిపింది. తమ 100 డీలర్‌షిప్‌లలో ఈ వాహన డెలివరీలను అక్టోబర్ 15 నుంచి ప్రారంభించినట్లు తెలిపింది. డెనిమ్, వివిడ్, ఎస్ లాంటి మూడు వేరియంట్లలో లభించే ఈ మోడల్ ధరలను వరుసగా రూ.2,39,500, రూ.2,59,500, రూ.2,79,500గా నిర్ణయించింది.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు రూ.78,406 కోట్ల ఆదాయం

న్యూఢిల్లీ : ప్రయివేటు రంగంలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికంలో రూ.16,811 కోట్ల నికర లాభాలు ఆర్జించింది. 2022-23 ఇదే సమయంలో రూ.11,162 కోట్ల లాభాలను నమోదు చేసింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌లో విలీనమైన తర్వాత విడుదల తొలి ఆర్థిక ఫలితాలు ఇవే. గడిచిన త్రైమాసికంలో బ్యాంక్ ఆదాయం రూ.78,406 కోట్లకు చేరింది. 2022-23 ఇదే త్రైమాసికంలో రూ.46,181 కోట్ల ఆదాయం చోటు చేసుకుంది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 1.23 శాతం నుంచి 1.34 శాతానికి పెరిగాయి.

ద్విచక్ర ఈవీ రంగంలోకి ఎసర్

హైదరాబాద్ : ప్రముఖ ల్యాప్‌ట్యాప్‌ల తయారీదారు ఎసర్ కొత్తగా ద్విచక్ర విద్యుత్ వాహన రంగంలోకి ప్రవేశించింది. భారత్ మార్కెట్లోకి ఈబైక్‌గో స్టార్టప్‌తో కలిసి ఎంయువిఐ125 4జి ఇ-స్కూటర్‌ను విడుదల చేసింది. దీని ధరను రూ.99,999గా నిర్ణయించింది. త్వరలోనే ప్రీబుకింగ్స్‌ను ప్రారంభించనున్నట్లు ఎసర్ ఐఎన్‌సి గ్లోబల్ స్ట్రాటజిక్ అలయన్స్ వైస్ ప్రెసిడెంట్ జాడె జో తెలిపారు. పట్టణ వాసులకు తమ ఈ వాహనం చాలా సౌలభ్యంగా ఉంటుందని థింక్ ఇబైక్ గో సిఇఒ ఇర్ఫాన్ ఖాన్ పేర్కొన్నారు.

అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే!



జెరూసలేం, గాజా: ఇజ్రాయిల్ గాజాను దిగ్బంధించడం, పైగా గాజా ప్రాంతం నుండి ప్రజలందరినీ బలవంతంగా ఖాళీ చేయించడం అంతర్జాతీయ చట్ట నిబంధనలకు విరుద్ధమని ఐక్యరాజ్య సమితి మంగళవారం పేర్కొంది. ఇదిలావుండగా, అమెరికా అధ్యక్షుడు బైడెన్ బుధవారం ఇజ్రాయిల్‌లో పర్యటించనున్నారు. ఆత్మ రక్షణ కోసం ఇజ్రాయిల్ చర్యలు తీసుకునే హక్కు వుందని స్పష్టం చేసేందుకు ఆయన ఈ పర్యటన జరపనున్నారు. ఇజ్రాయిల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహుతో ఆయన చర్చలు జరుపుతారు. ఆ తర్వాత జోర్డాన్ వెళ్లి అరబ్ నేతలతో చర్చలు జరుపుతారు. గాజాకు మానవతా సాయం వేగంగా అందడంపై చర్చిస్తారు. పాలస్తీనియన్ల ఊచకోతను తక్షణమే ఆపాలని ఇరాన్ మత పెద్ద ఆయతుల్లా అలీ ఖమేని డిమాండ్ చేశారు.

గాజాలో పాలస్తీనియన్లపై జరుపుతున్న నేరాలకు ఇజ్రాయిల్ అధికారులు విచారణను ఎదుర్కొనాలన్నారు. గాజాలో అత్యాచారాలను ఇజ్రాయిల్ ఆపకపోతే మరో షాక్‌వేవ్ రావడానికి సిద్ధంగా వుందని ఇరాన్ గార్డ్స్ కమాండర్లు హెచ్చరించారు. గాజాపై పదాతి దాడులకు ఇజ్రాయిల్ సిద్ధమైనట్లైతే ముందస్తు చర్యలు తీసుకోక తప్పదని ఇరాన్ హెచ్చరించింది. దానిపై ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మాట్లాడుతూ, ఇరాన్, హిజ్బుల్లాలకు హెచ్చరికలు జారీ చేశారు. "ఉత్తర ప్రాంతంలో మమ్మల్ని పరీక్షించవద్దు, గతంలో చేసిన తప్పునే చేయొద్దు, ఈనాడు మీరు చెల్లించే మూల్యం ఇంకా భారీగా వుంటుంది" అని హెచ్చరించారు.

2,800కు పెరిగిన పాలస్తీనా మృతులు..

మొత్తం మరణాలు 4 వేలు

గత రాత్రంతా గాజాపై బాంబుల వర్షం కురిపించినట్లు ఇజ్రాయిల్ రక్షణ బలగాలు (ఐడిఎఫ్) తెలిపాయి. 200కి పైగా హమస్, పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ లక్ష్యాలపై దాడి జరిగిందని స్థానిక మీడియా తెలిపింది. 71మంది చనిపోయారు. పలువురు గాయపడ్డారు. మంగళవారం కూడా ఈ పరిస్థితి కొనసాగింది. దక్షిణ గాజాలో భారీగా దాడులు జరిగాయని పాలస్తీనియన్లు తెలిపారు. రఫా, ఖాన్ యూనిస్ నగరాల్లో ముమ్మరంగా దాడులు జరిగాయని, మృతుల వివరాలు వెంటనే అందలేదని చెప్పారు. తమవద్ద బందీలుగా వున్న 200మందినీ పరిస్థితులు అనుకూలించినప్పుడు విడుదల చేస్తామని హమస్ సోమవారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేసింది. గత వారం రోజుల్లో ఇరువైపులా నాలుగు వేల మందికి పైగా మరణిం చారు. వీరిలో పాలస్తీనా వైపు 2800మంది చనిపోయారు. ఇజ్రాయిల్ దూకుడు చర్యలను పలు దేశా లు, ప్రభుత్వాలు, ఎన్‌జిఒలు, ఐక్యరాజ్య సమితి సంస్థలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. గాజాపై విచక్షణారహిత బాంబు దాడులను తక్షణమే ఆపాలని కోరుతున్నాయి.

గాజాలోకి ప్రవేశించాలన్నా, బయటకు రావాలన్నా మొత్తంగా ఏడు సరిహద్దు క్రాసింగ్‌లు వున్నాయి. 1993లో ఓస్లో ఒప్పందం నేపథ్యంలో ఈ క్రాసింగ్‌లను నిర్మించారు. 2000 నుండి వీటిని ఇజ్రాయిల్ అడపాదడపా మూసేస్తూ వుంది. తాజాగా ఘర్షణలు నెలకొన్న తరుణంలో మొత్తంగా అన్నింటినీ మూసివేసే వుంచింది. అన్నింటినీ తెరిచేది లేదని స్పష్టం చేసింది. రాఫా క్రాసింగ్స్ వద్ద పెద్ద సంఖ్యలో జనాలు వేచివున్నారు. ఎప్పుడు తెరిస్తే అప్పుడు ఈజిప్ట్‌లోకి వెళ్లడానికి సిద్ధంగా వున్నారు. గాజా ప్రజలకు సాయమందించేందుకు ఇజ్రాయిల్ అనుమతిస్తేనే తాము విదేశీయులకు సరిహద్దులు తెరుస్తామని ఈజిప్ట్ షరతు పెట్టింది.

న్యూస్‌క్లిక్‌లో పెట్టుబడులు పెట్టలేదు !

(మొదటిపేజీ తరువాయి)

దెబ్బతీసిందన్నారు. ఈ నేపథ్యంలో ఆ పత్రికకు అందచేసినవి, వారు పట్టించుకోని అంశాలను ఈ లేఖలో వెల్లడించానన్నారు. న్యూస్‌క్లిక్‌లో తాను పెట్టుబడులు పెట్టలేదని ఆయన స్పష్టం చేశారు. అలాగే చైనా నుండి, చైనా కమ్యూనిస్టు పార్టీ నుండి సహా ఏ దేశం లేదా రాజకీయ పార్టీల నుండి తనకెలాంటి నిధులు రాలేదని చెప్పారు. ఆ మేరకు వచ్చిన ఆరోపణలను ఖండించారు. తన కంపెనీని విక్రయించడం ద్వారా వచ్చిన మొత్తాలు, తన వ్యక్తిగత పొదుపు మొత్తాలు, తాను సంపాదించింది తప్ప అదనంగా బయట నుండి వచ్చిన నిధులేవీ లేవన్నారు. ప్రతి ఏటా పన్నులు కూడా సక్రమంగా కడతానని కాబట్టి తన డబ్బుపై సందేహాలు అనవస రమని స్పష్టం చేశారు. చైనా టెలికం కంపెనీలతో తనను ముడిపెట్టడాన్ని ఆయన తీవ్రంగా పరిగణిం చారు. ఎఫ్‌ఐఆర్‌లో అదిచూసి తాను దిగ్భ్రాంతి చెందానన్నారు. పరోక్షంగా లేదా ప్రత్యక్షంగా వాటితో తనకెలాంటి సంబంధం లేదన్నారు. చైనా ప్రభుత్వం లోని, చైనా కమ్యూనిస్టు పార్టీలోని ఏ విభాగంతో ఎలాంటి సంబంధాలు లేవన్నారు. వారి నుండి నిధులు గానీ, ఆదేశాలు గానీ తనకు రాలేదని, వారి కోసం ఎప్పుడూ పనిచేయలేదన్నారు. అక్రమ రీతుల్లో నిధులను పంపించడం గాదనీ, ఏ చట్టాలను అతి క్రమించడం గానీ జరగలేదన్నారు. తన వద్ద వున్న డబ్బును జయప్రదంగా అవసరమైన వారందరికీ విరాళాలుగా ఇవ్వాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. ఆ లక్ష్య సాధనలో తాను ఏ నియమ నిబంధనలనూ అతిక్రమించలేదన్నారు. ప్రపంచంలో దారిద్ర్యాన్ని సమూలంగా శాశ్వతంగా నిర్మూలించేందుకు అంకితమైన ప్రాజెక్టులకు సాయపడాలన్నది తన కీలక లక్ష్యమన్నారు. భారత్ సమగ్రతను దెబ్బతీసేలా ఓపెన్స్ సోర్స్ మ్యాప్ ప్రాజెక్టును రూపొందించారని ఎఫ్‌ఐఆర్‌లో ఆరోపించారని, కానీ భారతదేశ ప్రాదేశిక సమగ్రతకు విఘాతం కలిగించాల్సిన అవసరం కూడా తనకు లేదన్నారు.

క్వాష్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

(మొదటిపేజీ తరువాయి)

వాయిదా వేసింది. చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై మంగళవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేదీలతో కూడిన ధర్మాసనం ఎదుట మంగళవారం వాదనలు ముగిశాయి. ఏపీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే వాదనలు వినిపించారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. "ఈ కేసులో 17ఏ సెక్షన్ వర్తించదు. పాత నేరాలకు సంబంధించి ఈ సెక్షన్ వర్తించదు. 17ఏ సెక్షన్ అధికారిక నిర్ణయాల సిఫారసులకు మాత్ర మే వర్తిస్తుంది. ఈ సెక్షన్ అవినీతిపరులకు రక్షణ ఛత్రం కాకూడదు. ప్రజా ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకునేవాళ్లు ఇబ్బందిపడకూడదనే ఈ చట్టం తీసుకొచ్చారు. ఈ కేసులో ఆరోపణలన్నీ ప్రత్యేక కోర్టు ద్వారా విచారించదగినవే" అని రోహత్గీ వాదించారు. 17ఏ వర్తించదని చంద్రబాబు తరపు న్యాయవాది హరీష్ సాల్వే వాదించారు. చంద్రబాబు తరపు మరో న్యాయవాది సిద్ధార్థ లూథ్రా జోక్యం చేసుకుని మధ్యంతర బెయిల్ కోరారు. దీనికి జస్టిస్ అనిరుద్ధబోస్ జోక్యం చేసుకుని తాము ప్రధాన విషయం విన్నామని, తాము తీర్పునే వెలువరిస్తామని అన్నారు. మధ్యంతర బెయిల్ ఇవ్వలేదు.

ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణ శుక్రవారానికి వాయిదా పడింది. కోర్టు విచారణ జరిగే వరకు అరెస్టు చేయవద్దన్న అభ్యర్థనను పొడిగించాలని చంద్రబాబు తరపు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా కోరారు. దీంతో అప్పటి వరకు అరెస్టు చేయవద్దన్న అభ్యర్థనను అంగీకరించాలని సుప్రీంకోర్టు సూచించింది.

వన్నె తగ్గిన కాగ్

(మొదటిపేజీ తరువాయి)

వంటి ఎన్నో ఉదంతాలపై కాగ్ మన్మోహన్ ప్రభుత్వ వైఖరిని తూర్పార పట్టింది.

'బదిలీ' బహుమతి

అయితే ఇటీవలి కాలంలో కాగ్‌లో ఆ వాడి కన్పించడం లేదు. కాగ్‌ను స్వతంత్ర సంస్థగా పనిచేయించేందుకు కొందరు ఉద్యోగులు ప్రయత్నించగా వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. కొద్ది వారాల క్రితం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రజా ప్రతినిధులకు 12 కాగ్ నివేదికలు అందజేశారు. ఆయా ప్రభుత్వ సంస్థల్లో అవినీతి జరిగిందంటూ వెల్లడించిన ఆడిట్ అధికారులు కొద్ది రోజులకే బదిలీ అయ్యారు.

అవకతవకలు బయటపెడితే...

బదిలీ అయిన అధికారుల్లో దత్తప్రసాద్ సూర్యకాంత్ షిర్‌సాత్ ఒకరు. ఆయుష్మాన్ భారత్-ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పనితీరుపై ఆడిట్ జరిపిన విభాగానికి ఆయన ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించారు. 28 రాష్ట్రాల్లోని 161 జిల్లాల్లో ఉన్న 964 ఆస్పత్రుల రికార్డులను ఆయన తనిఖీ చేశారు. 2.25 లక్షల కేసుల్లో ఆపరేషన్ చేసిన తేదీ కంటే ముందే డిశ్చార్జ్ చేసిన తేదీని నమోదు చేయడాన్ని ఆయన గమనించారు. వీటిలో 1.79 లక్షల కేసులు ఒక్క మహారాష్ట్రలోనే వెలుగు చూశాయి. ఆ రాష్ట్రంలో రూ.300 కోట్లకు పైగా దుర్వినియోగం జరిగింది.

ఈ వ్యవహారాన్ని ఓ వెబ్ పోర్టల్ బయటపెట్టింది. చనిపోయిన వారి పేరిట కూడా లక్షలాది క్లయిములు వచ్చాయని తెలిపింది. లక్షన్నరకు పైగా నకిలీ లబ్దిదారులు నమోదయ్యారని తనిఖీల్లో కూడా తేలింది. జాతీయ రహదారి ప్రాజెక్టులపై ఆడిట్ చేసిన అతూర్వా సిన్హాకు కూడా బదిలీ బహుమతి లభించింది. ద్వారక ఎక్స్‌ప్రెస్ వే ప్రాజెక్టులో వ్యయాన్ని ఎక్కువ చేసి చూపారని తనిఖీలో తేలింది. ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ కిలోమీటరుకు రూ.18 కోట్లకు అనుమతి ఇవ్వగా దానిని పెంచి రూ.250 ఖర్చయిందని చూపారు. ఈ అంశాలను లేవనెత్తేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నించాయి కానీ ప్రభుత్వం తన వైఫల్యాలను అంగీకరించలేదు. ప్రభుత్వాన్ని దోషిగా నిలిపేందుకు మీడియా కూడా ఆసక్తి చూపలేదు.

ఆ బాధ్యత పార్లమెంటుదే : సుప్రీం

(మొదటిపేజీ తరువాయి)

న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ అభిప్రాయపడ్డారు. వివాహ బంధంలోకి ప్రవేశించేందుకు లైంగికత ప్రాతిపదికగా ఒక జంటకు గల హక్కును నియంత్రించలేమని ఇరువురు న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. లైంగికత ప్రాతిపదికన వివక్ష చూపడమనేది రాజ్యాంగంలోని 15వ అధికరణను ఉల్లంఘించడమే అవుతుందని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు. కాగా, మిగిలిన ముగ్గురు న్యాయమూర్తులు ఎస్.ఆర్.భట్, హిమా కోహ్లి, పి.ఎస్.నరసింహలు ఈ పాయింట్‌తో విభేదించారు. క్రమబద్ధీకరణ యంత్రాంగాన్ని రూపొందించాల్సిన బాధ్యత పార్లమెంట్‌దని, న్యాయస్థానానిది కాదని స్పష్టం చేశారు. అయితే1954నాటి ప్రత్యేక వివాహ చట్టం రాజ్యాంగ విరుద్ధమైనది కాదని ఐదుగురు న్యాయమూర్తులు అంగీకరించారు.

స్వలింగ వివాహాలను మినహాయించ నక్కరలేదని పేర్కొన్నారు. అయి తే, స్వలింగ వివాహాలను ఆ చట్ట పరిధిలోకి తీసుకు రావడానికి ప్రత్యేక వివాహ చట్టాన్ని సవరించాల న్నది సూచించదగ్గ అంశం కాదని స్పష్టం చేశారు.

సహకరించండి: రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి విజ్ఞప్తి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

శాసనసభ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయపార్టీలు సహకరించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ విజ్ఞప్తి చేశారు. పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయపార్టీలు సోషల్ మీడియా సహా ఏ రూపంలో సాక్ష్యాలతో ఫిర్యాదు చేసినా, సానుకూలంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా న్యాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మంగళవారంనాడిక్కడి ఎన్నికల కార్యాలయంలో రాజకీయపార్టీల ప్రతినిధులతో ఆయన భేటీ అయ్యారు. సీపీఎం ప్రతినిధులుగా ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నర్సింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు జే బాబురావు హాజరయ్యారు. సీపీఐ, బీజేపీ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీఎస్పీ, ఆప్ సహా గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. సీఈసీ అదనపు ఈసీఓ లోకేష్‌కుమార్, జాయింట్ సీఈఓ సర్ఫరాజ్ అహ్మద్, డిప్యూటీ సిఈఓ సత్యవాణి రాజకీయపార్టీల ప్రశ్నలకు సమాధానం చెప్పే ప్రయత్నం చేశారు. అక్టోబర్ 30 వరకు కొత్త ఓటర్ల నమోదు కొనసాగుతుందనీ, ఈ ఏడాది జనవరి 5 నుంచి ఇప్పటి వరకు 27.5 లక్షల ఓటరు కార్డులు ముద్రించి ఓటర్లకు అందించామని అధికారులు తెలిపారు. ఈ-ఎపిక్ కార్డులను ఓటర్ల సేవా పోర్టల్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా రాజకీయపార్టీలు అనుసరించాల్సిన విధివిధానాలు, నిబంధనలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, స్టార్ క్యాంపెయినర్లు, మ్యానిఫెస్టోలు, నామినేషన్లు, అఫిడవిట్లు, ప్రకటనల ముందస్తు ధృవీకరణ నియమ నిబంధనలు, సోషల్ మీడియా వినియోగం వంటి పలు అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా సీపీఎం ప్రతినిధులు పలు అంశాలను ఎన్నికల కమిషన్ ఎదుట ప్రస్తావించారు. రానున్న ఎన్నికల్లో డబ్బు, మద్యం పంపిణీ లేకుండా చేయాలని విజ్ఞప్తి చేశారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఓటర్లే డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేయడం చూసామనీ, అలాటి చర్యల్ని ఎలా నియంత్రిస్తారని ప్రశ్నించారు. ఎన్నికల రోజు తమ ఓటు ఏ పోలింగ్ బూత్‌లో ఉందో తెలుసుకోవడం ఓటర్లకు ఇబ్బందిగా మారుతున్నదనీ, పోలింగ్‌కు ముందే ఎన్నికల సిబ్బంది ఓటర్ స్లిప్పుల్ని అందచేస్తే బాగుంటుందని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ ఏజెంట్లపై ఎఫ్‌ఐఆర్‌లు ఉంటే అనుమతించట్లేదనీ, ఇది సరైంది కాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే అలాంటి నిబంధనలు ఏవీ ఎన్నికల కమిషన్ విధించలేదని అధికారులు తెలిపారు. పోలింగ్‌కు ముందురోజు లోపు ఇంటింటికీ పోల్ స్లిప్పులు పంచుతారని చెప్పారు. ఎస్‌ఎమ్‌ఎస్ రూపంలో ఓటర్లకు పోలింగ్ కేంద్రం వివరాలు పంపితే బాగుంటుందని బీజేపీ ప్రతినిధులు సూచించారు. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిస్తామని అధికారులు అన్నారు. నామినేషన్ల సమయం నుంచే అభ్యర్థుల ఎన్నికల ఖర్చును లెక్కిస్తామనీ, అంతకు ముందు పెట్టే ఖర్చును పార్టీల ఖర్చుగా పరిగణిస్తామని వివరణ ఇచ్చారు. బోగస్ ఓట్లపై ఇప్పుడేం చేయలేమనీ, అలాంటి వివరాలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఎన్నికల ఫిర్యాదులను సీ-విజిట్ వెబ్‌సైట్ ద్వారా, 1050 ఫోన్ నెంబర్ ద్వారా చేయవచ్చని తెలిపారు.

71 కోట్లు స్వాధీనం

అక్టోబర్ 9 నుంచి 17వ తేదీ వరకు మొత్తం రూ.71 కోట్ల 55 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎన్నికల సంఘం తెలిపింది. అలాగే 52.091 లీటర్ల మద్యం, 1,280 కిలోల నల్లబెల్లం స్వాధీనం చేసుకున్నారు. 560 కిలోల గంజాయి, రూ.40.08 కోట్ల విలువైన బంగారం, వెండి, వజ్రాలు స్వాధీనం చేసుకున్నారు.

గాజాలో మానవతా సంక్షోభం



గాజాను ఇజ్రాయిల్ దిగ్బంధించటంతో నేటితో నీరు, విద్యుచ్ఛక్తి అడుగంటుతాయని ఐక్యరాజ్య సమితి అధికారులు హెచ్చరించారు. గత 16 ఏండ్లుగా గాజాను ఇజ్రాయిల్ దిగ్బంధిస్తూనే ఉంది. 23 లక్షల మంది నివసిస్తున్న ఆ చిన్న ప్రాంతంలో జనాభా సాంద్రత చాలా ఎక్కువ. వీరిలో సగంమంది 18 ఏండ్ల లోపువారే. మానవ హననమే లక్ష్యంగా ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధానికి అమెరికా నాయకత్వంలోని నాటో తదితర సామ్రాజ్యవాద దేశాలు మద్దతిస్తున్నాయి. విద్యుచ్ఛక్తి, నీటికే కాక.. అన్నింటికీ సంక్షోభం ఉందని దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్‌లో ఇయాద్ అబు ముత్లక్ రాయిటర్స్‌కు చెప్పారు. నగరంలోని నాలుగు బేకరీల్లో బ్రెడ్ దొరకలేదని ఆయన అన్నాడు. గాజా నగర ప్రాంతంలో నివసిస్తున్న 11లక్షల మంది పాలస్తీనా వాసులను తక్షణమే తమ ఆవాసాలను విడిచి వెళ్ళాలని ఇజ్రాయిల్ ఆదేశాలను జారీ చేసిన నేపథ్యంలో గాజా దక్షిణ ప్రాంతానికి ప్రజలు వేలాదిగా పారిపోతున్నారు.

అమెరికా దాని మిత్ర దేశాల మద్దతుతో ఇజ్రాయిల్ చేస్తున్న మానవ హననానికి వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. ఇప్పటికే గాజాలోని సగం జనాభా తమతమ ఆవాసాలను విడిచి పారిపోయారు. ఇజ్రాయిలీ బాంబు దాడుల్లో 2800మంది చనిపో యారు. 10000మంది గాయపడ్డారు. గాజా నగ రాన్ని వీడిన వారిలో దాదాపు 6లక్షల మంది మధ్య, దక్షిణ ప్రాంతాలకు చేరుకున్నారు. ఉత్తర గాజాలోని 350 బెడ్స్ గల 23 హాస్పిటల్స్‌ను ప్రజలు వదిలి రావలసి వచ్చింది. యుద్ధానికి ముందు గాజా గత 16 సంవత్సరాల నుంచి ఇజ్రాయిలీ దిగ్బంధంలో ఉంది. గాజా ప్రజల్లో 60శాతం అంతర్జాతీయ ఆహార సహాయంతో బ్రతుకుతున్నారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు వ్యతిరేకంగా ఇజ్రాయిలీ సైన్యం నిరంతరాయంగా గాజా హాస్పిటల్స్ పైన బాంబుల వర్షం కురిపిస్తోంది. గాజా ఆరోగ్య సిబ్బందిని హత్యలు చేస్తోంది. ఇప్పటివరకు 111 ఆరోగ్య కేంద్రాలు దాడులకు గురయ్యాయి. 60అంబులెన్స్ లు ధ్వంసం అయ్యాయి. 12మంది ఆరోగ్య సంరక్షక సింబంధి హతులయ్యారు.

అమెరికా దాని మిత్ర దేశాలు పైకి ఎన్ని కబుర్లు చెప్పినప్పటికీ ఇజ్రాయిల్ చేస్తున్న నరమేధానికి ఆచరణలో సంపూర్ణ మద్దతునిస్తున్నాయి. పాలస్తీనా ప్రజలు నివసిస్తున్న ప్రాంతంలో వారి రాజ్యాన్ని ఏర్పాటు చేయటమనే వారి కనీస హక్కును అంతర్జాతీయ సమాజం గుర్తించటమే కాదు వారి రాజ్యాన్ని సృష్టించనంత కాలం పాలస్తీనా కాష్టం ఆరదు.

జరుగుతున్న యుద్ధాలకు అమెరికా మద్దతు : ఆర్థిక కార్యదర్శి



అమెరికా ప్రయోజనాలను విదేశాలలో కాపాడు కునే కార్యక్రమంలో భాగంగా పాలస్తీనా-ఇజ్రాయిల్, ఉక్రెయిన్‌లలో చెలరేగుతున్న యుద్ధాలకు మద్దతు ఇవ్వగలిగిన ఆర్థిక సామర్థ్యం తమకుందని అమెరికా ఆర్థిక కార్యదర్శి జానెట్ యెల్లెన్ చెప్పారు. ఇజ్రాయిల్ సైనిక అవసరాలను తీర్చి మద్దతునివ్వటం, రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్‌కు అన్నిరకాల సహాయ సహ కారాలను అమెరికా అందించగలదని ఆమె బ్రిటీష్ స్కై న్యూస్ కి ఇచ్చిన ఇంటర్యూలో పేర్కొంది. లక్జెం బర్గ్‌లో యూరో గ్రూపు ఫైనాన్స్ మినిస్టర్ల సమావేశం జరగటానికి ముందు ఈ ఇంటర్వ్యూ జరిగింది. విదేశాలలోని మిత్రులకు సహాయం చేయగల ఆర్థిక స్థితి అమెరికాకు ఉంది. అయితే మధ్యప్రాచ్యం లో జరుగుతున్న యుద్ధం విస్తృతమైతే ఇప్పటికే అస్థిరమైన ప్రపంచ చమురు, గ్యాస్ మార్కెట్ వల్ల గత సంవత్సర కాలంగా అనేక పశ్చిమ దేశాలలో ఏర్పడిన జీవన వ్యయ సంక్షోభం మరింతగా తీవ్రతరం అవుతుందని ఆమె అన్నారు. విదేశాలకు అమెరికా సహాయం అందాలంటే రిపబ్లికన్లు ప్రతినిధుల సభకు స్పీకర్‌ను నియమించేందుకు ప్రయత్నించాలని కూడా చెప్పారు.

ఈ నెల మొదట్లో అమెరికా ప్రతినిధుల సభకు స్పీకర్ గావున్న క్యాలిఫోర్నియా రిపబ్లికన్ కెవిన్ మెకార్థీ ని పదవి నుంచి తొలగించారు. డెమోక్రాటిక్ పార్టీకి చెందిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో రిపబ్లికన్ పార్టీకి చెందిన ప్రతినిధుల సభ స్పీకర్ మెకార్థీ కుమ్మక్కై, ఉక్రెయిన్‌కు అతి వ్యయంతో కూడిన సహాయాన్ని కొనసాగించేందుకు తోడ్పడ్డాడని రిపబ్లికన్ పార్టీకే చెందిన ఫ్లోరిడా ప్రతినిధి మట్ గెయిట్జ్ ప్రతిపాదిం చిన అవిశ్వాస ఓటుతో మెకార్థీ పదవీచ్యుతుడయ్యారు. దాంతో అమెరికా రాజధాని వాసింగ్టన్ డీసీలో చట్టపరమైన ప్రతిష్టంభన ఏర్పడింది.

బీఫామ్ అందుకున్న మంత్రి సబితమ్మ



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మంగళవారం సీఎం కేసీఆర్ చేతుల బీఫామ్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియామకపు పత్రాన్ని అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మూడో సారి సీఎంగా కేసీఆర్ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.

రాక్‌టౌన్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎర్ర వినోద్ రెడ్డి



నవతెలంగాణ - నాగోల్

నాగోల్ డివిజన్ పరిధిలోని రాక్ టౌన్ కాలనీ సంక్షేమ సంఘం మంగళవారం నూతన కమిటీని ఎన్నుకుంది. ఈ ఎన్నికల లో 131 ఓట్ల మెజారిటీతో ఎర్ర వినోద్ రెడ్డిని అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షులుగా టీ మణిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్. జైపాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా సూర్య నారాయణ, కోశాధికారిగా నాగరాజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వినోద్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాక్ టౌన్ కాలనీని ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. అనంతరం ఎన్నికలలో పాల్గొన్న సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

బీఆర్ఎస్‌కే ఉంది.. ఓటు అడిగే హక్కు



- విభజించు పాలించు విధానమే బీజేపీది
- కండ్లుండి అభివృద్ధిని చూడలేని రాజ్ నాథ్ సింగ్
- మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

తెలంగాణ రాష్ట్రంలో ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డికి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ ఆధ్వర్యంలో ఆర్కేపురం డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మంగళవారం గ్రీన్ హిల్స్ కాలనీ పార్టీ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి మాట్లాడుతూ బీజేపీ పార్టీ విద్వేషాలను సృష్టించి.. కులాల వారీగా విభజించి ఓట్లు దండుకోవాలని చూస్తుందని ఆరోపించారు. బీజేపీ పార్టీ విధానమే విభజించు పాలించు విధానం అని అన్నారు. బీజేపీ చేసే నీతిమాలిన రాజకీయాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కళ్లు ఉండి అభివృద్ధిని చూడలేకపోయాడని విమర్శించారు.

5000 డబుల్ ఇండ్లు పంపిణీ..

మహేశ్వరం నియోజకవర్గంలో దాదాపుగా 5000 డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. ఆర్కే పురం, సరూర్నగర్ రెండు డివిజన్లలో కలిపి 1500 వరకు అందజేయడం జరిగిందన్నారు. కేంద్రం నయా పైసా సహాయం చేయకున్నా సీఎం దృఢ సంకల్పంతో మూడేళ్లలోనే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేశారని కొనియాడారు. ముఖ్యమంత్రి ప్రకటించిన మేనిఫెస్టోతో ఆయా పార్టీలు అయోమయానికి గురవుతున్నాయన్నారు. ఈ సమావేశంలో శ్రీధర్, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నియోజకవర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, ఉద్యమకారుల కన్వీనర్ న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, దుబ్బాక శేఖర్, సాజిద్, కొండ్రు శ్రీనివాస్, కంచర్ల శేఖర్, యుగంధర్ శర్మ, జగన్, జాహీద్, రమేష్, పెంబర్తి శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, వెంకటేష్ గౌడ్, రమేష్ గుప్త, మురిశెట్టి శ్రీనివాస్, పొద్దుటూరు శ్రీనివాస్ గుప్తా, పుష్పలత రెడ్డి, మీనా నగేష్, మారం సుజాత రెడ్డి, మాధవి, అనురాధ శర్మ, స్వప్న రెడ్డి పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి పెట్టాలి

- చెరువుల వద్ద 24గంటలపాటు సెక్యూరిటీ ఉంచాలి
- చెరువులను సందర్శించిన కమిషనర్ రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగర వ్యాప్తంగా చెరువుల సుందరీకరణ పనులను వివిధ శాఖల సమన్వయంతో చేపడుతున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. మంగళవారం ఎల్బీనగర్ జోన్ కాప్రా సర్కిల్‌లోని కాప్రా చెరువును కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెరువుల అభివృద్ధి, పరిరక్షణకు జీహెచ్ఎంసీ, ఇరిగేషన్, లేక్స్, టౌన్ ప్లానింగ్, యూ.బీ.డీ, శానిటేషన్ విభాగాలు సంయుక్తంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. కాప్రా చెరువును స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు అభివృద్ధిపరచడం, అక్రమంగా చేపలు పట్టడం, లిక్కర్ సేవించడం, వంటి అసాంఘిక కార్యక్రమాలు అరికట్టడానికి చెరువుల వద్ద 24 గంటలు సెక్యూరిటీ, లేక్ ప్రొటెక్షన్ గ్రూపులను నియమించామన్నారు. చెరువుల సుందరీకరణలో భాగంగా వాకింగ్ ట్రాక్ ఫెన్సింగ్, అర్బన్ బయోడైవర్సిటీ ద్వారా ప్లాంటేషన్ డ్రైవ్‌ను చేపట్టామన్నారు. సీసీ కెమెరాలు, పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. స్ట్రాటజిక్ నాలా డెవలప్మెంట్ ప్రోగ్రాం పనులను చెరువులకు అనుసంధానం చేస్తున్నామన్నారు. కాప్రా చెరువును నాలుగు సెగ్మెంట్లుగా విభజించి వేగవంతంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. శానిటేషన్ ద్వారా చెరువులో క్లీనింగ్ చేయడం జరిగిందన్నారు. సీ అండ్ డీ వేస్ట్ మెటీరియల్‌ను పూర్తిగా క్లీనింగ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ పంకజ, డీ.సీ ముకుంద్, ఇరిగేషన్ ఈఈ నారాయణ, జీ. ఈ లేక్స్ సురేష్, టౌన్ ప్లానింగ్ సిటీ ప్లానర్ ప్రసాద్ పాల్గొన్నారు.

19న అక్షయ ట్రస్ట్ అన్నప్రసాదశాల ప్రారంభం

నవతెలంగాణ - చైతన్యపురి

ఈ నెల 19న అక్షయ ట్రస్ట్ అన్న ప్రసాదశాలను ప్రారంభించనున్నట్లు అష్టలక్ష్మి దేవాలయ కమిటీ మంగళ వారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి చేతుల మీదుగా ఆర్కే పురంలోని అష్టలక్ష్మి దేవాలయం అక్షయ ట్రస్ట్ అన్నప్రసాదశాల మొదటి అంతస్తును ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

వేంకటేశ్వర స్వామి
బ్రహ్మోత్సవాలలో తిరువీధి ఉత్సవం



నవతెలంగాణ - వనస్థలిపురం

వనస్థలిపురంలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు 3వ రోజు అంగ రంగ వైభవంగా జరిగాయి. వేద పండితుల పర్య వేక్షణలో మంగళ వారం ఉదయం 5 గంటలకు మంగళ వాయి ద్యాలు, సుప్రభాత సేవ, తిరువారాధన, సహస్ర నామార్చన, స్వర్ణ పుష్పార్చన ఉత్సవమూర్తులకు అభిషేకం, మన్యసూక్త హోమం, సింహ వాహనంపై తిరు వీధి ఉత్సవం, శ్రీవారి కల్యాణ మహోత్సవం, మధ్యాహ్నం అన్నదాన కార్య క్రమం, సాయంత్రం తిరువీధి ఉత్సవం, యాగశాల నందు మూల మంత్ర హోమములు, రాత్రి 9:30 గంటలకు పవళింపు సేవ తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కే. లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి పి.సత్యనారాయణ, కో- చైర్మన్ కేఎల్ గణపతి, వైస్ చైర్మన్లు జగదీష్ కుమార్, పాపారావు, కే.సత్తయ్య కోశాధికారి కే. శ్రీధర్, సం యుక్త కార్యదర్శి పి. శ్యామల, సహాయ కోశాధికారి కే. రామలక్ష్మి, సాంబశివరావు, సునీల్ కుమార్ గౌడ్, వెంకటేశ్వరరావు, రమేష్ బాబు, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్‌ను సందర్శించిన యూఎస్ఏఐడీ బృందాలు



నవతెలంగాణ - సిటీబ్యూరో

పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్‌ను యూఎస్ఏఐడీ బృందాలు మంగళవారం సందర్శించాయి. డిప్యూటీ అసిస్టెంట్ నిధి బౌరి, గ్లోబల్ హెల్త్ అడ్మినిస్ట్రేటర్, యూఎస్ఏఐడీ, యూఎస్ఏ, మిచెల్ లాంగ్-అల్లి, డైరెక్టర్ ఆఫ్ హెల్త్, యూఎస్ఏఐడీ, ఇండియా, విజయ్ పాల్‌రాజ్, సీనియర్ హెల్త్ సిస్టమ్‌ను బలోపేతం చేసే సలహాదారు, ఉసేద్, ఇనిడా, భవిన్ వదేరా, ఇన్ఫెక్షన్ డిసీజెస్ అడ్వైజర్, ఉసేద్, ఇండియా, స్వాతి కపూర్ కమ్యూనికేషన్, నాలెడ్జ్ స్పెషలిస్ట్, యూఎస్ఏఐడీ, ఇండియా బృందాలు నిమ్స్‌ను సందర్శించాయి. ఈ సందర్భంగా యూఎస్ఏఐడీ రైస్ ప్రాజెక్టు ద్వారా సులభతరం చేసిన అద్భుతమైన పురోగతిని ప్రత్యక్షంగా చూసేందుకు యూఎస్ఏఐడీకి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందించడమే ఈ సందర్శన లక్ష్యం. రాష్ట్రంలో నిమ్స్ నేతృత్వంలోని ప్రస్తుత హబ్, స్పోక్ నెట్‌వర్క్ ఐసీఎంఆర్ యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ సర్వైలెన్స్ నెట్‌వర్క్‌లో ఎలా కలిసిపోతుంది, దాని కీలకమైనది. యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ కంటైన్‌మెంట్‌ను రూపొందించడంలో పాత్ర లాంటి వివరాలను తెలుసుకున్నారు. యూఎస్ఏఐడీ రైస్ ద్వారా హై ఫిడిలిటీ సిమ్యులేషన్ స్కిల్ ల్యాబ్‌ను నిమ్స్‌కు విరాళంగా అందించారు. ఇందులో అత్యంత అధునాతన సిమ్ మ్యాన్ 3తో దాదాపు రూ.5 కోట్ల ఖర్చుతో దాదాపు 60 మనికిన్‌లు ఉన్నాయి. క్రిటికల్ కేర్, ఇన్వాసివ్ ట్రీట్‌మెంట్స్ అండ్ ప్రొసీజర్స్, ఇంట్యూబేషన్, మెటర్నల్ అండ్ పీడియాట్రిక్ అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్ మొదలైన వాటిని నిర్వహించడంలో నిజ సమయ అనుభవం ఉన్న ఫ్యాకల్టీ, మెడికల్ స్టూడెంట్స్‌కి శిక్షణ ఇవ్వడానికి ఇది ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమంలో నిమ్స్ డీన్, మెడికల్ సూపరింటెండెంట్, సీనియర్ ఫ్యాకల్టీ పాల్గొన్నారు. యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ ప్రోగ్రామ్ కింద వివిధ కార్యకలాపాలపై డైరెక్టర్ నిమ్స్, క్లినికల్ స్పెషలిస్టులు వివిధ ప్రదర్శనలు అందించారు.

బండ్లగూడ డిపో వద్ద ఆర్టీసీ ఉద్యోగుల ఆందోళన



నవతెలంగాణ - నాగోల్

ఆర్టీసీ మహిళా కండక్టర్ గంజి శ్రీవిద్య కుటుంబ సభ్యులకు తగిన న్యాయం చేయాలంటూ బండ్లగూడ డిపో ఎదుట ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మల్ రెడ్డి రాంరెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, సంకేపల్లి సుధీర్ రెడ్డి, దర్పల్లి రాజ శేఖర్ రెడ్డిలు ఆర్టీసీ కార్మికులతో కలిసి మంగళవారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ మన్సూరాబాద్‌లోని డీపీ నగర్‌కు చెందిన శ్రీవిద్య..బండ్లగూడ డిపోలో 12 సంవత్సరాల నుంచి ఆర్టీసీ కండక్టర్‌గా పని చేస్తుందన్నారు. ఈ నెల 12న ఆమె సస్పెన్షన్‌కు గురైందన్నారు. దీంతో తీవ్ర మనోవేదనకు గురైనట్టు శ్రీవిద్య కుటుంబ సభ్యులు చెప్పారన్నారు. ఈ క్రమంలోనే బీపీ మాత్రలు ఎక్కువ మోతాదులో తీసుకుని శ్రీవిద్య(48) ఆత్మహత్యకు పాల్పడిందని వెల్లడించారు. కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం కామినేని ఆస్పత్రికి తరలించారు.. చికిత్స పొందుతూ శ్రీ విద్య మృతి చెందిందని వివరించారు. శ్రీవిద్య ఆత్మహత్యకు అధికారుల ఒత్తిడి కారణమని స్పష్టంగా తెలుస్తుందన్నారు. అధికారులతో మాట్లాడి శ్రీవిద్య కుటుంబ సభ్యులకు తక్షణ ఆర్థిక సహాయంగా రూ.20వేలు ఇప్పించినట్లు తెలిపారు. ఆమె కుటుంబంలో ఒకరికి గవర్నమెంట్ ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఆమెను ఒత్తిడికి గురిచేసిన అధికారులను తక్షణమే విధుల నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగులను టార్గెట్‌లు, కలెక్షన్ల పేరుతో ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. పండుగ సమయాలలో ఓవర్ డ్యూటీలు వేయడం తగదన్నారు. మహిళా కండక్టర్లకు నైట్ డ్యూటీలు వేయడం హేయమైన చర్య అని అన్నారు. ఈ ఆందోళనలో కాంగ్రెస్ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, మంజుల రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, రమేష్ నాయక్, జైపాల్ రెడ్డి, మతిన్ షరీఫ్, ఢిల్లీ మాధవ రెడ్డి, జైహింద్, దీప్లా నాయక్, నారాయణ, యాదయ్య, తోకటి కిరణ్, అరుణ్, రాము యాదవ్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుధీర్ రెడ్డిపై ఈసీకి ఫిర్యాదు చేస్తాం

- బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి



నవతెలంగాణ - హయత్ నగర్

విద్యార్థుల తల్లీదండ్రులకు ఫోన్లు చేసి ట్యూషన్ ఫీజులో 30 శాతం రాయితీ కల్పిస్తామని హామీలు ఇస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్ రెడ్డిపై ఈసీకి ఫిర్యాదు చేస్తామని అర్బన్ బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి హెచ్చరించారు. మంగళవారం మన్సూరాబాద్‌లో ఉన్న బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే నయవంచన పులి మాదిరి కుల సంఘాల వారిని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత కూడా సుధీర్ రెడ్డి పనికిమాలిన ప్రలోభాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నారాయణ, శ్రీ చైతన్య కాలేజీ యాజమాన్యాలకు ఫోన్ చేసి..విద్యార్థుల తల్లీదండ్రుల ఫోన్ నంబర్లు తీసుకొని వారికి ఫోన్ చేసి, ట్యూషన్ ఫీజులో 30 శాతం తగ్గిస్తామని ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇన్నేండ్ల నుండి గుర్తుకురాని విద్యార్థుల తల్లీదండ్రులు ఎన్నికల వేళా తెరపైకి తీసుకువస్తున్నారని మండిపడ్డారు. దీనిపై ఈఆర్‌ఓకి పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించు కోవడం లేదన్నారు. ఇలాంటి ప్రలోభాల చర్యలకు వత్తాసు పలుకుతున్న అధికారులపై చర్యలు తీసుకోకపోతే ఈసీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త కృష్ణం నాయుడు ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహా రెడ్డి సమక్షంలో పెద్దఎత్తున యువకులు, స్థానికులు బీజేపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు రామేశ్వర్, యంజాల జగన్, కవిత రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రవి నాయుడు, ముత్యంరెడ్డి లు పాల్గొన్నారు.

పేద ఆర్య వైశ్యులకు
అండగా అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్



నవతెలంగాణ - నాగోల్

పేద ఆర్య వైశ్యులకు అండగా అం తర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ఉందని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఐవీఎఫ్ జాతీయ ప్రధాన కార్య దర్శి ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివి జన్ పరిధిలోని ఆర్యవైశ్య పేద కుటుంబానికి చెందిన ఆటో డ్రైవర్ శేఖర్ మంగళ వారం ఉదయం హైదరాబాద్‌లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త నివాసంలో ఆయనను కలిశారు. తర్వాత తన ఆర్థిక పరిస్థితులను శ్రీనివాస్ గుప్తకు వివరించారు. స్పం దించిన శ్రీనివాస్ గుప్త ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఇంటర్నే షనల్ వైశ్య ఫెడరేషన్ నాగోల్ డివిజన్ యూత్ ప్రెసిడెంట్ గోరంట్ల నవీన్ పాల్గొన్నారు.

ఎల్బీనగర్‌లో పోటీ చేస్తాం : కృష్ణ ప్రసాద్



నవతెలంగాణ - హయత్ నగర్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గంలో టీడీపీ నుంచి పోటీ చేస్తామని ఎల్బీనగర్ టీడీపీ ఇంచార్జి ఎస్ వీ కృష్ణ ప్రసాద్ అన్నారు. హయత్ నగర్ డివిజన్‌లో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సింగి రెడ్డి మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం టీడీపీ జెండా ఎగురవేశారు. తర్వాత బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ అంటేనే బీసీలకు మంచి పట్టువున్న ప్రాంతం అని, ఆంధ్రా సెటిలర్స్ ఎక్కువగా ఇక్కడే ఉంటారని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలలో ప్రతి టీడీపీ కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎల్బీనగర్‌లో టీడీపీ జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్ గాంధీ, సురేష్ నాయుడు, డివిజన్ అధ్యక్షుడు మరాఠీ భిక్షపతి, టీ ఎస్ పీ నాయకులు కాటపాక ప్రవీణ్, మల్లేష్ యాదవ్, సునీల్ బాబు, వెలగ చంద్రశేఖర్, గద్దె విజయ్, గిరి యాదవ్, ప్రసాద్ బాబాయ్, రవి, మెల్లం శ్రీనివాస్, జేనిగే మహేందర్, సుధాకర్ గౌడ్, కృష్ణ చౌదరి, కుమార్ యాదవ్ ఈశ్వర్ గౌడ్, కరణ్ చౌదరి, శివ నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాఘవేంద్ర నగర్ కాలనీ అధ్యక్షుడిగా ఆంజనేయులు



నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 23వ డివిజన్ రాఘవేంద్ర నగర్ కాలనీ నూతన అధ్యక్షుడిగా కామల్ల ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాలనీ వాసులు మంగళవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి..నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కామళ్ల ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ చారి, ఏ.రవికుమార్, ప్రధాన కార్యదర్శి టి.ప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా జాన్ రెడ్డి, కోశాధికారిగా జవహర్, గౌరవ అధ్యక్షులుగా కర్రే కృష్ణ, సలహా దారులుగా శ్రీధర్, కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి, ఇంకా కొందరిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ కాలనీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రాములు, సుధాకర్ రెడ్డి, రవి కుమార్, భారత్, కాలనీ యూత్ వింగ్ నాయకులు సాయి నిఖిల్, సన్నీ, రాజేష్, సూర్య ప్రకాష్, సాయి కార్తీక్, అనుదీప్ రెడ్డి, రఘు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్



నవతెలంగాణ - సంతోష్ నగర్

ఎన్నికల సమయంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని డబుల్ పురా ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు రౌడీ షీటర్లను హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏసీపీ శ్యాంసుందర్ ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు మంగళవారం ఇన్‌స్పెక్టర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించవద్దని సూచించారు. లేకుంటే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి రౌడీషీటర్ నెలకు రెండు పోలీస్ స్టేషన్లలో హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లకు ఏసీపీ కౌన్సెలింగ్

స్థానికంగా నివసించే పలువురు రౌడీ షీటర్లకు సంతోష్ నగర్, సీఐ పి.శివచంద్ర, డీఐ. బి. జగన్ రెడ్డి, ఎస్ఐ వెంకటేష్, ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్ సీఐ మల్లేష్ సిబ్బందితో కలిసి మంగళవారం సంతోష్ నగర్ ఏసీపీ మహమ్మద్ గౌస్ కౌన్సెలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల, దసరా పండుగ సందర్భంగా వివిధ నేరాలలో రౌడీ షీటర్లగా ఉన్న వారు ఎలాంటి నేరాలకు పాల్పడవద్దని సూచించారు. లా అండ్ ఆర్డర్‌కు అంతరాయం ఏర్పడే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై పీడీ యాక్ట్‌లు నమోదు చేసి, కఠిన



చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఘనంగా కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృష్ణారెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. తర్వాత అనంతరం కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లను పంపిణీ చేశారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి దీవెనలను తీసుకున్నారు.

'కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి'



నవతెలంగాణ- బడంగ్‌పేట్

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బడంగ్‌పేట్ నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగురింత నరసింహా రెడ్డి కోరారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్ పాత గ్రామంలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజలకు వివరించి, కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబాయి సుదర్శన్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, విజయ్, సామ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీ, ఖిల్లా మైసమ్మ దేవాలయం దగ్గరలో శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాతను దర్శించుకున్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి. తర్వాత అన్నదానం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నానవల జ్ఞానేశ్వర్ యాదవ్, శేఖర్ ముదిరాజ్, వంగాల శ్రీకాంత్ రెడ్డి, విప్లవ్, నగేష్, విజయ్, రాజు, అనిల్, కుమార్, శివ, సాయి, అఖిల్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - బడంగ్‌పేట్



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గూడలోని శ్రీకృష్ణ దేవాలయంలో మంగళవారం దేవాలయ కమిటీ చైర్మన్ డి.కృష్ణారెడ్డి, అధ్యక్షులు నరేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో దసరా నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మహిళలు సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా



దేవాలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి రామశర్మ, నాయకులు కృష్ణ మూర్తి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్ గుల్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా దుర్గామాతకు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ అమ్మవారిని దర్శించుకొని.. ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు వెంకటరెడ్డి, స్థానిక కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, మంత్రి మహేష్, బోయని జగన్ ముదిరాజ్, సంతోష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

కొల్లి లక్ష్మణ్ కుమార్‌కు బండారి లక్ష్మారెడ్డి పరామర్శ



నవతెలంగాణ-కాప్రా

అనారోగ్యంతో బాధపడుతూ ఈసీఐఎల్ రోడ్ వద్ద ఉన్న జీనియా హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న కొల్లి లక్ష్మణ్ కుమార్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. బండారి వెంట మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గొల్లురి అంజయ్య తదితరులు ఉన్నారు.

'ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి'



నవతెలంగాణ-మేడ్చల్

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అనుకూల వాతావరణం కల్పించడంలో రాజీ పడబోమని మేడ్చల్ ఏసీపీ వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ జాతీయ రహదారి 44 మీదుగా కేఎల్ఆర్ వెంచర్ వరకు మేడ్చల్ జోన్ పోలీసు సిబ్బందితో కలిసి ఫుట్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఐ నర్సింహ రెడ్డి, ఎస్సైలు శంకర్ గౌడ్, నవీన్ రెడ్డి, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

40 రోజులు కష్టపడి కాంగ్రెస్‌ను గెలిపిద్దాం



● మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-ఘట్కేసర్

కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలందరూ నలబై రోజులు సైనికుల్లా పని చేయాలని కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కాచావాణి సింగారం ఆర్కే ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఘట్కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు కర్రె రాజేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పార్టీ శ్రేణులు శక్తివంచన లేకుండా పనిచేయాలని సూచించారు. ఈ నలబై రోజుల పాటు కార్యకర్తలు శ్రమించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కర్రె జంగమ్మ, ఘట్కేసర్ మండల్ మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, యూత్ కాంగ్రెస్, మహిళా, ఎస్సీసెల్, మైనార్టీ, ఎస్టీసెల్, వార్డ్ మెంబర్లు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జోరుగా బండారి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మీర్‌పేట్ హెచ్ బీ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్, లక్ష్మీ నగర్, చైతన్యనగర్, ఫేజ్-2 ఇంద్రనగర్ కాలనీలలో సంక్షేమ పథకాలు వివరిస్తూ గడప గడపకూ ప్రచారం చేశారు. కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి వృద్ధులకు, మహిళలకు కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. ప్రజల సమస్యలను తెలుకుంటూ సమస్యలను పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. కారు గుర్తుకే ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా లక్ష్మారెడ్డికి మహిళలకు కుంకుమతో విజయ తిలకం దిద్ది హారతి ఇచ్చారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ ప్రజల స్పందన చూస్తుంటే బండారి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. డివిజన్‌లోని లబ్దిదారులకు 267 ఇండ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. బస్తీ దావాఖానాలో ఉచిత మందులు, అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులకు పౌష్టికాహారం, పాఠశాలలోని విద్యార్థులకు అల్పాహారం, ఆసరా ఫించన్ ఇలా ఎన్నో రకాల సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ అమలు చేస్తుందన్నారు. అనంతరం మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, న్యూట్రిషన్ కిట్, లాంటి పథకాలు అందుతున్నాయని తెలిపారు. బండారి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గోళ్లూరి అంజయ్య, స్థానిక యువకులు, బీఆర్ఎస్ డివిజన్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచార శైలిపై కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ డివిజన్ నాయకులతో సమావేశం



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ డివిజన్ నాయకులతో బండారి లక్ష్మారెడ్డి గెలుపునకు నిర్వహించాల్సిన ప్రచార శైలిపై చర్చించారు. ప్రతి రోజూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. నాయకులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తననే డైరెక్ట్‌గా సంప్రదించాలని సూచించారు. గ్రూప్ రాజకీయాలకు చెక్ పెట్టాలని కోరారు. ఇక నుంచి ఏ కార్యక్రమమైనా తన కార్యాలయం నుంచే జరుగుతాయని తెలిపారు. ప్రచార కార్యక్రమాలపై ముందేరోజే వాట్సాప్ గ్రూప్‌లో సమాచారం ఇస్తామనిన్నారు.

దుర్గామాత మండపం వద్ద అన్నదానం



నవతెలంగాణ-కీసర

అన్నదానం మహాదానం అని ప్రజలకు అన్నదానం చేసే అవకాశం తనకు కలిగినందుకు చాలా సంతోషమని చీర్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బక్కని నర్సింగ్ రావు అన్నారు. కీసర మండలంలోని చీర్యాలలో ఏర్పాటు చేసిన దుర్గామాత దగ్గర కుటుంబ సభ్యులతో కలిసి భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం దగ్గర వందలాదిమంది భక్తులకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామస్తులు సుభిక్షంగా ఉండాలని కోరినట్లు తెలిపారు. అనంతరం బక్కని నర్సింగ్‌రావు కుటుంబ సభ్యులను దుర్గామాత మండపం నిర్వాహకులు శాలువతో సన్మానించారు.

ఎన్నికల్లో సెక్టోరియల్ అధికారులు ముఖ్య పాత్ర పోషించాలి

● మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

వచ్చే శాసన సభ ఎన్నికల్లో జిల్లా సెక్టోరియల్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సెక్టోరియల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల సెక్టోరియల్ అధికారులతో పాటు ప్రతి నియోజకవర్గానికి 10 మందిని మాస్టర్ ట్రైనర్లను ఎంపిక చేసి వారికి ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల విధులపై శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. ప్రస్తుతం సెక్టోరియల్ అధికారులు, ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల విధుల నిర్వహణపై శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. శిక్షణ అనంతరం జిల్లాలోని పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు సెక్టోరియల్ అధికారులు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమావళిపై పూర్తి స్థాయిలో అవగాహనతో ఉండాలని తెలిపారు. శిక్షణ కాలంలో ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ పాటించాలన్నారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రానికి ఓటు వేసేందుకు వచ్చే వారందరికీ అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. దీనిపై సెక్టోరియల్ అధికారులు డ్రాఫ్ట్ తయారు చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణలో ఈవీఎంలపై అవగాహన కల్పించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా ఎన్నికల శిక్షణ అధికారులు, జిల్లా బీసీ సంక్షేమాధికారి కేశూరామ్, జిల్లా సంక్షేమాధికారి కష్టారెడ్డి, జెడ్పీ సీఈవో దేవసహాయం, జిల్లా స్థాయి ఎన్నికల శిక్షకులు తిరుమలేష్ పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు

రాష్ట్ర శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసి అధికారులందరూ సమన్వయంతో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ గౌతమ్ అన్నారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ.. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నవంబర్ 3వ తేదీన ప్రారంభమమై, 10వన ముగుస్తుందన్నారు. నవంబరు 13న స్క్రూటినీ ఉంటుందని, నామినేషన్ల ఉపసంహరణకు నవంబర్ 15తేదీ వరకు సమయం ఉంటుందన్నారు. నవంబర్ 30వ తేదీన ఎన్నికలు నిర్వహించి, డిసెంబర్ 3వతేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో 26,91,167 మంది ఓటర్లు ఉండగా.. 2,397 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విషయాలపై ఇప్పటికే అధికారులు, రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాలు నిర్వహించామన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని 16 విభాగాలకు 22 మంది నోడల్ అధికారులు, ఐదు నియోజకవర్గాలకు రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించినట్టు తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు సర్వేలెన్స్ బందాలను, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎంసీఎంసీ కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సీ-విజల్ యాప్ ద్వారా చేయవచ్చని తెలిపారు. నగదు లావాదేవీలు, డబ్బు, బంగారం వంటివి రవాణా చేసేటప్పుడు తగిన ఆధారాలు ఉండాలన్నారు. రూ.50 వేల కంటే ఎక్కువ ఉంటే రుజువులు, ధ్రువీకరణ పత్రం జత చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో ప్రజల సౌకర్యార్థం ఏమైనా ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 2050కు ఫోన్ చేయడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సీ-విజిల్ 24 గంటలు పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ పార్టీలు "సువిధ యాప్ "ద్వారా సభలు, సమావేశాలు, ర్యాలీలు, వాహనాలు, తాత్కాలిక ఎన్నికల కార్యాలయాలు, లౌడ్ స్పీకర్లు, ఇంటింటి ప్రచారం, డిస్ప్లే బ్యానర్లు, బ్యారికేడ్లు, పార్టీలకు చెందిన ఫ్లాగ్లకు అనుమతులు పొందడానికి వీలుందని చెప్పారు. జిల్లాలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో మీటింగ్, ర్యాలీలు, వాహనాలు, తాత్కాలిక ఎలక్షన్ ఆఫీస్, లౌడ్ స్పీకర్, ఇంటింటి ప్రచారం, డిస్ప్లే బ్యానర్స్, బారికేడ్లు, ఫ్లాగ్స్ అనుమతులకు సులభతరంగా ఒకే చోట 48 గంటల్లో అనుమతులు కల్పించేందుకు ఎన్నికల కమిషన్ వెసులుబాటు కల్పించిందని తెలిపారు. సువిధ ఈ యాప్‌లో అనుమతి పొందిన 72 గంటల పాటు వ్యాలిడిటీ ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో అధికారులు ఎన్నికల కమిషన్ సూచనల మేరకు తమ విధులను నిర్వహించాలన్నారు. ఈ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

ఘనంగా రేగళ్ల సతీష్‌రెడ్డి పుట్టిన రోజు



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రేగళ్ల సతీష్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాప్రా డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో జీహెచ్ఎంసీ పారిశుద్య కార్మికులకు బట్టల పంపిణీ చేసి వారికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన వెంట కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి, బొంతు శ్రీదేవి యాదవ్, పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గొల్లూరి అంజయ్య, పావని రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, ఉద్యమ నాయకులు వారితో పాటు బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎంఆర్ వైద్య కళాశాలలో వైట్ కోట్ కార్యక్రమం



నవతెలంగాణ-మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయ సీఎంఆర్ వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం చదువుకుంటున్న వైద్య విద్యార్థులకు మంగళవారం వైట్‌కోట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్డియాలజిస్ట్ డాక్టర్ వికాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మెన్ చామకూర గోపాల్ రెడ్డి వైద్య విద్యార్థులకు వైట్‌కోట్, స్టేతస్కోప్ అందజేశారు. అనంతరం డాక్టర్ వికాస్ వైద్య విద్య ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో సీఈవో అభినవ్‌రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ అలీబెగ్, ఏవో సురేష్, పీఆర్వో దుర్గాప్రసాద్‌రెడ్డి, అనీల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుంది

● వజ్రేష్ యాదవ్ ● తుర్కపల్లిలో బస్తీ నిద్ర



నవతెలంగాణ-శామీర్‌పేట

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధిస్తుందని మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్ అన్నారు. కేసీఆర్ అవినీతి పాలనకు విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించి అక్కున చేర్చుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్‌తోనే తమ బతుకులు బాగుపడతాయని నమ్ముతున్నారని పేర్కొన్నారు. సోమవారం రాత్రి శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లిలో నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి నేతృత్వంలో బస్తీ నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వజ్రేష్ యాదవ్ ఇంటింటికీ తిరుగుతూ ప్రజలతో మమేకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రుపొందించిన ఆరు గ్యారంటీల పథకం ప్రజల్లో విస్తృతంగా చర్చ జరుగుతుందన్నారు. పేదవాడికి న్యాయం చేసేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ప్రజలు బలంగా నమ్ముతున్నారని అన్నారు. కార్యక్రమంలో శామీర్‌పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వైస్‌గౌడ్, మేడ్చల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, నాయకులు, శామీర్‌పేట్ మండల గ్రామాల అధ్యక్షులు, ఎంపీటీసీ, ఎస్సీసెల్, యూత్ కాంగ్రెస్, మహిళాసెల్, బీసీసెల్, మైనార్టీ సేవాదళ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు'



నవతెలంగాణ-మేడ్చల్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి, పథకాలకు ఆకర్షితులై యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మంగళవారం గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీకి చెందిన యువకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి యువకులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. యువకులు, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తానని మంత్రి తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రభాకర్, మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, విజయరెడ్డి, ఉదయ్ భాస్కర్‌రెడ్డి, అరుణ్‌రెడ్డి, కావెలి రాజురెడ్డి, సత్య, వెంకి, తరుణ్, రాకేష్, భారత్, తేజ, గణేష్, ప్రేమ్, శుభమ్, ఉమా ప్రసాద్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారానికి విరాళంగా పెన్షన్ రూ.4016 అందజేత



నవతెలంగాణ-కాప్రా

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప్పల్ నియోజ కవర్గం మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో ప్రచా రంలో చేస్తున్న బండారి లక్ష్మారెడ్డిరెడ్డిని కైలాసగిరి 30 ఫీట్‌రోడ్‌లో ఉంటున్న రామ్‌చర్ల సుగుణ -బాల నర్సయ్య దంపతుల కూతురు భవిష్యవాణి (హ్యాండ్ క్యాప్డ్) ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ కింద అందజే స్తున్న రూ.4016 మొదటి పెన్షన్ బీఆర్ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా భవిష్యవాణి తండ్రి బాలనర్సయ్య మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాలు వారి కాళ్ల మీద వాళ్ళు నిలబడి బతికే విధంగా దళితబంధు, ఆసరా పెన్షన్, కల్యాణలక్ష్మీ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. అందుకు తన కూతురే నిదర్శ నం అన్నారు. ఆమెకు నెలనెలా రూ.4016 పెన్షన్ అందజేయడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, కైలాసగిరి సంక్షేమ సంఘం నాయకులు రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకు లు జంపాలరెడ్డి, బోదాసు రవి, నవీన్, శంకర్, రమేష్ నిస్సార్, కుమార్, అశోక్, ఎల్లయ్య, నరహరి పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియ న్, ఆశావర్కర్స్ యూనియన్, మధ్యాహ్న భోజనం పథకం యూనియన్ ఆధ్వర్యం లో మంగళవారం బతుకమ్మ సంబురాలు కమలానగర్ ఆఫీసులో నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడు తూ.. ఆడపిల్లను బతకనిద్దాం.. చదవనిద్దాం.. ఎదగనిద్దాం అనే అంశంపై వివరణాత్మకంగా చెప్పారు. ఆడపిల్ల పుట్టక ముందే అడుగడుగునా ఆంక్షలు పెడుతూ సమాజం అణిచి వేస్తుందని చెప్పారు. ఇక నుంచి ఆడ మగ అనే తేడా లేకుండా సమానంగా చూసే విధానం ఏర్పర చుకోవాలన్నారు. యాదగిరి రావు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధనతో కూడుకున్నదని తెలిపారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు హేమలత మాట్లాడు తూ పోరాటాలతోనే సమాజంలో స్త్రీల పట్ల వివక్షను రూపుమాపాలన్నారు. ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రేవతి కళ్యాణి మాట్లాడుతూ.. ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా పెంచాలన్నారు. సీఐటీయూ నాయకులు ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ.. యూనియన్ సమస్యలపై పోరాడుతుందని తెలిపారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ సంబురాలు చేసుకు న్నారు. కార్యక్రమంలో శ్రీనివాస రావు, శ్రీనివాసులు, గోవిందు, శారద, జయప్రకాష్, రాజమల్లు, శివరామకృష్ణ, మంగ తదితరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
బుధవారం | అక్టోబర్ 18, 2023 | www.navatelangana.com

129 సూరారం పరిధిలో బూత్ స్థాయి సమావేశాలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే పి వివేకానంద్ సూచనల మేరకు 129 సూరారం డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీ 2, నెహ్రూ నగర్, హనుమాన్ బస్తీ నగర్ లో బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో బూత్ స్థాయి సమావేశాలు నిర్వహించారు . డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు , ఉద్యమ నాయకులు చంద్ర శేకర్ , సీని యర్ నాయకులు మధు మోహన్ , ఫిరోజ్ , టీఎస్ఐఐసీ మాజి అధ్యక్షులు నేతి రాజా, సీనియర్ సిటిజన్ అధ్యక్షులు సాయిబాబా , రెహ్మాన్ , ప్రభూ , అన్వర్ , సాజిద్ , రాజలింగం , భద్రప్ప , మల్లేష్ , ప్రసాద్ , మహిళ నాయకురాలు అరుణా , భాగ్య , సరస్వతీ , జమీశ్ , ప్రశాంత్, లావణ్య , మరియు బస్తీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా శిరీష జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కూకట్ పల్లి

అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు, బీఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకురాలు శిరీష సత్తూర్ జన్మదినం సందర్భంగా ,ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , 110 డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు లతో కలిసి శిరీష సత్తూర్‌ను శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకష్ణ గౌడ్, సమ్మారెడ్డి, కాశినాథ్ యాదవ్, వెంకట్ నాయక్, షౌకత్ అలీ మున్నా, రాములుగౌడ్, పోశెట్టిగౌడ్, వాసుదేవరావు, పద్మయ్య, రాజ్యలక్ష్మి, స్వరూపా, కుమారి, ఎ. స్వరూపా, సునీత తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్
- జేఎన్టీయూలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, రిసెప్షన్, టెంపరరీ స్ట్రాంగ్ రూం, పోలింగ్ కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో పూర్తి మౌలిక వసతులు కల్పించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం కూకట్‌పల్లిలోని



జేఎన్టీయూలో ఏర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్, టెంపరరీ స్ట్రాంగ్ రూమ్, రిసెప్షన్, రిటర్నింగ్ అధికారి కార్యాలయం, పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు తప్పనిసరిగా కల్పించాలన్నారు. బూత్ లెవల్ అధికారుల సమన్వయంతో ర్యాంప్, మంచినీరు, విద్యుత్ సౌకర్యం, ఫర్నీచర్, టాయిలెట్లు తప్పనిసరిగా ఉండేలా క్షేత్రస్థాయిలో పోలింగే కేంద్రాలను తనిఖీ చేసి వసతులు కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ కోసం సరైన విద్యుత్ సౌకర్యం ఉండేలా చూడాలని సూచించారు. ఓటర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో పోలింగ్‌కు ఎలాంటి అవాంతరాలు జరగకుండా ముందస్తుగానే అన్ని రకాల ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి శ్యామ్ ప్రకాశ్, ఈ ఆర్వో రమేష్, ఏఈఆర్ఓ లు, అధికారులు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రవల్లిక ఆత్మహత్య ప్రభుత్వ హత్యే



- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్యోత్స్నా శివారెడ్డి

నవతెలంగాణ - బాలానగర్

బీఆర్ఎస్ ప్రభుత్వం అరాచక పాలనలో గ్రూప్ 2 ప్రభుత్వ పరీక్షల వాయిదాలతో తీవ్ర మనస్థాపానికి గురైన గ్రూప్ 2 అభ్యర్థి ప్రవల్లిక ఆత్మహత్య చేసుకుందని, ఈ ఆత్మహత్య ప్రభుత్వ హత్యేనేనని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్నా శివారెడ్డి నిప్పులు చెరిగారు. మర్రి ప్రవల్లిక కుటుంబ సభ్యులను మంగళవారం ఆమె కలిసి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టిన కూతురిని ఎంతో కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు ఇలాంటి కడుపు శోకం మిగలడం అత్యంత బాధాకరం అన్నారు. ప్రవల్లిక కుటంబానికి ప్రభుత్వం తక్షణ న్యాయంచేసి, విద్యావ్యవస్థలో అడ్మినిస్ట్రేషన్ లోపాలను సరిదిద్దటం అత్యవసరమని తెలిపారు. డీఎస్సీ, గ్రూప్ పరీక్షలు చాలా కాలంగా వాయిదా పడడంతో ఇకముందు పరీక్షలు నిర్వహిస్తారో లేదోనని భయపడి తన జీవితాన్ని చాలించిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రవల్లిక ఆత్మహత్యకు కేసీఆర్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రవల్లిక కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. సంతాపం ప్రకటించిన విద్యార్థులపై విచక్షణ రహితంగా పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడం దారుణమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆమె కుటుంబానికి అండగా నిలుస్తుందని తెలిపారు.

పనిచేసే నాయకుడికే పట్టం కడతారు



- ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పనిచేసే నాయకుడికే ప్రజలు పట్టం కడతారని స్థానిక ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. మంగళవారం గాజులరామారం డివిజన్ పరిధిలోని ఎన్.టి.ఆర్ నగర్, అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌కు తమ మద్దతు అని ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతుందని తెలిపారు. ప్రజలు వారి పాలనపై పూర్తి విశ్వాసంతో ఉన్నారని వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలోని ప్రతీ ప్రాంతాన్ని ప్రజల సహాయ సహకారాలతో సమస్యలు లేని ప్రాంతాలుగా మార్చి ఆదర్శవంతంగా అభివద్ధి చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. తమ బస్తీల, కాలనీల అభివద్ధికి కషి చేసినందుకు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా కాలనీవాసులు సన్మానించారు. నవంబర్ 30న జరిగే పోలింగ్‌లో ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో ముచ్చటగా మూడవసారి గెలిపించుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్.టి.ఆర్ నగర్ అధ్యక్షులు ఇబ్రహీం ఖాన్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ గౌడ్, తాహెర్, వీరేష్, ఉపేందర్, శ్రీనివాస్ గౌడ్, హాజీ, సల్మాన్, హమీద్ అంబేద్కర్ నగర్ అధ్యక్షులు- నవాబ్, సంతోష్, జహంగీర్, బిలాల్ భాయ్, రాజా భాయ్, వెంకట్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ కాలనీ, బస్తీలకు చెందిన సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కె .పి.వివేకానంద్‌ను వారి నివాసం వద్ద కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించినందుకు అలాగే అర్హులైన తమ కాలనీ బస్తీ వాసులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, వివిధ శుభకార్యాలకు రావలసిందిగా ఎమ్మెల్యేకు వినతి పత్రాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు.





బూత్ స్థాయి సభ్యులు కలిసికట్టుగా పని చేయాలి

- బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష బాబురావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

బూత్ స్థాయి సభ్యులందరూ కలిసికట్టుగా నిబద్ధతతో పని చేయాలని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష బాబురావు అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు ఆదేశాల మేరకు మంగళవారం కె.పి.హెచ్.బి కాలనీ, బాలాజీనగర్, శ్రీహరి నగర్ లలో బూత్ లెవెల్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభివద్ధి సాధించాలంటే అది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కష్ణారావుని అత్యధిక మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, కార్యదర్శి వెంకటేష్ చౌదరి, పవన్ కుమార్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వివేకానంద్‌ను మంత్రిగా చూడడమే లక్ష్యం

- బీఆర్ఎస్ జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ను భారీ మెజారిటీతో మళ్లీ గెలిపించి మంత్రిగా చూడడమే లక్ష్యంగా తామందరం పని చేస్తామని బీఆర్ఎస్ జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ అన్నారు. ఎమ్మెల్యే సూచనల మేరకు సోమవారం సాయంత్రం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని దేవమ్మ బస్తి, పాపి రెడ్డినగర్ బ్లాక్ -ఏ లో బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో బూత్ స్థాయి సమావేశం ఏర్పాటు చేసి కార్యకర్తల్లో జోష్ నింపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సయ్యద్ రషీద్ , ఎత్తరి మరయ్య, శ్రీవారి ఆలయ చైర్మన్ వేణు యాదవ్, మహిళా అధ్యక్షురాలు బింగి ఇందిర గౌడ్, మైనారిటీ సెల్ అధ్యక్షులు అజమ్ , దేవమ్మ బస్తి మాజీ అధ్యక్షులు తెరాల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పబ్బోజు వీరాచారి సురేష్ , జీ. పద్మ శ్యామ్ , ప్రవీణ్ చారీ, శ్యామ్, నాగరాజ్ గౌడ్, రాజమణి పాల్గొన్నారు.

కాలనీలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తా

- ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

నవతెలంగాణ-మల్కాజిగిరి

కాలనీలో ఉన్న సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మంగళవారం జంగాల శ్రీరాం యాదవ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ 141 డివిజన్ పరిధిలోని మిర్జాల్‌గుడలో మైనంపల్లి హనుమంతరావు తో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో సుమారు 100 మంది బీఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి జంగాల శ్రీరామ్ యాదవ్ వారి కాలనీలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. చిన్న పాటి వర్షం పడ్డా కాలనీలో కొంతమంది చేసిన తప్పిదం వల్ల కాలనీ మొత్తం జలమయమై కాలనీ వాసులు రోగాల బారిన పడుతున్నారని, వర్షం పడ్డప్పుడల్లా నీటి వరదలో పిల్లలు పడుతున్నారని వాహనాలు కొట్టుకుపోతున్నాయని వాపోయారు. 60 అడుగులు ఉండవలసిన రోడ్లు కుదించడంతో కాలనీవాసులు ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తున్నదని అన్నారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలో ఉన్న సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 పథకాలు అద్భుతంగా ఉన్నాయని, రాబోయే ఎలక్షన్స్‌లో అందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. అన్నా అంటే తానున్నానని పలికే గొప్ప నాయకుడు ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అని శ్రీరాం యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి, పెరుమాళ్, డానియల్, విజయ్ కుమార్, సుధాకర్,రమేష్,నర్రి యాదవ్,పెంటైె,మోహిత్ కుమార్ యాదవ్,శోబా రాణి,మంగమ్మ లతోపాటు మూడు కాలనీలకు చెందిన కాలనీవాసులు కాలనీ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలి



- రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మెన్ నందికంటి శ్రీధర్

నవతెలంగాణ-మల్కాజిగిరి

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటికి తిరుగుతూ ప్రజలకు వివరించి మల్కాజిగిరి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ పిలుపునిచ్చారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వాణి నగర్ కమ్యూనిటీ హాల్ లో మంగళవారం స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నందికంటి శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గంలోని ప్రతీ ఇంటికి ఏదో ఒక రూపాన సంక్షేమ పథకాలు చేరాయని, అభివద్ధి, సంక్షేమం అందిస్తున్న బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, వేణు యాదవ్, బీఆర్ఎస్ గౌతమ్ నగర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

141 (గౌతమ్ నగర్) డివిజన్ కార్పొరేటర్ సునీతరాము యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ నందికంటి శ్రీధర్ పాల్గొని



మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ప్రజలకు న్యాయం చేకూర్చాయి కాబట్టి రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని కార్యకర్తలను కోరారు. మేకల సునీత రామ్ యాదవ్ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు పీవీ. సత్యనారాయణ, సెక్రటరీ బైరు అనిల్, సీనియర్ నాయకులు రామ్ యాదవ్, రెబ్బ వాసు, సూర్య ప్రకాష్, షేక్ హబీబ్, సాయి, భరత్, సతీష్, రెడ్డి, వేణు నాయుడు, సిద్ధి రాములు, కష్ణ గౌడ్, రామచందర్, కాటం రాజు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకల పోస్టర్లు ఆవిష్కరణ



నవతెలంగాణ - బాలానగర్

వెల్ఫేర్ ఫండ్ మేనేజింగ్ కమిటీ సౌజన్యంతో హెచ్ఏఎల్ కార్మిక్ సంఘ సహకారంతో హెచ్ఏఎల్ తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19న సాయంత్రం 4:30 గంటలకు కంపెనీ మెయిన్ గేట్ ముందు నిర్వహించనున్న బంతుకమ్మ సంబురాలను జయప్రదం చేయాల్సిందిగా కోరుతూ వివిధ కార్మిక సంఘాలకు చెందిన నాయకులు మంగళవారం పోస్టర్లు ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన గుర్తింపు యూనియన్ కార్మిక్ సంఘ్ వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగ శ్రధర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే అద్భుతమైన పూల మహోత్సవమని కీర్తించారు. యాజమాన్యంతో మాట్లాడి కార్యక్రమం జయప్రదం కావడానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేసి తమ సంపూర్ణ సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి తాము సైతం తమ సంపూర్ణ సహాయ సహకారాలను అందిస్తామని తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవన్, నాగేశ్వరరావు, హిందుస్తాన్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వెంకటాద్రి, ఇండిపెండెంట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రా నాయక్, శ్రీనివాస్ బాబు తెలిపారు. తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిలుక రాందాస్ మాట్లాడుతూ హెచ్ఏఎల్ టీ ఆధ్వర్యంలో పద్నాలుగు సంవత్సరాలుగా బతుకమ్మ వేడుకలను కుల, మత, ప్రాంతాలకు అతీతంగా వెల్ఫేర్ ఫండ్ మేనేజింగ్ కమిటీ సౌజన్యంతో, గుర్తింపు యూనియన్ల సహకారంతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం జయప్రదం కావడానికి సహకరిస్తున్న హెచ్ఏఎల్ కార్మిక్ సంఘ్ నాయకులకు, మిగతా కార్మిక సంఘాల నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ కోశాధికారి సంతోష్, హెచ్ఏఎల్ కార్మిక్ సంఘ్ అడ్వైజర్ యశ్వంత్ మాదిగ, ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి ముదిరాజ్, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి రాకేష్, బీజేవైఎం రాష్ట్ర ఎక్జిక్యూటివ్ సభ్యులు, సంగారెడ్డి జిల్లా ఇంఛార్జి సాయిరాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కరూర్ వైశ్యాబ్యాంకు రూ.378 కోట్లు లాభం

నవతెలంగాణ-సిటీబ్యూరో



కరూర్ వైశ్యా బ్యాంకు రూ.378కోట్లు లాభం వచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికి ఆకర్షణీయ ఫలితాలను కరూర్ వైశ్యాబ్యాంక్ నమోదు చేసింది. నికరలాభం 51.20శాతం పెరిగి రూ.378కోట్లకు చేరింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో నికర లాభం రూ.250కోట్లు నమోదు చేసిం ది. నికర వడ్డీ ఆదాయం 11.45శాతం అధికంగా రూ.915 కోట్లకు పెరిగింది. నికర వడ్డీ మిగులు (ఎన్ఐఎం) 4.07 శాతంగా ఉంది. డిపాజిట్ల వ్యయం 5.16 శాతానికి పెరగ్గా, రుణాలపై ప్రతిఫలం కూడా 9.76 శాతానికి పెరిగినట్టు కరూర్ వైశ్యా బ్యాంకు పేర్కొంది,. కమీషన్, ఫీజు ఆదాయం 13.20 శాతం వృద్ధితో రూ.196కోట్లకు చేరుకుంది. సమీక్షా త్రైమాసికంలో బ్యాంకు మొత్తం వ్యాపారం రూ.153,516 కోట్లకు చేరుకున్నట్టు కరూర్ వైశ్యా బ్యాంకు ఎండీ బి.రమేష్ బాబు తెలిపారు. ఇందులో డిపాజిట్లు రూ.83,068కోట్లుకాగా, రుణాలు రూ.70,448 కోట్లుగా ఉన్నాయన్నారు. స్థూల నిరర్థక ఆస్తులు 1.73 శాతానికి, నికర నిరర్థక ఆస్తులు 0.47శాతానికి తగ్గడం మరో ప్రత్యేకత అన్నారు.

ఫ్లయింగ్ స్క్వాడ్స్ డేగ కన్ను

- భారీ ఎత్తున మద్యం, నగదు సీజ్
- వాల్ రైటింగ్‌లు, పోస్టర్ల తొలగింపు
- నాన్ బెయిలబుల్ కేసుల నమోదు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్ గ్రేటర్‌లో డేగ కన్నేసింది. ఎక్కడికక్కడ తనిఖీలను నిర్వహిస్తోంది. ప్రత్యేక నిఘా వేసిన స్క్వాడ్స్ భారీగా నగదు, మద్యం, ఇతర వస్తువులతోపాటు ఆయుధాలను, డ్రగ్స్‌ను సీజ్ చేస్తోంది. మంగళవారం రూ.1,35,8,350 నగదును సీజ్ చేయగా ఇప్పటివరకు 83,69,900 నగదును సీజ్ చేసింది. పోలీస్ అథారటీ ద్వారా 50,88,779 నగదును సీజ్ చేయగా ఇప్పటివరకు 19,41,34,682 నగదును సీజ్ చేశారు. ఇప్పటి వరకు 156 ఎఫ్.ఐ.ఆర్‌లను నమోదు చేశారు. లా అండ్ ఆర్డర్ కింద లైసెన్స్ ఆయుధాలను మంగళవారం 1,048 సేకరించగా ఇప్పటి వరకు 3,437 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. సీ.ఆర్.పీ.సీ కింద ఇప్పటి వరకు 195 కేసులు నమోదు చేశారు. ఇప్పటి వరకు 543 బైండోవర్ చేశారు. 383 నక్కాస్ ఆపరేషన్స్ చేశారు. నాన్ బెయిలబుల్ వారంట్ 56 కాగా మొత్తం 269 కేసులు నమోదయ్యాయి. ఇక పబ్లిక్ ప్రాపర్టీస్‌లో మంగళవారం 160 వాల్ రైటింగ్ తొలగించగా ఇప్పటివరకు 4,654 వాల్ రైటింగ్స్‌ను తొలగించారు. 61,928 పోస్టర్లను తొలగించారు. ఇప్పటి వరకు 19,198 బ్యానర్లను తొలగించారు.

ప్రయివేట్ ప్రార్టీలలో వాల్ రైటింగ్‌లు...

ప్రయివేట్ పార్టీలలో ఇప్పటి వరకు 1,058 వాల్ రైటింగ్‌లను తొలిగించారు. 17,329 పోస్టర్లను తొలగించారు. 3684 బ్యానర్లను తొలగించారు. అనుమతి లేకుండా సభలు, సమావేశాలు మంగళవారం 2 నిర్వహించగా ఇప్పటి వరకు 6 నిర్వహించారు. ఎఫ్.ఐ.ఆర్ 2 నమోదుకాగా ఇప్పటి వరకు మొత్తం 6 నమోదయ్యాయి. వాహనాలను దుర్వినియోగం చేసిన సెంట్రల్ జోన్‌లో గాంధీనగర్, ఖైరతాబాద్ లలో రెండు కేసులు నమోదయ్యాయి. ఎక్సైజ్ శాఖ ద్వారా 2818.43 లిక్కర్ ను సీజ్ చేశారు. ప్రొహిబిషన్ చట్టప్రకారం 151 కేసులు నమోదయ్యాయి. ఇప్పటి వరకు 138 మందిని అరెస్ట్ చేశారు.

బూత్ కమిటీ సభ్యులకు కార్పొరేటర్లు దిశానిర్దేశం



నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ బూత్ కమిటీ సభ్యుల సమావేశం రెండో రోజు మంగళవారం డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఇందులో భాగంగా జవహర్ నగర్, నేతాజీ కాలనీ, తెనుగు బస్తీ, పైపలైన్ రోడ్డు, హరిజన బస్తీ, సర్దార్ పటేల్ నగర్, అల్విన్ కాలనీకి సంబంధించిన 11 బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికీ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను బూత్ ల వారీగా వివరించాలని బూత్ కమిటీలను కోరారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి రావడానికి ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలని సూచించారు. సీఎం కేసీఆర్ ఎంతో దూరదృష్టితో ఎన్నికల మేనిఫెస్టో రూపొందించారని, అట్టి సంక్షేమ ఫలాలను ప్రకటించడం హర్షణీయమన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ ఆహర్నిషలు కష్టపడాలని కోరారు.బూత్ కమిటీ సభ్యులు అందరూ నిబద్ధతతో కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు. అదేవిధంగా భారీ మెజార్టీతో హ్యాట్రిక్ అభ్యర్థులైన సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కష్ణరావును గెలిపించాలని బూత్ కమిటీ సభ్యులను అభ్యర్థించారు. బీఆర్ఎస్ ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, తిరుపతి, సత్యనారాయణ, కుక్కల రాము, దిండిగల పురుషోత్తం, కుక్కల శ్రవణ్, రాము గౌడ్, కుమార్, యాధి, నగేష్, ప్రవీణ్, అశ్రాఫ్, రాజ్ కుమార్, శ్రీనివాస్, ఎల్. వి.నాయుడు. వీరేశం, రామ్ బద్రి కిరణ్, సురేందర్ నాయుడు, కష్ణ కుమారి, కీర్తి పాల్గొన్నారు.

బాలానగర్ డివిజన్ పరిధిలోని బూత్ కమిటీ సభ్యులందరూ కలిసి కట్టుగా పనిచేయాలని కార్పొ రేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళ వారం ఫిరోజ్ గూడా పరధిలోని పూల్ బాగ్ కాలనీ, సత్తిరెడ్డి



కాలనీ, ఫిరోజ్ గూడా,వాణి సొసైటీ, గీతా నగర్, నవజీవన్ నగర్, కళ్యాణి నగర్ బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బూత్ కమిటీ సభ్యులందరూ నిబద్ధతతో పనిచేయాలని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని బలపరిచి హ్యాట్రిక్ అభ్యర్థులైన సీఎం కేసిఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతిపక్ష పార్టీల ఎత్తుగడలకు పైఎత్తులు వేస్తూ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో గత పదేండ్లుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించామని గుర్తు చేశారు. బూత్ కమిటీ సభ్యులతో పాటు పార్టీ డివిజన్ అధ్యక్షులు దర్శనం శాకయ్య, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ మందడి సుధాకర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



'కుత్బుల్లాపూర్' లో బూత్ స్థాయి సమావేశాలు

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సూచనల మేరకు 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాల్ రెడ్డి నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో బూత్ స్థాయి సమావేశాలు నిర్వహించారు. సీఎం కేసీఆర్ తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలను వివరించారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజాసేవలో ముందు ఉంటూ, డివిజన్‌లో ఎవరికి ఎటువంటి ఆపద వచ్చిన, ఆదుకోవాలని ఐక్యమత్యంతో ముందుకు సాగుతూ, పార్టీని మరింత బలోపేతం చేసి, రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్‌ను భారీ మెజారిటీతో గెలిపించేందుకు కషి చేయాలని గౌరీష్ కోరారు. బాల్ రెడ్డి నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, నాయకులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు వారి పూర్తి మద్దతుగా తెలియచేసారు. ఆ తీర్మాన పత్రాన్ని కేఎం గౌరీష్‌కు అందజేశారు.



వెంకటాపురం డివిజన్ సమగ్రాభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని కార్పొరేటర్ సబితా అనిల్ కిశోర్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆమె డివిజన్ పరిధిలోని టెలికాం కాలనీలో చిల్డ్రన్స్ పార్క్‌లో రూ 3.5 లక్షల అంచనా వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. కాలనీ వాసులు విశ్వ నాథం, సందీప్, రాజేంద్ర బాబు, రుక్మన్,బిఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-నేరేడ్ మెట్

కాలనీవాసులతో మర్రి రాజశేఖర్ రెడ్డి సమావేశం

నవతెలంగాణ-మల్కాజిగిరి

బీఆర్ఎస్ మల్కాజిగిరి అసెంబ్లీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని 139 డివిజన్‌కు చెందిన ఉదయ శ్రీ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జవహర్ నగర్, రాఘవేంద్ర నగర్, గోపాల్ నగర్, తిరుమల నగర్, కస్తూర్బా నగర్, వసంత నగర్, ఏపీఐఐసీ కాలనీ, డిలాక్స్ కాలనీ, హనుమాన్ నగర్, వెస్ట్ వెంకటేశ్వర నగర్ కాలనీ వాసులతో, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మెన్ నంది కంటి శ్రీధర్ తో కార్పొరేటర్ ఆకుల నర్సింగ్, స్థానిక నాయకులతో కలిసి సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సే పరమావధిగా పని చేస్తానని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షం చేశారని, తెలంగాణ ఎంతగానో అభివద్ధి చెందింది అన్నారు. ఇకపై అందరం కలిసి కట్టుగా ఉంటూ మల్కాజిగిరి ప్రగతి పథంలో ముందుకు తీసుకు వెళతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో, రాములు సుధాకర్ గోపాల్ నర్సింగరావు కష్ణ సంజు భాస్కర్, సాయి, చంద్రయ్య సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రముఖ శాస్త్రవేత్తల జాబితాలో ప్రొ.పీ.బీ.కవికిషోర్‌కి స్థానం



నవతెలంగాణ-ఓయూ

అమెరికా కాలిఫోర్నియాలోని స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాల యం ప్రచురించిన ప్రపంచ ప్రముఖ శాస్త్ర వేత్తల జాబి తాలో ఉస్మా నియా విశ్వ విద్యాలయ అధ్యాపకుడికి చోటు ద క్కింది. సైటేషన్‌కౌంట్, హెచ్ ఇండె క్స్, ఐటెన్ ఇండెక్స్ సహా 44 పరిశో ధనా అంశాల ఆధారంగా ప్రపంచం లోని శాస్త్ర వేత్తల లో టాప్ 2శాతం జాబితాను స్టాన్ ఫోర్డ్ విశ్వ విద్యా లయం రూ పొందిం చిన జాబితావిడుదల చేసింది. ఓయూ లోని జెనెటిక్స్ విభా గంలో అనుబంధ ఆచార్యు డిగా పనిచేస్తున్న ప్రొఫెసర్ పి.బి. కవి కిషోర్ ఈ జాబి తాలో స్థానం దక్కించ న్నారు. జెనెటిక్స్ రంగంలో పరిశో ధనలకు గాను కిషోర్‌కు గుర్తింపు లభించిందన్నారు. ఆచార్య కవికిషోర్ గతంలోనూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక విశిష్టతలను దక్కిం చుకు న్నారు. ఓయూ నుంచి 300కు పైగా పరిశోధనా పత్రాలను ప్రచురించారన్నారు.



కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ నగరానికి వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు, బీజేపీ రాష్ట్ర నాయకులు సూర్య ప్రకాష్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

చెప్పింది చేసే దమ్ము కేసీఆర్‌కు ఉంది

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

ప్రజలకు చెప్పింది చేసే నాయకుడు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని మంత్రి తలసాని శ్రీని వాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం లీ ప్యాలెస్‌లో కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నియో జకవర్గ ఎన్నికల ఇన్‌ఛార్జి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా దివంగత ఎమ్మెల్యే సాయన్న చిత్రపటానికి పూలు సమర్పి ంచి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి మాట్లా డుతూ బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను చూసి ప్రతిపక్ష పార్టీల మైండ్ బ్లాక్ అయిపోయిందని, కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం గ్యాస్ సిలెండర్ ధరను 1200 రూపాయలకు పెంచితే 400 రూపాయలకే ప్రభుత్వం ఇస్తుందని ముఖ్యమంత్రి మేనిఫెస్టో ద్వారా వెల్లడిం చారని, రేషన్ ద్వారా సన్నబియ్యం ఇస్తామని ముఖ్య మంత్రి ప్రకటించారన్నారు. గతంలో కంటోన్మెంట్ నియో జకవర్గం నుండి గెలుపొందిన హేమా హేమీలు చేయ లేని అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సహకా రంతో సాయన్న చేశారని తెలిపారు. అర్హులైన అనేక మందికి కల్యాణ లక్ష్మి, షాదీముబారాక్, పెన్షన్‌లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించేందుకు ఎంతో కృషి చేశా రని గుర్తుచేశారు. ఈ నెల 18 వ తేదీ నుండి నందిత నియోజకవర్గంలో పాదయాత్రను ప్రారంభిస్తారని, వచ్చేనెల 9వ తేదీన భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేస్తారని ఆయన చెప్పారు. తన నియోజకవర్గం సనత్ నగర్ తో సమానంగా కంటోన్మెంట్ నియోజకవర్గ అభి వృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తానని ప్రకటిం చారు. ఈ సమావేశంలో బెవరేజేస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నగేష్, బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.10 లక్షలకు మించిన లావాదేవీల వివరాలివ్వండీ

- గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎంల నగదు బదిలీపై దృష్టి పెట్టాలి
- నగర వ్యాప్తంగా తనిఖీలు చేపట్టాలి
- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి నగర వ్యాప్తంగా తనిఖీలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ ఎన్నికల అధికారులను ఆదేశించారు. మంగళవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో బ్యాంక్, ఆర్.బీ.ఐ, ఇన్‌కంట్యాక్స్, విజిలెన్స్, ఆర్.టి.ఏ, ఎస్.సీ.బీ అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు హైదరాబాద్ జిల్లాలో నగదు, లిక్కర్ తరలింపును అడ్డుకోవడానికి పార్సిల్, కొరియర్, ట్రైన్ చెకింగ్, సరిహద్దుల వద్ద నిఘా పెట్టాలన్నారు. అన్ని వైన్స్ షాపుల వద్ద సీసీ కెమెరాలను అమర్చి కంట్రోల్ రూం ద్వారా మానిటరింగ్ చేయాలని తెలిపారు. జిల్లాలో ఎక్సైజ్ శాఖ ద్వారా హాట్ స్పాట్‌లను గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని గోడౌన్‌లను చెక్ చేసి సీసీ కెమెరాలను అమర్చాలని ఆదేశించారు. 18 ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్‌ల ద్వారా తనిఖీలు చేపట్టాలని తెలిపారు. ఆర్.బీ.ఐ, పోస్ట్ ఆఫీస్ ద్వారా గత ఆరు నెలల్లో ఎక్కువ మొత్తంలో నగదు లావాదేవీలు జరిగిన వివరాలను అందించాలని తెలిపారు. యూ.పీ.ఐ (గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం)ల ద్వారా ఒకే అకౌంట్ నుండి ఎక్కువ అకౌంట్‌లకు నగదు బదిలీలు జరిగిన వాటి వివరాలను అందించాలని తెలిపారు. రూ. 10 లక్షలకు మించి నగదు లావాదేవీలపై ఇన్‌కంట్యాక్స్ శాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. బ్యాంకులు రూ.10 లక్షలకు మించి నగదు లావాదేవీలు, ఎక్కువ మొత్తంలో నగదు బదిలీ వివరాలను అందించాలన్నారు. ఏటీఎంలలో నగదు డిపాజిట్ చేసే వాహ నాలపై నిఘా, కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. అక్రమంగా తరలించే నగదును సీజ్ చేసి డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ సెల్‌కు సమాచారం అందించాలని తెలిపారు. ఆర్.టీ.ఏ అధి కారులు 18 చెక్ పోస్ట్ లలో తమ సిబ్బందిని నియమించాలని తెలిపారు. ఎస్.సి.బి శాఖ ద్వారా సరిహద్దు ప్రాంతాలు అయిన పెద్ద అంబర్ పేట్, ఘట్కేసర్ నుండి తరలిస్తున్న డ్రగ్స్ పై విస్తత స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. సిగరెట్లు, గంజాయి సప్లై ప్రదేశాలలో నిఘా ఉంచాలని తెలిపారు. ఇంటెలిజెన్స్ అధికారులు ఇండస్ట్రీయల్ యూనిట్లలో, గోడౌన్ ప్రదేశాలలో తనిఖీలు చేపట్టాలని తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న బంగారం, వెండీపై నిఘా ఉంచాలని, ఈ-వేబిల్స్, ఎఫ్.ఎం.సీ.జీ. ద్వారా హోల్ సేల్ మార్కెట్‌లలో తనిఖీలు చేపట్టాలని తెలిపారు. జిల్లా గ్రీవెన్స్ సెల్ ద్వారా పట్టుబడిన నగదుకు సంబంధిత వాహనాలను రికార్డింగ్ చేసి సమయం, వెహికిల్ నెంబర్ పొందుపర్చాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీ.ఈ.ఓ అనుదీప్ దురిశెట్టి, ఈ.వీ.డి.ఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్, అడిషనల్ కలెక్టర్ మధుసూదన్, అడిషనల్ కమిషనర్ ఎలక్షన్ శంకరయ్య, నోడల్ అధికారులు, బ్యాంక్, ఇన్‌కంట్యాక్స్, ఈ.డీ, ఆర్.టీ.ఏ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పద్మారావుకు ఓటు అడిగే హక్కు లేదు



- పదేండ్లలో కనీసం మంచినీటి సమస్య పరిష్కరించని పద్మారావు
- సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-ఓయూ

లష్కర్‌ను భ్రష్టు పట్టించిన పద్మారావు ఓటు హక్కు అడిగే నైతికత లేదని ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని సమస్యలకు అడ్డాగా మార్చిన బీఆర్ఎస్ పార్టీనీ త్వరలో జరగబోయే ఎన్నికలలో కార్యకర్తలంతా కలిసి తగిన గుణపాఠం చెప్పాలని అందకు అందరూ క్రియాశీలకగా పని చేయాలని సికింద్రాబాద్ డివిజన్ సీపీఐ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ కోరారు. సీపీఐ ఆధ్వర్యంలో తుకారం గేటు వద్ద నిర్వహించిన ప్రదర్శనకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పదేళ్లలో సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఏలాంటి అభివృద్ధి జరగలేదని, పదేళ్ల క్రితం ఉన్న సమస్యలే నేటికీ ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో ఎటు చూసినా తోవ్వపడేసిన రోడ్లు, ఏరులై పారుతున్న డ్రయినేజీ,కలుషిత జలాలు,ఇరుకైన రోడ్లతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారన్నారు. అడ్డగుట్టలో నేటికి కనీసం మంచినీటి సమస్యను తీర్చలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు డబల్ బెడ్ రూమ్, దళిత బీసీ మైనార్టీ బంధు నిజమైన పేద వర్గాలకు అందటం లేదని ఉత్తుత్తి సర్వేలు నిర్వహించి పైరవికారులకు సొంత పార్టీ నాయకులకు అప్పజెప్పున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు ఓటమి లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలంతా ఐక్యంగా సమి ష్టిగా పనిచేయాలని నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ సికింద్రాబాద్ సహాయ కార్యదర్శిలు ఎండీ ఉమరాన్, కొమ రెల్లిబాబు వివిధ డివిజన్ కార్యదర్శిలు పాకాల యాదగిరి, తోకల సోమయ్య, షేక్ లతిఫ్, రషీద్, గౌరీనాగరాజ్, మల్లేష్, రంజిత్ సింగ్, ఖాజ మియా, శ్రీహరి, పాల్గొన్నారు.



దేవి శరన్నారావరాత్రి ఉత్సవాల్లో భాగంగా బోయినపల్లి రిటైల్ మార్కెట్లోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో రిటైల్ మార్కెట్ చైర్మన్ మొక్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళ వారంనాడు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నవతెలంగాణ-కంటోన్మెంట్

అపోలో మెడికల్ కాలేజీ విద్యార్థులకు పట్టాలు పంపిణీ



నవతెలంగాణ- జూబ్లీహిల్స్.

పీహెచ్ఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి చేతుల మీదుగా 100 మంది అండర్ గ్రాడ్యుయేట్, 30 పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందించారు. డాక్టర్ బొబ్బా హర్షిత, ఐరీన్ అల్బీకి డాక్టర్ ప్రతాప్ సీ రెడ్డి బంగారు పతకాలు ప్రదానం చేశారు. అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో హైద రాబాద్ జూబ్లీహిల్స్‌లోని అపోలో హాస్పిటల్స్‌లో కాన్వొకేషన్ వేడుక నిర్వహించారు. ఈ వేడు కలో పోస్ట్ గ్రాడ్యుయేట్ బ్యాచ్ 2020, అండర్ గ్రాడ్యుయేట్ బ్యాచ్ 2017 విద్యా ర్థులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా (పీహెచ్ఎఫ్ఐ) మాజీ అధ్యక్షుడు, కార్డి యాలజీ మాజీ హెచ్వోడీ ఏఐఐఎంఎస్, న్యూఢిల్లీ, ప్రొఫె సర్ కే శ్రీనాథ్ రెడ్డి పట్టాలు అందజేశారు. అపోలో హాస్పి టల్స్ గ్రూప్ వ్యవస్థాపకుడు, చైర్మెన్ డాక్టర్ ప్రతాప్ సీ రెడ్డి అధ్యక్షత వహించారు. గౌరవ అతిథులుగా అపోలో హాస్పి టల్స్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ ప్రీతారెడ్డి, అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి విచ్చేశారు. ఏఐఎంఎస్ఆర్ సీవోవో అపర్ణారెడ్డి అతిథులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వంద మంది అండర్ గ్రాడ్యుయేట్లు, ముప్పై మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు పట్టాలు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సంగీతా రెడ్డి మాట్లాడుతూ ఇది చాలా ప్రత్యేకమైన రోజు అన్నారు. ఇది మీ జీవితంలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని అన్నారు.

వెంగళరావు నగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పాదయాత్ర



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, జూబ్లీహిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపినాథ్ మంగళవారం వెంగళ్రావునగర్ డివిజన్ కార్పొ రేటర్ దేదీప్యరావుతో కలిసి ఎన్నికల ప్రచార పాదయాత్ర చేశారు. ఈ సం దర్భంగా యాదగిరినగర్ నుండి వీడియో గల్లీ, తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహిస్తూ, ఓటర్లను కలిసి బిఆర్ఎస్ ప్రభుత్వ పనితీరు నియో జకవర్గంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన కరపత్రాలు వెంగళ్రా వునగర్ డివిజన్ ప్రజలకు అందజేసారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోకి ముగ్దులై 10 మంది సభ్యులు సాఫ్‌వేర్ జాబ్ హోల్డర్స్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రచారానికి స్థానిక ప్రజలు బ్రహ్మారథం పట్టారు. ప్రచారానికి పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ కు పూర్తి మద్దతు తెలుపుతూ ప్రచారాన్ని విజయవంతం చేసారు. డివిజన్ నాయకులు, డివిజన్ స్థాయి బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంబటి రామకృష్ణ, చిన్న రమేష్, వేణు, సత్య, శ్యామ్ రావు, బంటియాదవ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓయూ విద్యార్థి నేత నాగరాజు దరఖాస్తు



నవతెలంగాణ-ఓయూ

వై ఎన్ ఆర్ తెలంగాణపార్టీ కోదాడ నియోజకవర్గ ఎమ్మె ల్యే అభ్యర్థిగా ఓయూ విద్యార్థి నేత నాగరాజు మంగళవా రం దరఖాస్తు చేసుకున్నారు. మునగాల మండలం రేపాల గ్రామానికి చెందిన కమ్యూ నిస్టు నాయకురాలు సోమ పంగు అక్కమ్మ రామయ్యల కుమారుడు సోమపంగు నాగరాజు అలియాస్ నాగేంద్రబాబు ప్రస్తుతం ఓయూలో డిపార్టుమెంట్ ఆఫ్ బిజినెస్ మేనే జ్మెంట్‌లో పిహెచ్డి విద్య ను అభ్యసిస్తూ వైఎస్ఆర్ తెలం గాణ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతు న్నారు. చిన్నతనం నుంచి విద్యార్థి ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించి కమ్యూ నిస్టు నేపథ్యం నుంచివచ్చిన నాగరాజు మొదట ప్రజా నాట్య మండలి, ఎస్ఎఫ్ఐ సంఘాలలో పనిచేశారు. ఆ తరు వాత 2007 ఓయూలో అడుగు పెట్టిన అనంతరం 2009 లో ప్రారంభమైన తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియా శీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిలకు ప్రధాన అను చరుడుగా కొనసాగు తూ పార్టీలో ఒక నిజాయితీ నిబద్ధత గల వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకు న్నాడు.ఇప్పుడు విద్యార్థి ఉద్యమ నేతగా ప్రజలు ఆశీర్వాదం కోరుతూ షర్మిల ఆదేశాలతో కోదాడ నియో జకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్రకార్యాలయం లో దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

తెలంగాణ ద్రోహి రేవంత్‌రెడ్డి

- అమరవీరుల స్థూపన్ని తాకే నైతిక అర్హత నీకు లేదు
- డా.తుంగ బాలు



నవతెలంగాణ-ఓయూ

అమరవీరుల స్తూపం తాకే అర్హత రేవంత్‌రెడ్డికి లేదని ఆనా డు తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది అమరవీరులను పొట్టన పెట్టుకున్న పార్టీ కాంగ్రెస్ అమర వీరుల స్థూపన్ని తాకితే అమరవీరుల ఆత్మ క్షో భిస్తుందన్నారు. తెలంగాణ ప్రజలు రేవంత్‌రెడ్డి మాయలో పడొ ద్దని, 60 సంవత్సరాలనుండి ఏమి చేయ ని కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అధికారంలోకి వస్తే 6గ్యారం టీలు ఇస్తామని మరోసారి ప్రజలను మభ్యపెడుతున్నారని బీఆర్ ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు అన్నారు. కర్ణాటకలో 5గ్యారంటీలు ఇచ్చి అధికారం వచ్చిన తరువాత ఒక గ్యారంటీ కూడా అమలు చేయలేని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, రేవంత్ రెడ్డి జీవితం అంత మోసా లు కుట్రలు కుత ంత్రాలు కూడుకున్నదని ఆయన అన్నారు. ప్రజలు రేవం త్ మాయమాటలు నమ్మకుండా కేసీఆర్ వెంట నడిచి మరోసారి మన ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం తీసుకువచ్చి రేవంత్‌రెడ్డి లాంటి దొంగలకి గుణపాఠం చెప్పాల్సిన స మయం ఆసన్నమైందని ఈ సందర్భంగా తెలియజేశారు.

పైళ్ల నవీన్‌రెడ్డికి ఓయూ డాక్టరేట్.. పలువురు ప్రశంసలు



నవతెలంగాణ-ఓయూ

యాదాద్రి జిల్లా వలి గొండ మం డలం, సుంకి శాల గ్రామానికి చెందిన పైళ్ల నవీన్‌రెడ్డికు ఉస్మాని యా విశ్వవిద్యా లయం డాక్టరేట్‌ను ప్రదానం చేశా రు. రాంరెడ్డి, భారతమ్మ వ్యవసాయ కుటు ంబానికి చెందిన కుటుంబం నుండి వచ్చిన నవీన్ రెడ్డి జాతీయ స్థాయిలో జరిగే సియఎ ఐఆర్ పరీక్షల్లో ర్యాంకు సాధించి ఓయూలో రసా యన శాస్త్ర ప్రొ.కుతాటి భాస్కర్ ఆధ్వర్యంలో పరిశో ధనలు చేశారు. ఇటీవల రసాయన శా స్త్రానికి చెందిన "స్పెక్ట్రోఫోటోమెట్రిక్ డిటెర్మినేషన్ ఆఫ్‌డ్రగ్స్‌అండ్ ఫార్మా స్యూటికల్ బై యూసింగ్ ఫోలిన్ సియో కాల్టె, పొటాషియం పెర్మాంగనేట్ ఆక్సిడై జింగ్ రియేజెంట్స్" అనే అంశంపై ప్ర యోగాత్మక పరిశీలనా గ్రంథాన్ని విశ్వ విద్యాలయానికి అందజేశారు. నవీన్‌రెడ్డి ప్రస్తుతం మేడ్చల్ జిల్లాలో డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వర్తిస్తూనే మరోవైపు డాక్టరేట్ సాధించడం పట్ల భార్య అనూష, కుటుంబ సభ్యులు, అధ్యా పకులు, గ్రామస్థులు,సహ ఉద్యోగు లు,సిబ్బంది, ఆనందం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యార్థి ఉద్యమకారులకు టికెట్లు ఇవ్వాలి : వినోద్ కుమార్



నవతెలంగాణ-ఓయూ

కోట్ల రూపాయలు ఉన్నవాళ్లకే ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకుంటే తెలంగాణ రాష్ట్ర సాధనలో అత్యంత కీలక భూమిక పోషించిన విద్యార్థి ఉద్యమకారులకు న్యాయం ఎలా జరుగుతుందని ఉస్మానియా తెలంగాణ విశ్వవిద్యాలయాల మాజీ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ లా ప్రొ. గాలి వినోద్ కుమార్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎంతో కీలక పాత్ర పోషించిన విద్యార్థి ఉద్యమకారులకు అన్ని పార్టీలు టికెట్లు ఇచ్చి పార్టీలే డబ్బు ఖర్చు పెట్టి వారిని గెలిపించాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల పోరాట ఫలితంగా వందలాది విద్యార్థి ఉద్యమకారుల బలిదానాల త్యాగంతో ముఖ్యంగా తెలంగాణ సమాజంలో 93 శాతం గా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ మహిళల పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణలో ఏడు శాతం జనాభా లేని అగ్రవర్ణాలు ము ఖ్యంగా ఐదు శాతం జనాభా లేని వెలమ రెడ్డిలు అధికా రం కోసం కొట్లాడుకుంటున్నాయన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బహుజన తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులకు ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చి వారే గెలిపించాలని ఆయన అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు.

ఘనంగా నాయీ బ్రాహ్మణ జన సంస్థ తృతీయ వార్షికోత్సవం

- పలువురికి నాయి బ్రాహ్మణ ప్రతిభా పురస్కారాల ప్రదానం



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ఎవరైనా వారి కులంతో కాకుండా ఉన్న ప్రతిభను మెరుగు పెట్టుకుంటూ సమాజానికి ఆ ప్రతిభను ప్రదర్శించిన వారే గౌరవింపబడతారని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ సూర్య పల్లి సారంగపాణి అన్నారు. మంగళవారం హనుమాన్ టికిడిలోని బీసీ సాధికారత భవన్‌లో నాయీ బ్రాహ్మణ జన సంస్త తతీయ వార్షికోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన నాయి బ్రాహ్మణ జన సంస్థ ప్రతిభ పురస్కారాల ప్రదానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ధన్వంతరి మంగలి కులస్తుల దైవమని తెలిపారు. సమాజంతో పోటీ పడుతూ అన్ని రంగాల్లో నాయి బ్రాహ్మణులు ఎదగాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ఎల్ రాంబాబు మాట్లాడుతూ.. పని నే దైవంగా భావిస్తూ కషి చేస్తే జీవితంలో ఎదగడం ఖాయమన్నారు. ప్రముఖ సిని మా హీరో రామ్‌కి మాట్లాడుతూ.. ఇప్పటికీ మన సమా జంలో కుల వివక్ష ఉందన్నారు. ఎంత వివక్ష ఉన్నప్పటికీ అంతా ఎక్కువగా కషి చేయాల్సిన బాధ్యత చిన్న కులాలకు ఉందన్నారు. ప్రముఖ అడ్వకేట్ లింగం నారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు ఏవి వచ్చినా చిన్న కులాలకు పెద్దగా ఒరిగింది ఏమీ లేదని అన్నారు. మనమంతా ఐక్యంగా ముందుకు సాగితేనే రాజ్యాధికారం చేజిక్కుతుందన్నారు. ప్రొఫెసర్ సావిత్రి మాట్లాడుతూ.. ఇప్పటికీ మన కులస్తులు చాలామంది ఆర్థికంగా వెనుకబడి ఉన్నారన్నారు. ఏ రంగంలో అవకాశాలు లభిస్తే ఆ రంగంలోని కషిచేసి ఆర్థికంగా నిలదొక్కుకొని కళల వైపు మొగ్గుచూపాలన్నారు. చీకటి వెలుగు పత్రిక సంపాదకులు కంది సూర్యనారాయణ మాట్లాడుతూ.. మన కులస్తుల్లో ప్రతిభావంతులను గుర్తించి పురస్కారాలు ఇవ్వడం శుభ పరిణామం అన్నారు. సైకాలజిస్ట్ సుధాకర్ మాట్లాడుతూ.. కషి ఉంటే మనుషులు ఋషులవుతారని మనమంతా కషిని నమ్ముకొని ఎదగాలన్నారు. నాయి బ్రాహ్మణ జన సంస్థ గౌరవ సలహాదారులు డాక్టర్ రాపోలు సుదర్శన్, అధ్యక్షులు శ్రీధర్ మురహరి, ఉపాధ్యక్షులు డాక్టర్ సుశీల్ కుమార్, సహాయ కార్యదర్శి సదానందం, ఓ శ్రీనివాస్, వి ఎఫ్ ఓ రాకేష్, దుర్గాప్రసాద్, పెద్ద ఎత్తున నాయి బ్రాహ్మణ తదితరులు పాల్గొన్నారు.

లాస్య నందితను భారీ మెజారిటీతో గెలిపించాలి



నవతెలంగాణ-కంటోన్మెంట్

బీఆర్ఎస్ పార్టీ కంటోన్మెంట్ నియోజకవర్గం అభ్యర్థి లాస్య నందితను భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి తలసాని యాదవ్, పిలుపునిచ్చారు. మంగళవారం లియో ప్యాలెస్ కంటోన్మెంట్ నియోజకవర్గం కార్యకర్తల వ్యక్తితో సమావేశాన్ని నిర్వహించారు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, దిశా నిర్దేశం చేశారు. ప్రతి వార్డుకు 20 మందితో కమిటీ వేస్తామని, మరి అదే విధంగా నియో జకవర్గం వ్యా ప్తంగా 27 మందితో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. రేపటి నుండి కంటిన్యూ నియో జకవర్గంలోని 8 వార్డులలో పార్టీ కార్యాలయం ప్రారంభం చేయాలని బోర్డు మాజీ సభ్యులకు తెలిపారు.లాస్య నందిత మాట్లాడుతూ ఎమ్మెల్యే సాయన్న లాగే ప్రజల పక్షాన ఉండి, ప్రజలకు సేవ చేస్తానని, తనకు ఒక అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బేవరేజేస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నాగేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ గడ్డపై మ రొక్కసారి బీఆర్ఎస్ జండా ఎగరవేయాలని, లాస్య నం దితను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్ర మంలో బోయిన్ పల్లి అంబేద్కర్ కూరగాయల మార్కెట్ చైర్మన్ హారిక ఆనంద్ బాబు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బోర్డు మాజీ సభ్యులు, వివిధ వార్డుల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ వైఫల్యంతో యువకుడు ఆత్మహత్య

నవ తెలంగాణ-ఓయూ


ప్రేమ వైఫల్యంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై రవి తెలిపిన వివరాల ప్రకారం ఆదిలాబాద్ రామ్‌నగర్‌కి చెందిన శ్రీరామ్ (23) అనే యు వకుడు మాణికేశ్వరీనగర్లో అద్దెకు ఉంటూ సిటీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. ఇటీవలే పీజీ ప్రవేశ పరీక్షలో కాకతీయ యూనివర్సిటీ సీటు వచ్చిన ప్పటికీ ఇంకా చేరలేదు. సోమవారం మధ్యాహ్నం నుంచి ఎంత పిలిచినా తలుపు తీయకపోవడంతో సందేహం వచ్చిన ఇంటి యజమాని శ్రీరామ్ తండ్రికి సమాచారం అం దించాడు. శ్రీరామ్ స్నేహితుడిని అక్కడికి పంపించగా, వా రు పోలీసులకు సైతం సమాచారం అందించారు. తలు పులు పగలగొట్టి లోపలికివెళ్లగాశ్రీరామ్ ఉరేసుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. పోలీసులు మృతదే హాన్నిగాంధీ ఆస్పత్రికి తరలించారు.కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అత్యవసర చికిత్సకు ట్రామా ప్రాణం పోస్తుంది

- డీసీపీ పీ.శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-బంజారా హిల్స్

అత్యవసర చికిత్సకీ ట్రామా ప్రాణం పోస్తుందని, స్టార్ ఆస్పత్రి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ హైదరాబాద్‌లోని అత్యవసర చికిత్స అందించి ప్రాణాలు కాపాడే అతిపెద్ద ట్రామా సెంటర్‌నూ సోమవారం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్,సైబరాబాద్ పీ శ్రీనివాస్‌రెడ్డి, స్టార్ ఆస్పత్రి ఎండి మన్యం డాక్టర్ గోపీచంద్‌తో కలిసి ప్రారంభించారు. అత్యవసర పరిస్థితి విధులు నిర్వహిస్తున్నవారు అత్యవసర చికిత్స కొడుకు నగరంలోనే అనేక ఉన్న సైబరాబాద్‌లోని అతిపెద్దదైన ట్రామా సెంటర్‌ని ప్రారంచడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుం దని, ప్రమాదం జరిగిన సమయంలో అధునాతన వైద్య సేవలను అందించడం కోసం ఈ సదుపాయాన్ని కల్పించడానికి స్టార్ ఆస్ప త్రి యాజామాన్యం ముందడుగు వేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ గోపీచంద్ మాట్లాడుతూ ఎగ్జిట్ నంబర్ 19 నానక్‌రామ్‌గూడ వద్ద సౌకర్యవంతంగా నెలకొని ఉన్న స్టార్ హాస్పిటల్స్ ట్రామా సెంటర్ మొత్తం హైదరాబాద్ ప్రాంతం, నగరాన్ని సందర్శించే వారికి యాక్సెస్‌ను అందిస్తుందనీ ఈ వ్యూ హాత్మక స్థానం త్వరగా స్పందించే సమయాలను నిర్ధారిస్తుందనీ తక్షణ వైద్య సహాయం అవసరమయ్యే వ్యక్తులకు ఇది ఒక ము ఖ్యమైన లైఫ్‌లైన్‌గా చేస్తుందనీ తెలిపారు. స్టార్ ఆస్పత్రి ఫైనా న్షియల్ డిస్ట్రిక్ట్, ట్రామా సెంటర్, ట్రామా ఎమర్జెన్సీ కేర్‌లో అత్యంత ప్రత్యేకమైన నైపుణ్యం అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల బృందం ద్వా రా బలోపేతం చేయబడిందనీ రౌండ్-ది-క్లాక్ పనిచేస్తోందన్నారు. ట్రామా కేర్ అండ్ ఎమర్జెన్సీ కేర్ టీమ్ విస్తృత శ్రేణి వైద్య అత్యవసర పరిస్థితులను నిర్వహించడానికి అమర్చబడిందని సూచించారు. అవసర సమయంలో 918536853853లో నేరుగా ట్రామా సెంటర్‌ను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ట్రామా కేర్ టీమ్లో ఆర్థోపెడిక్ సర్జన్లు డాక్టర్ శశికాంత్ జి,డాక్టర్ వేద ప్రకాష్, డాక్టర్,ప్రవీణ్ మేరెడ్డి,డాక్టర్ భరత్ కుమార్ నారా, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ ఆదిత్య చౌదరి, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరా లజిస్ట్,డాక్టర్ పి.విశ్వక్ సేనా రెడ్డి,న్యూరో సర్జన్,డాక్టర్ అనీల్ కుమార్,న్యూరోసర్జన్ డాక్టర్ రాజేష్ వాసు,ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ విష్ణు వర్ధన్ రావిల్లా, "స్టార్ ఆస్పత్రి ట్రామా సెంటర్ హైదరా బాదులో పాల్గొంటారని తెలిపారు.





మహిళా కండక్టర్ మృతి బాధాకరం : డీఆర్ఎం విజయ్ భాను



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

కండక్టర్ శ్రీవిద్యా మృతి చెందడం ఎంతో కలతగా ఉందని ఈ విషయం తనను ఎంతో బాధించిందని డీఆర్ఎం విజయ్ భాను అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 'శ్రీవిద్య కుటుం బానికి ప్రభుత్వం తరపున తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం నిబంధనల మేరకు వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం లేక నష్టపరిహారం వచ్చే విధంగా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. ఇక మహిళ కండక్టర్ల రక్షణకు, విధులకు ఎలాంటి ఆటంకం, ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటాం. మూడు షిఫ్ట్ లు డ్యూటీ చేయాలని ఎప్పుడూ ఒత్తిడి చేయలేదు. విధి నిర్వహణలో వారికి ఎలాంటి ఇబ్బందులు పెట్టలేదు. మా డీఎం విధుల తనిఖీ లో భాగంగా రూట్ నెం 72 బస్సు మూడు స్టాపులను స్కిప్పింగ్ చేయడం గమనించి ఇలా జరగకుండా ఇక నుంచి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు తప్ప ఎలాంటి ఇబ్బందులకు గురి చేయలేదు. హాజరు కూడా వేశాము. ఏదేమైనా మహిళా కండక్టర్ ఆత్మహత్యకు పాల్పడం చాలా బాధాకరం, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమిష్టిగా సిబ్బందితో కలిసి సంస్థ పురోభివృద్ధికి కృషి చేస్తాము.

మహిళా కండక్టర్ ఆత్మహత్యతో కార్మికుల ఆందోళన

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

అధికారుల వేధింపులకు ఓ మహిళా కండక్టర్(కార్మికురాలు) ఈ నెల 12న మందు గోళీలు మింగి ఆత్మహత్య కు పాల్పడిందని కార్మిక నాయకుల ఆరోపిస్తున్నారు. వివరాలలోకి వెళ్ళితే.... రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్, పెద్ద అంబర్ పేట మున్సిపల్ పరిధిలోని తట్టిఅన్నారంలో ఉన్న బండ్ల గూడ డిపోలో గత 12-14 సంవత్సరాలు గా ఎల్బీనగర్ ,మన్సూరా బాద్ లో నివాసం ఉండే గంజి శ్రీవిద్యా ఆర్టీసీలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. కండక్టర్ శ్రీ విద్యా అబ్జల్ గంజ్ నుంచి నాగోల్ జై పూర్ కాలనీకి రూటు నెం 72 డ్యూటీ నిర్వహించారు. అయితే రూటులోని చివరి మూడు స్టాపులను స్కిప్పింగ్ చేశారంటూ డీఎం తనిఖీలో బయట పడినట్టు తేల్చడం తో మూడు రోజులు విధులకు అవకాశం కల్పించకుండా హెూల్డింగ్ లో ఉంచడంతో మానసిక ఆందోళనకు గురైన కండక్టర్ శ్రీవిద్యా మందు గోళీలు వేసుకుని ఆత్మహత్య యత్నానికి పాల్పాడగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు కార్మికుల ఆధ్వర్యంలో మంగళవారం డిపో ఎదుట ఆందోళనకు దిగారు. దాంతో నాగోల్ పోలీసు స్టేషన్ సీ.ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు రంగంలోకి దిగి తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళా కండక్టర్ లు మాట్లాడుతూ ఆర్టీసీ అధికారుల వేధింపులకు భరించలేక ఆత్మహత్య చేసుకున్న శ్రీవిద్యకు న్యాయం చేయాలంటూ అధికారులను నిలదీశారు. సీ.ఐ(చీఫ్ ఇన్స్పెక్టర్) శాలిని, 141 చార్టర్ అధికారి చారిని వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. శాలిని ఓ మహిళా అధికారి అయిఉండి కూడా మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. డిపోలో సుమరుగా 61 మంది మహిళా కండక్టర్ లు విధులు నిర్వహిస్తున్నారని, మహిళలు అని కూడా చూడకుండా విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవరిస్తూ డే, నైట్ డ్యూటీలు వేస్తూ వేధిస్తున్నారని వాపోయారు. అధికారుల వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ అధికారుల వేధింపులకు ఆత్మహత్య కు పాల్పడిన శ్రీవిద్యా కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఆందోళన కొనసాగుతుందని భీష్మించుకొని కూర్చున్నారు. కండక్టర్ విధులకు ఆటంకాలు కలకుండా,చీటికీ మాటికి మమ్ములను వేదించకుండా లిఖిత పూర్వకంగా హామీ ఇస్తేనే ఆందోళన ను విరమించుకుంటామని రోడ్డు పై బైఠాయించారు. దాంతో అధికారులు ఎట్టకేలకు ముందుకు వచ్చి కార్మికుల సంక్షేమ కోసం కృషి చేస్తానని, ఇక పై మహిళా కండక్టర్‌లను ఎవ్వరు ఇబ్బందులకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని డిప్యూటీ ఆర్ ఎం విజయ్ భాను, మరో డిప్యూటీ ఆర్ ఎం (మెకానికల్ మెయింటనెన్స్) జగన్‌లు హామీనిచ్చారు. దింతో ఆందోళన సద్దుమణిగింది.



మీర్‌పేట్‌లో రైజింగ్ స్టార్ సొసైటీ సమావేశం

- ఆరు అంశాలపై తీర్మానాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రంగారెడ్డి జిల్లా మీర్‌పేట్‌లో రైజింగ్ స్టార్ సొసైటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. సొసైటీ అధ్యక్షులు వీ.అరుణ్‌కుమార్, ఉపాధ్యక్షులు బీ.రాముడు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. సభ్యులు అక్సిడెట్స్ లేదా మరణిస్తే వారికి బెనిషిట్స్ అందజేయాలి. కొత్త ప్రాజెక్టును ప్రారంభించడం, నిధులు సమీకరించడం. గ్రూప్ ఇన్సూరెన్స్ సభ్యులందరికీ కల్పించడం. కొత్త ఇన్వేస్టర్లను సమకూర్చుకోవడం. సొసైటీ అభివృద్ధికి కమిటీలు ఏర్పాటు చేయడం. అర్హులకు ఉపాధి అవకాశాలు కల్పించడం. ఆరు అంశాలపై తీర్మాణాలు చేశారు. ఈ సమావేశంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

అంజన్‌కుమార్‌కు సన్మానం



నవ తెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎం.అంజన్ కుమార్ యాదవ్ పేరు ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణులు ఆయనకు సన్మానాలు చేపట్టారు. ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పులి సందీప్ గౌడ్ ఆధ్వర్యంలో అంజన్ కుమార్ యాదవ్‌కు శాలువాలు కప్పి మంగళవారం సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ గౌడ్, రజనీకాంత్, షోయల్, బన్ని గౌడ్ తదితరులున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కఠిన చర్యలు

-అబిడ్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని అబిడ్స్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ రవి కుమార్ అన్నారు. అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వ హించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 29 మంది మందు బాబులను మంగళవారం నాం పల్లిలోని కోర్టులో ట్రాఫిక్ పోలీసులు హాజరుపరి చారు. న్యాయ మూర్తి ఒకరికి నాలుగు రోజుల జైలు శిక్ష, ముగ్గురికి రెండు రోజుల జైలు శిక్ష విధించారు. 29 మందికి మొత్తం ఫైన్ 62100 ఫైన్ వేసినట్లు తెలిపారు.

ప్రవల్లిక ఆత్మహత్యను ప్రభుత్వం తప్పుదోవ పట్టిసోంది

- విద్యారంగాన్ని ఎలా అభివృద్ధి చేస్తారో పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పాలి
- పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రవల్లిక ఆత్మహత్యను ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోందని పీడీఎస్‌యూ జాతీయ నేత నాగేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకష్ణ తెలిపారు. పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ సమావేశం మంగళవారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి జాతీయ నేత నాగేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకష్ణ, కార్యదర్శి అజాద్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాల్లో పూర్తిగా విఫలమైందని, గ్రూప్ 1 పేపర్ లికేజీ రెండవ సారి నిర్వహణ సరిగ్గా లేక వాయిదా వేయడం, గ్రూప్ 2 రెండు సార్లు వాయిదా వేయడం, డీఎస్సీలో తక్కువ ఉద్యోగాలతో మోసం చేయడం ఇట్లా అనేక ప్రభుత్వ లోపం వలన ఎన్నో ఏండ్లు చదివి ఉద్యగం రాదనే నిరాశతో,భయంతో ప్రవళిక అనే అమ్మాయి ఆత్మహత్య చేసుకుంటే దాన్ని పోలీసులు, మంత్రి కేటీఆర్ తప్పుదోవ పట్టించారన్నారు. అమ్మాయి చావుకు లేనిపోని కారణాలతో మాట్లాడుతున్నారన్నారు.. ప్రవల్లిక మరణానికి ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊతమిచ్చే నిర్ణయాలు తీసుకొంటున్నారాన్నరు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రయివేటు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేందర్, అనిల్, భాస్కర్, సహాయ కార్యదర్శి సాయి కుమార్ కోశాధికారి సురేష్ రాష్ట్ర నాయకులు సుమంత్, మహేందర్ గణేష్,హరీష్,అసూర్, అనిల్,పవిత్ర, కావ్య,అజయ్,రాకేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

'వట్టినాగులపల్లి భూములను ప్రక్షాళన చేయాలి

- అప్పుడే దీర్ఘకాలిక భూ సమస్య పరిష్కారం అవుతుంది
- తమకు న్యాయం జరగకపోతే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వెయ్యి మంది స్వతంత్ర అభ్యర్థులతో పోటీ
- రాష్ట్ర మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్‌రెడ్డి పేర్లు చెబుతూ భూకబ్జాలు
- శంకర్ హిల్స్ ఫ్లాట్ కొనుగోలుదారుల సంక్షేమ సంఘం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, వట్టినాగులపల్లి గ్రామంలో గల 460 ఎకరాల భూములను వెంటనే ప్రక్షాళన చేయాలని, అప్పుడే దీర్ఘకాలికంగా ఉన్న భూ సమస్య పరిష్కారం అవుతుందని శంకర్ హిల్స్ ఫ్లాట్ కొనుగోలుదారుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం అధ్యక్షురాలు సువర్ణ రెడ్డి, కార్యదర్శి కృష్ణారెడ్డి, సభ్యులు గోపాల్ రెడ్డి, రవికుమార్, లక్ష్మి తదితరులు కలిసి మాట్లాడుతూ వట్టినాగులపల్లి గ్రామంలోని 460 ఎకరాల భూమిని గత 40 ఏళ్ల క్రితం 8 ఉమ్మడి కుటుంబాల యజమానుల నుంచి కొనుగోలు చేసి శంకర్ హిల్స్ ఫ్లాట్ కొనుగోలుదారుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు.ఆ భూమిని ఒక్కొక్కరికి 500 గజాల చొప్పున 3,328 ప్లాట్స్ గా చేసి పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ లో తమ ప్లాట్స్ వ్యవసాయ భూమిగా మారాయని, దీంతో గతంలో తమకు భూమిని విక్రయించిన యజమానులు భూకబ్జాదారుల అండదండలతో ఇతరులకు విక్రయిస్తున్నారని ఆరోపించారు.రాష్ట్ర మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి పేర్లు చెబుతూ భూకబ్జాదారులైన జైహింద్ రెడ్డి, ఎల్.వి.సుబ్బారెడ్డి, మెగా కృష్ణారెడ్డిలకు చెందిన వందలాది మంది గుండాలు ఫ్లాట్స్ లోకి తమను వెళ్లనీయకుండా వారు అక్రమంగా చొరబడి తమపై దాడికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై తాము హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని, కోర్టు తీర్పు తమకు అనుకూలంగా వచ్చిందని, కానీ ప్రభుత్వ అధికారులు, పోలీసులు, భూకబ్జాదారులతో కుమ్మక్కై, కోర్టు ధిక్కరణకు పాల్పడుతూ తమకు మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి అండదండలు ఉన్నాయంటూ బెదిరింపులకు గురి చేస్తూ భౌతిక దాడులకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు.తమ ప్లాట్ల విషయంలో ప్రభుత్వ వెంటనే న్యాయం చేయకపోతే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి 1,000 మంది స్వతంత్ర అభ్యర్థులతో పోటి చేస్తామని వారు హెచ్చరించారు.ఈ విషయంపై త్వరలోనే రాష్ట్రపతి, జాతీయ ఎన్నికల కమిషన్, రాష్ట్ర గవర్నర్ లకు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

ఎన్నికల్లో పోటీ చేస్తాం, సత్తా చాటుదాం..

- భీమ్‌రావ్ యశ్వంత్ అంబేద్కర్



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

బాబా సాహెబ్ అంబేద్కర్ స్థాపించిన భారతీయ రిపబ్లికన్ పార్టీ రాబోయే తెలంగాణ శాసనసభ ఎన్నికలలో పోటీ చేసిసత్తా చాటాలననే దఢ సంకల్పంతో, ఉద్దేశంతో ముందడుగు వేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర స్థాయి సమావేశం హైదరాబాద్‌లోని ఏవీ కళాశాలలో పార్టీ కార్యకర్తలతో భారతీయ రిపబ్లికన్ పార్టీ తెలంగాణ శాఖ విస్తత స్థాయి సమావేశం ఏర్పాటు చేసింది. ముఖ్య అతిథిగా అంబేద్కర్ మనవడు , భారతీయ రిపబ్లిక్ పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్. భీమ్‌రావ్ యశ్వంత్ అంబేద్కర్ హాజరయ్యారు. పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ప్రముఖ న్యాయవాది, సంఘ సేవకుడు, ధార్మికవేత్త, రాజకీయ వేత్త ఐన డాక్టర్. ఎ.వి స్వామిని, పార్టీ జాతీయ అధ్యక్షుడు భీమ్‌రావ్ యశ్వంత్ అంబేద్కర్ నియమించారు. ఈ సందర్భంగా భీమ్‌రావ్ యశ్వంత్ అంబేద్కర్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తెలంగాణలో తమకు పట్టున్న అన్ని స్థానాల్లో బలమైన అభ్యర్థులను నిలబెట్టి పోటీ చేసి 15 నుంచి 20 స్థానాల్లో విజయం తప్పక సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థులను త్వరలోనే ప్రకటించి, ఆయస్థానాలలో భారీ బహిరంగ సభలు సమావేశాలు ఏర్పాటు చేసి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా మెరుగైన సమాజం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసిన వందలాది కార్యకర్తలకు పార్టీ కండువాను కప్పి పార్టీ లోకి బీమ్ రావు వసంత్ అంబేద్కర్ స్వాగతించారు. పార్టీ తెలంగాణ నూతన అధ్యక్షుడు ఎ. వి. స్వామి మాట్లాడుతూ,హై కమాండ్ ఆదేశాలు మేరకు రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల అభివద్ధి కో సం కషిచేసి, ఎన్నికల్లో పోటీ చేసి తప్పక విజయం సాధి ంచి చట్ట సభలో అడుగు పెడతామని తెలియజేశారు. ప్ర ముఖ సంఘ సేవకురాలు డాక్టర్ సుధారాణి నేత త్వంలో మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పార్టీలో చేరారు. ఈకార్యక్రమాన్ని డాక్టర్ మేజర్ చంద్రకాంత్ నిర్వహించారు.

కొత్త రాజకీయ సంస్కృతిని నెలకొల్పుతాం

- రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బి.పురుషోత్తం
- సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ కమిటీ ఆవిర్భావం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

సామాన్య ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, కొత్త రాజకీయ సంస్కృతిని నెలకొల్పేం దుకు సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ కమిటీ కృషి చేస్తుందని ఎస్.పి.ఐ తెలంగాణ రాష్ట్ర నూతన వ్యవస్థాపక అధ్యక్షులు బోద్రామోని పురుషోత్తం వెల్లడించారు.ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం, ఉపాధి ప్రజలకు అందించడమే ఎస్.పి.ఐ లక్ష్యం అని తెలిపారు.మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో 'సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ కమిటీ' ఆవిర్భావ సభ జరిగింది.ఈ సభకు ఆర్.ఝాన్సీ అతిథులను వేదికపైకి ఆహ్వానించగా, ఈ. రాజేష్ సభాధ్యక్షులుగా వ్యవహరించారు.దాదాపు 33 జిల్లాల నుండి హాజరైన ప్రతినిధులు బోద్రామోని పురుషోత్తంను నూతన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన మాట్లాడుతూ జయప్రకాశ్ నారాయణ్ వంటి గొప్ప సోషలిస్ట్ నాయకులు 1934లో సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా స్థాపించారని, ఇప్పటికి భారత ఎన్నికల కమిషన్ గుర్తింపుతో జాతీయ రాజకీయ పార్టీగా కొనసాగుతుందని, రాష్ట్రంలో ఎస్.పి.ఐ రాష్ట్ర కమిటీ ఇప్పటి వరకు ఏర్పడలేదని, సోషలిస్ట్ భావాలూ కలిగిన సమూహాలు అన్ని కలసి నేడు తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఎస్.పి.ఐ రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మొత్తం 33 జిల్లాలలో కమిటీలు నియమించామని, మూల స్థాయి నుండి పార్టీని బలోపితం చేస్తున్నా మని, త్వరలో రైతు, మహిళా, విద్యార్థి, యువజన విభాగాలను ఏర్పాటు చేస్తా మ ని తెలిపారు. రైతులకు న్యాయం, నీరు, భూమి, అటవీ వనరులపై ఆదివాసీలకు సార్వభౌమాధికారం, జాతీయ వేతన విధానం, జాతీయ ఆహార భద్రత, సమగ్ర సామాజిక భద్రత కోసం భవిష్యత్తులో బలమైన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో 10 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎస్.పి.ఐ కు బలమైన అభ్యర్థులు ఉన్నారని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాస్వామ్య, సామ్య వాద భావాలు కలిగిన రాజకీయ పార్టీలతో కలసి రాష్ట్రంలో 10 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎస్.పి.ఐ అభ్యర్థులు పోటీ చేస్తారని ఆయన ప్రకటించారు.ఈ సభలో ఎస్.పి.ఐ నేతలు బి.సుజాత, ఎస్.కె.ఆడమ్, కె.నరసింహ, మారం రామస్వామి, వెంకట్ స్వామి, సురేష్ పటేల్, సంధ్యారాణి, భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

దేవస్థాన సేవా సమితి నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రుల్లో మూడో రోజు శ్రీమహాగౌరి దేవి గా మహంకాళి అమ్మవారు దర్శనమిచ్చారు. అంబర్‌పేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే కార్పొరేటర్ పద్మ రెడ్డి ,మాజీ కార్పొరేటర్లు పి.జ్ఞానేశ్వర్ గౌడ్, కే పద్మావతి దుర్గ ప్రసాద్ రెడ్డి , పి .నారయణస్వామి , ఆలయ కమిటీ అధ్యక్షులు అధ్యక్షులు వై శంకర్ గౌడ్ ,వైస్ చైర్మెన్ గడ్డం లక్ష్మణ్ గౌడ్ గౌడ్ , పి గిరిధర్ గౌడ్ ,వైస్ ప్రెసిడెంట్ రంగంపల్లి రాజు , జనరల్ సెక్రెటరీ బింది మల్లికార్జున్ గౌడ్, కోశాధికారి గడ్డం శ్రీధర్ గౌడ్, సెక్రటరి చంగళి సుధాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరి దొమకొండ కిశోరె, నాయకులు జనగం సతిబాబు గౌడ్, కోటం అనిల్ కుమార్, పి.వెంకటేశ్ గౌడ, డి మహెష్ గౌడ్, దేవుని లక్ష్మణ, జలందర్ , మహేందర్ గౌడ్, సునిల్ గౌడ్, టి శ్రీనివాస్ యాదవ్, జగన్ గౌడ్, బింది శశి గౌడ్ ,ప్రదీప్ గౌడ్ తదితరులు దర్శించుకున్నారు.

కోట్లాది రూపాయలతో ముషీరాబాద్ అభివృద్ధి



నవతెలంగాణ-ముషీరాబాద్

ఏఎమ్మెల్యే చేయలేని విధంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ కోట్లాది రూపాయలతో ముషీరాబాద్ అభివద్ధి చేశారని బీఆర్ఎస్ నాయకులు బొట్టు శ్రీనివాస్ తెలిపారు. సీఎం కేసీఆర్ చేతుల మీదుగా వరుసగా మూడోసారి పార్టీ బీ ఫామ్‌ను అందుకున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్ ,జైసింహాలకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు .నిత్యం ప్రజల్లో ఉంటూ, సమస్యలను తెలుసుకుంటూ అవి పరిష్కారమయ్యే వరకు అధికారులతో చర్చించి ఎమ్మెల్యే ముఠా గోపాల్ పరిష్కరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటికి బీజేపీ కార్యక్రమం



నవతెలంగాణ - ముషీరాబాద్

గాంధీనగర్ డివిజన్‌లో ఇంటింటికీ బీజేపీ కార్య క్రమంలో భాగంగా గాంధి నగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ బీజేపీ నాయకులతో కలిసి పలు బస్తీలలో పర్యటిం చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కేంద్ర సంక్షేమ పథకాలను వివరించారు. ప్రస్తుత ఎమ్మెల్యే ముఠాగోపాల్ నియోజకవర్గాన్ని ఏ విధంగా కూడా అభివద్ధి చేయలేదన్నారు. ప్రభుత్వం అందించిన కోట్లాది రూపాయల నిధులను నియోజకవర్గ అభివద్ధికి సరైన అంశాల కోసం కేటాయించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. దళిత బంధు బీసీ బందు లాంటి పథకాలు కేవలం కార్యకర్తలకు నాయకులకు మాత్రమే అందజేసి ప్రజలను తీవ్రంగా మోసం చేశారన్నారు. కార్యక్రమంలో యువ నాయకులు వినయ్ కుమార్, జి.శ్రీకాంత్,కష్ణ ప్రసాద్,ఉమేష్,సత్తి రెడ్డి,నవీన్ కుమార్,ఆనంద్ రావు,సుధాకర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

బీసీ ముఖ్యమంత్రే మా ఎజెండా

- సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ కే సాధ్యం
- దాసరి అజయ్ కుమార్ యాదవ్
- పొలిటికల్ ఫ్రంట్ 44 మంది ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితా



నవతెలంగాణ-హిమాయత్ నగర్

బీసీ ముఖ్యమంత్రి తమ ఎజెండాగా తమ ఫ్రంట్ ముందుకెళ్తుందని తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ 44 మందితో కూడిన ఎమ్మెల్యే అభ్యర్థుల లిస్టును ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపి, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయం తమ పొలిటికల్ ఫ్రంట్ అని అన్నారు.తెలంగాణలో దొరల పరిపాలనను బొంద పెడుతామని హెచ్చరించారు.తమ పొలిటికల్ ఫ్రంట్ అధికారంలోకి రాగానే బీసీని ముఖ్యమంత్రి చేస్తామన్నారు.తెలంగాణ సొమ్మును సీఎం కేసీఆర్ కుటుంబమే దోచుకుందన్నారు.తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడితే నీళ్లు, నిధులు, నియామకాలు, సామాజిక తెలంగాణ వస్తుందని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్బండ వర్గాల ప్రజలు పోరాటాలు, ఉద్యమాలు చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నరన్నారు. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం దొరల చేతిలో బందీ అయ్యిందన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం వస్తే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని అనుకుంటే కేవలం కల్వకుంట్ల కుటుంబానికే మేలు జరిగిందని విమర్శించారు. పొలిటికల్ ఫ్రంట్ సామాజిక తెలంగాణ సాధనే లక్ష్యంగా పని చేస్తుందన్నారు.జనాభా దామాషా ప్రకారం ఎవరి జనాభా ఎంతో వారికి అంత వాటా అనే నినాదంతో తమ ఫ్రంట్ పని చేస్తుందన్నారు. జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, రాజకీయ, ఉపాధి రంగాలలో అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఏర్పడిందన్నారు.ఈ కార్యక్రమంలో పొలిటికల్ ఫ్రంట్ వైస్ చైర్మన్లు దాసురాం నాయక్, అంసోల్ లక్ష్మణ్, రమానాల లక్ష్మయ్య, కో కన్వీనర్ వలిగి ప్రభాకర్, కోశాధికారి ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్, అధికార ప్రతినిధి డాక్టర్ నరేందర్ పవార్, అంజి యాదవ్, ప్రజా పార్టీ, ఆర్పీఐ, బిఎంపి నాయకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయంలో అన్నదానం



నవతెలంగాణ - ముషీరాబాద్

దసరా దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం ముషీరాబాద్ మహంకాళి దేవాలయంలో అమ్మవారిని శ్రీ కాత్యాయని దేవి రూపంలో అలంకరించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ చైర్మెన్ ఎయిర్‌టెల్ రాజు, అర్చకులు చంద్రమౌళి, ధర్మకర్తలు గంటల రాజు, సదా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముఠా జైసింహ, నర్సింగ్, కొండా శ్రీధర్ రెడ్డి, వై.శ్రీనివాస్, సోమన్, బల్వీర్ కుమార్, వంగల నర్సింగ్ రావు, భాస్కర్ నేత, రామారావు, శంకర్ గౌడ్, టెంట్ హౌస్ శ్రీనివాస్ తదితరులున్నారు.

'న్యాయం జరగకపోతే ప్లాట్లలోనే ఆత్మహత్య చేసుకుంటాం



- మాజీ ఎమ్మెల్సీ కె.ప్రేమ్ సాగర్ రావుపై చర్యలు తీసుకోవాలి
- ఉద్యోగ్, దళిత్ బహుజన్ ప్లాట్ ఓనర్స్ సొసైటీ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

కొన్నేండ్ల క్రితం తాము కొనుగోలు చేసిన ఇండ్ల ప్లాట్లను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న ప్రస్తుత మంచిర్యాల నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్సీ కె.ప్రేమ్ సాగర్ రావుపై వెంటనే చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని ఉద్యోగ్, దళిత్ బహుజన్ ప్లాట్ ఓనర్స్ సోసైటి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. తమకు న్యాయం జరగని పక్షంలో మూకుమ్మడిగా తమ ప్లాట్లలోనే ఆత్మహత్యలకు పాల్పడతామని సొసైటీ ప్రతినిధులు హెచ్చరించారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సొసైటి ప్రధాన కార్యదర్శి జి.గోపాల్ రావు, అధ్యక్షులు వి.వి.సుబ్రహ్మణ్యం, సభ్యులు కె.రహీం దర్ రెడ్డి, కళ్యాణి, సుజాత తదితరులు మాట్లాడారు. మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా, కాప్రా మండలం, వంపుగూడలో 1982లో 62 ఎకరాల భూమిని కొనుగోలు చేసి 300 గజాల చొప్పున 706 ప్లాట్స్ చేయడం జరిగిందన్నారు. ఈ ప్లాట్స్ పై కన్నేసిన మంచిర్యాల జిల్లా మాజీ ఎమ్మెల్సీ కె.ప్రేమ్ సాగర్ రావు ఆ ప్లాట్లలో తాము నిర్మించుకున్న ఇండ్లను తన అనుచరులతో కూల్చివేయించడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా ఆ ప్లాట్స్ ను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జవహర్ నగర్ పోలీసులతో కుమ్మక్కైన ప్రేమ్ సాగర్ రావు తమను ప్లాట్స్ లోకి వెళ్ళనీయకుండా అడ్డుకుంటున్నారని, రెవిన్యూ, పోలీస్ అధికారులు అతనికి వత్తాసు పలుకుతున్నా రని చెప్పారు. ఈ విషయంపై రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర డీజీపీకి, రాచకొండ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.ప్రేమ్ సాగర్ రావు బావమరిది, అతని కొడుకు 20 మంది గుండాలను తమపైకి ఉసికొల్పి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.

హైదరాబాద్‌లో డిస్కౌంట్‌లతో రాయల్ ఓక్ పండుగ ఆఫర్స్ విడుదల

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రముఖ ఫర్నిచర్ రిటైలర్ అయిన రాయల్ ఓక్ , హైదరాబాద్లోని తమ మలక్‌పేట్, ఏ.ఎస్‌రావు నగర్, అహ్మద్‌గూడతోపాటు మరిన్ని ప్రాంతాలలో ఉన్న తమస్టోర్‌లలో పండుగ డిస్కౌంట్లను ప్రకటించింది. అత్యుత్తమ శ్రేణి ఫర్నిచర్, గహాలంకరణ వస్తువులకు ప్రసిద్ధి చెందిన బ్రాండ్ రాబోయే నవరాత్రి పండుగల సీజన్‌ల కోసం ఆకర్షణీయమైన ఉత్పత్తుల కలెక్షన్‌ను ఆవిష్కరించింది. రాయల్ ఓక్ అత్యుత్తమ నాణ్యత గల ఫర్నిచర్‌తో ఇంటిని అలంకరించుకోవచ్చు. బెడ్ ప్రారంభం ధర కేవలం రూ.19,000లుకాగా డైనింగ్ సెట్‌లు రూ.14,000 నుండి అందుబాటులో ఉన్నాయి. తమ కస్టమర్ల కోసం ప్రత్యేక బహుమతులను అందిస్తోంది. ఈ పండుగ సందడిలో ప్రధాన ఆకర్షణ 'గ్రేట్ ఫెస్టివ్ సేల్', ఇది వినియోగదారులకు పెద్ద మొత్తంలో పొదుపు చేసే అవకాశాన్ని అందిస్తుంది. దాదాపు 70శాతం వరకు తగ్గింపు ధరలో ఇష్టమైన ఫర్నిచర్, గహాలంకరణ వస్తువులను తీసుకెళ్లొచ్చని రాయల్ ఓక్ చైర్మన్ విజయ సుబ్రమణ్యం తెలిపారు. "మా అద్భుతమైన ఫర్నిచర్ కలెక్షన్, సాటిలేని డిస్కౌంట్‌లతో నవరాత్రి పండుగ సీజన్ ఆనందాన్ని హైదరాబాద్‌కు తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నామని తెలిపారు. నగరంలో రాయల్ ఓక్ స్టోర్స్‌ను సందర్శించి తగ్గింపు ధరలకే ఫర్నిచర్, గృహాలంకరణ వస్తువులను తీసుకెళ్లాలని సూచించారు.

హెల్త్ డైరెక్టర్‌గా గడల శ్రీనివాస్‌ను తొలగించాలి

జాతీయ వెనుకబడిన తరగతుల సంఘం అధ్యక్షురాలు ఎస్.కె.ప్రసన్న



నవతెలంగాణ-హిమాయత్ నగర్

అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న హెల్త్ డైరెక్టర్, నేషనల్ హెల్త్ మిషన్ ఆదనపు కమీషనర్ డాక్టర్ గడల శ్రీనివాస్ రావును వెంటనే ఆయా పదవుల నుంచి తొలగించాలని జాతీయ వెనుకబడిన తరగతులు మహిళా సంఘం అధ్యక్షురాలు ఎస్.కె.ప్రసన్న, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు రాజేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న గడల శ్రీనివాస్ రావు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులతో సానుకూలంగా ఓటు వేయించాలనే ఉద్దేశ్యంతోనే నేషనల్ హెల్త్ మిషన్ ఆదనపు కమీషనర్ అదనపు బాధ్యతలు కేసీఆర్ అప్పగించారని ఆరోపించారు.గతంలో శ్రీనివాస్ రావు రూ.20 కోట్ల 40 లక్షల అవినీతికి పాల్పడ్డాడని విజిలెన్స్ నివేదిక ఇచ్చినప్పటికీ అనాటి వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నేటి చీఫ్ సెక్రెటరి అయిన శాంత కుమారి జీవో 90ను విడుదల చేసి రక్షించడం జరిగిందని, నేడు ఎన్‌హెచ్ఎం బాధ్యతలు అప్పగించడం వెనుక అవినీతి ఏమైనా దాగి ఉందా అని వారు ప్రశ్నించారు.ఎలాంటి ప్రభుత్వ నోటిఫికేషన్ లేకుండా ప్రభుత్వ కాంట్రాక్ట్ పద్ధతిలో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, ఏఎస్ఎం, ఉద్యోగ నియామకాలు చేసి, దళిత మహిళలకు ఒక న్యాయం, సమీప బంధువులకు మరొక న్యాయం చూపి బంధుప్రీతి చాటి దళిత మహిళలకు అన్యాయం చేశారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో రమణల లక్ష్మయ్య, పట్నం ఉపేందర్, పాయం సత్యనారాయణ, కొమరం బుచ్చయ్య అరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-అంబర్‌పేట

బాగ్అంబర్‌పేట డివిజన్‌లోని రెడ్ బిల్డింగ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ ఎస్ బాగ్ అంబర్‌పేట డివి జన్ కార్యాలయాన్ని కార్పొ రేటర్ పద్మా వెంకట్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మంగళవారం ప్రారంభిం చారు. కార్యక్రమంలో పార్టీ బాగ్అంబర్‌పేట డివిజన్ ప్రెసిడెంట్ చంద్రమోహన్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో విజయం నాదే

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం.అంజన్ కుమార్ యాదవ్



నవ తెలంగాణ - ముషీరాబాద్,

రాబోయే ఎన్నికలో నాదే విజయమని ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం.అంజన్ కుమార్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం రాత్రి గాంధీనగర్ డివిజన్ వివేక్ నగర్ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అంజన్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. స్థానికంగా ఉండే ఇళ్లల్లో, వ్యాపారులను కలిసి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఉన్న కరపత్రాలను అందచేశారు. రాబోయే ఎన్నికలో హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అంజన్ ప్రజలను అభ్యర్థించారు. అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... రెండు సార్లు సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా పని చేసిన సమయంలో ముషీరాబాద్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నియోజకవర్గం ప్రజలతో నాకు మంచి అనుబంధం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వాజిద్ హుస్సేన్, జానకి సుధాకర్, గుర్రం శంకర్, మేడి శంకర్, అభిషేక్ కెన్నడి తదితరులున్నారు.

ఎక్కువ తాగేస్తున్నారా?



కాఫీ మీద ఎన్నో రకాల అపోహలు ఉన్నాయి. కొందరు కాఫీ ఆరోగ్యానికి మంచిది అని చెబితే మరికొందరు కాఫీ అలవాటు చేసుకోవద్దని చెబుతారు. అయితే కాఫీలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయనేది ఎక్కువ మంది అభిప్రాయం. అందుకే.. కొందరు ఉదయాన్నే కప్పు కాఫీ తాగందే వారి దినచర్యను ప్రారంభించరు. ఇది రోగ నిరోధక శక్తిని మెరుగుపర్చడానికి, రోజును ఉత్సాహంగా ప్రారంభించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే, కాఫీని ఎక్కువగా తాగడం, సమయపాలన లేకుండా తీసుకోవడం కూడా మంచిది కాదని అధ్యయనాలు చెబుతున్నాయి. దీని వల్ల ప్రయోజనాలకు బదులుగా దుష్ప్రభావాలే ఎక్కువగా ఉన్నాయని తేలింది.

బ్రిటీష్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్‌లో ప్రచురించిన ఓ అధ్యయనంలో ఖాళీ కడుపుతో ఉదయాన్నే కప్పు బ్లాక్ కాఫీని తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ప్రమాదకరంగా పెరుగుతాయని పేర్కొంది. క్రమం తప్పకుండా ఇలా చేయడం వల్ల నిద్రలేమి, డయాబెటిస్‌తో పాటు గుండె జబ్బులు వచ్చే అవకాశం ఉందని తెలిపింది. అందువల్ల, అల్పాహారం తీసుకున్న తర్వాతే మొదటి కప్పు కాఫీ తీసుకోవటం మంచిదని పరిశోధకులు సిఫార్సు చేస్తున్నారు. అధికంగా కాఫీ తాగడం వల్ల కలిగే ఐదు దుష్ప్రభావాలు ఇలా ఉన్నాయి.

నిద్ర సమస్యలు : నిద్రపోయే ముందు కాఫీ తాగకూడదని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. నిద్ర రాకుండా చేయడానికి కాఫీ బాగా పని



చేస్తుందన్న విషయం తెలిసిందే. అయితే, దీన్ని నిద్రపోయే ముందు తీసుకుంటే నిద్ర ఆలస్యమవడమే కాకుండా, నిద్రలేమిని ఎదుర్కొంటారు. దీన్ని నివారించడానికి చివరి కప్పు కాఫీని నిద్రపోవడానికి రెండు నుంచి మూడు గంటల ముందు మాత్రమే తీసుకోవాలని వారు సూచిస్తున్నారు.

ఆందోళన : కాఫీ ఆడ్రినలిన్ విడుదలను ప్రేరేపిస్తుంది. అయితే ఎక్కువ కాఫీ తీసుకోవడం వల్ల, ఆందోళను పెంచుతుంది. ఇప్పటికే కెఫిన్ సెన్సిటివిటీ ఉన్న వారై, అధిక మొత్తంలో కాఫీ తీసుకుంటుంటే అది క్రమంగా ఆందోళన లేదా భయానికి దారి తీస్తుంది. అందువల్ల మీకు మైకం, నాడీ లేదా చేతులు వణుకుతున్నట్లు అనిపిస్తే అది ఎక్కువ కాఫీ తీసుకుంటున్న దానికి సంకేతంగా చెప్పవచ్చు. అందువల్ల ఎక్కువ మొత్తంలో కాఫీని తీసుకోకపోవడమే మంచిది.

జీర్ణ సమస్యలు : అధిక మొత్తంలో కాఫీ తీసుకోవడం శరీరంలో పేగు కదలికలను ప్రేరేపిస్తుంది. గ్యాస్ట్రోఎసోఫాగియల్ రిఫ్లక్స్ డిసీజ్ వంటి సమస్యలతో బాధపడుతున్నప్పటికీ, ఎక్కువ మొత్తంలో కాఫీ తీసుకుంటే, అది మరిన్ని సమస్యలకు దారి తీస్తుంది. దీని వల్ల అజీర్ణం, విరేచనాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల జీర్ణ సమస్యతో బాధపడుతుంటే కాఫీ తీసుకోవడం తగ్గించాల్సి ఉంటుంది. లేదంటే కాఫీకి బదులుగా టీని ఎంచుకోవచ్చు.

డిపెండెన్సీ : కొన్ని డ్రగ్స్ తీసుకోవడం వల్ల మెదడులో కెమికల్ రియాక్షన్ జరిగి అనేక సమస్యలు వచ్చే అవకాశం ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి. కాని కాఫీలో ఉండే కెఫిన్ వినియోగం మాత్రం ఇలాంటి వ్యసనానికి దారితీయదు. అయినప్పటికీ కాఫీ అధికంగా తీసుకోవడం కాలక్రమేణా మానసిక, శారీరక సమస్యలకు కారణమవుతుంది. అయితే, కాఫీని అకస్మాత్తుగా మానేస్తే తలనొప్పి, చికాకు, బద్ధకం లేదా అలసట వంటి సమస్యలు రావొచ్చు. అందువల్ల కాఫీని వ్యసనంగా చేసుకోకూడదు.

హై బీపీ, హార్ట్ రేటు : కాఫీ నిద్ర నుంచి మేల్కొలిపే ఔషధంగా పని చేస్తుందనే విషయం తెలిసిందే. అయితే, ఎక్కువ మోతాదులో కాఫీ తీసుకోవడం ద్వారా సెన్సిటివిటీ ఉన్నవారిలో బ్లడ్ ప్రెజర్‌తో పాటు హార్ట్ రేటు పెరుగుతుంది. ఇది క్రమంగా గుండె సమస్యలకు దారితీయడమే కాకుండా హృదయ సంబంధ వ్యాధుల తీవ్రతను పెంచుతుంది. ఇటువంటి దుష్ప్రభావాలకు లోనవ్వకుండా ఉండాలంటే తక్కువ మోతాదులో కాఫీ తీసుకోవడం మంచిది.

పెండ్లి తర్వాత మారాల్సిందేనా..?

పెండ్లయ్యాక అమ్మాయిల జీవితంలో చాలా మార్పులొస్తాయంటారు. భర్త అత్తింటి వాళ్ల ఒత్తిడితో కొన్ని, గొడవలెందుకన్న ఉద్దేశంతో తమకు తామే కొన్ని త్యాగాలు చేయడం... ఇలాంటి వాటి వల్ల కొంత మంది మహిళలు తమ సొంత గుర్తింపును కోల్పో తుంటారు. అయితే ఇలా ప్రతి విషయంలో సర్దుకుపోవడం, మార్పులు చేసుకోవడం వల్ల ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం తగ్గే అవకాశాలే ఎక్కువంటున్నారు నిపుణులు. దీనివల్ల శారీరకంగా, మానసికంగా పలు సమస్యలు ఎదురవుతుంటాయి. అందుకే పెండ్లయ్యాక కూడా అమ్మాయిలు కొన్ని విషయాల్లో మార్పులు చేసుకోకపోవడమే మేలంటున్నారు.



సమాజంలో మనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును ఇచ్చే అంశాల్లో వృత్తి ఉద్యోగాలది కూడా కీలక పాత్ర ఉంటుంది. అయితే పెండ్లయ్యాక అత్తింటి వారి ఒత్తిడితో, ఇతర కారణాల రీత్యా కొంతమంది అమ్మాయిలు తమకు ఇష్టం లేకపోయినా ఉద్యోగాలకు దూరంగా ఉండాల్సి రావొచ్చు. ఇలాంటప్పుడు ఇతరుల ఇష్టాలకు విలువిచ్చి, మన ఇష్టాలను త్యాగం చేయడం ఎంత వరకు సమంజసం అనేది ఆలోచించమంటున్నారు నిపుణులు. అందుకే ఈ విషయంలో మిమ్మల్ని మీరు బాధపెట్టుకునే బదులు... ఉద్యోగం కొనసాగించే విషయంలో మీ భర్త, అత్తింటి వారి అభిప్రాయం పెండ్లికి ముందే తెలుసుకోండి. ఒకవేళ వాళ్లు ఒప్పుకోకపోతే ఆ సంబంధం విషయంలో పునరాలోచన చేయడం మంచిదంటున్నారు నిపుణులు. ఎందుకంటే వృత్తి ఉద్యోగాల విషయంలోనే మీ ఇష్టాలకు విలువివ్వని వారు ఆ తర్వాత ప్రతి విషయంలోనూ మిమ్మల్ని, మీ అభిప్రాయాల్ని గౌరవిస్తారన్న గ్యారంటీ లేదు.

డ్రెస్సింగ్

తమకు నచ్చిన, నచ్చకపోయినా పెండ్లయ్యాక కొన్ని అభిరుచుల్ని మార్చుకుంటారు. డ్రెస్సింగ్‌తో పాటు ఆహారపు అలవాట్లలోనూ మార్పులు చేసుకుంటుంటారు. నిజానికి దీనివల్ల ఆత్మవిశ్వాసం తగ్గడంతో పాటు మనం ఏదైనా పొరపాటు చేస్తున్నామేమోనన్న భావనే మనల్ని ఎక్కువగా వేధిస్తుంటుంది. కాబట్టి అసభ్యంగా లేనంత వరకు అది ట్రెడిషనల్ అయినా, మోడ్రన్ అయినా చక్కటి డ్రెస్సింగ్ సెన్స్‌ను కొనసాగించడం మంచిదంటున్నారు నిపుణులు.



జలుబు, జ్వరం, ఆస్తమా, కిడ్నీలో రాళ్లు వంటి సమస్యలకు తులసితో చెక్ పెట్టవచ్చు. రోజూ తులసి ఆకులు తింటే జ్ఞాపకశక్తి పెరుగుతుంది.

అంతగా అవసరమనిపిస్తే మీ అభిప్రాయాన్ని మీ భాగస్వామితో పంచుకొని వారిని ఒప్పించవచ్చు. అలాగే ఆయా విషయాల్లో మీ భాగస్వామి అభిప్రాయాలకు కూడా విలువనివ్వడం వల్ల... ఇద్దరి మధ్య అరమరికల్లేకుండా ముందుకెళ్లచ్చు.

స్నేహితులతో...



పెండ్లికి ముందు మనకంటూ ఓ ఫ్రెండ్ సర్కిల్ ఉంటుంది. వీలు చిక్కినప్పుడల్లా వారితో సమయం గడుపుతూ బోలెడన్ని మధుర జ్ఞాపకాల్ని మూటగట్టుకుంటాం. అయితే పెండ్లి తర్వాత ఒక్కసారిగా దీన్ని మార్చుకోవాలని చెప్పే హక్కు గానీ, అవతలి వారి కోసం మనకు మనమే మన స్నేహాన్ని త్యాగం చేసే అవసరం గానీ లేదంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడానికైనా, శారీరక మానసిక ఉల్లాసానికైనా మనకంటూ కొంత సమయం కేటాయించుకోవడం, నచ్చిన వారితో గడపడం ముఖ్యమంటున్నారు.

బాధ్యత మారదు

పెండ్లయ్యాక అమ్మాయి పుట్టింటి వారి గురించి పట్టించుకోవక్కర్లేదనే భావన ఇప్పటికీ కొంత మందిలో చూస్తుంటాం. నిజానికి ఇలాంటి ఆంక్షల వల్ల కొడుకులు లేని తల్లిదండ్రుల బాగోగులు చూసే వారే కరువవుతుంటారు. కానీ ఇలా ఆలోచించే సమాజాన్ని పక్కన పెట్టి పెండ్లయినా అమ్మాయిలు తమ పూర్వ బాధ్యతల్ని కొనసాగించడమే మంచిదంటున్నారు నిపుణులు. తల్లిదండ్రుల బాధ్యత చూసుకోవడం, వృద్ధాప్యంలో వారిని చేరదీయడం, ఆర్థికంగా మీకున్న బాధ్యతల్ని కొనసాగించడం మొదలైన విషయాల్లో ఎలాంటి మార్పులు చేసుకోవాల్సిన అవసరం లేదంటున్నారు. ఈ విషయాల్లో పెండ్లయ్యాక తగాదాలు రాకుండా ఉండాలంటే మీ భాగస్వామితో ముందే మాట్లాడి నిర్ణయం తీసుకోవడం ఉత్తమం.

ఇంటి పేరు విషయంలోనూ...

పెండ్లయ్యాక చాలా మంది అమ్మాయిలకు ఇంటి పేరు మారుతుంటుంది. ఇది చాలా ఏండ్లుగా కొనసాగుతున్న పద్ధతి. అయితే ఇప్పుడు కొంతమంది పెండ్లైనా తమ తల్లిదండ్రుల ఇంటి పేరునే ప్రతి చోటా ఉపయోగిస్తున్నారు. ఇక మరికొందరు తమ పూర్తి పేరు వెనక తమ భర్త పేరు లేదంటే అత్తింటి వారి ఇంటి పేరును చేర్చుకుంటున్నారు. సెలబ్రిటీలే కాదు సామాన్యులు కూడా ఇప్పుడు ఇదే ట్రెండ్ కొనసాగించడం చూస్తూనే ఉన్నాం.



బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఉద్యోగాల భర్తీ ఏది?

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ఇస్తే, సీఎం కేసీఆర్ వాటినే పెంచి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అంటూ విడుదల చేశారని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఆ సంఖ్యను పెంచి రెండున్నర లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ సీఎం కేసీఆర్ ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారనీ, వారంతా తమ తల్లిదండ్రులతో కలిసి 90 లక్షల మంది ఓట్లు వేస్తే కాంగ్రెస్‌పార్టీకి 90 సీట్లు వస్తాయన్నారు. 'నిరుద్యోగ యువకులారా మీ శక్తిని తక్కువ అంచనా వేయకండి.30 లక్షల నిరుద్యోగ యువకులారా మరో 45 రోజులు ప్రతీ నిరుద్యోగ యువకుడు ముందుకొచ్చి కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలను ఊడగొట్టాలి' అని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఉన్న 30 లక్షల మంది నిరుద్యోగులు తలుచుకుంటే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని అన్నారు. మీ ఓటు వేసి కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగం ఊడగొడితే చాలన్నారు. కాబట్టి నిరుద్యోగులే కథానాయకులై, మీరు కదనరంగంలోకి దిగి, మీరే ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలు జూపల్లి కృష్ణారెడ్డి, మల్లు రవి, అద్దంకి దయాకర్, ఫిరోజ్‌ఖాన్, అనిల్‌కుమార్ యాదవ్‌లతో కలిసి విలేకర్లతో రేవంత్ మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపడుతుందన్నారు.

మద్యం, డబ్బు పంచకుండా ఓట్లు అడగడానికి కేసీఆర్ సిద్ధమా?

కేసీఆర్ ఎన్నికల్లో గెలిచేందుకు డబ్బు, మద్యాన్ని నమ్ముకున్నారని రేవంత్ ఆరోపించారు. మ్యానిఫెస్టో చూపించి ఓట్లు అడిగేందుకు బీఆర్ఎస్ సిద్ధమా? అని సవాల్ విసిరారు. మద్యం, డబ్బు పంపిణీ చేయకుండా ఎన్నికలకు వెళ్దామని అమరవీరుల స్థూపం వద్ద ప్రమాణం చేద్దామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుకు సవాల్ విసిరిన సంగతే తెలిసింది. అందుకు తగ్గట్టుగానే రేవంత్ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంటకు అమరవీరుల స్థూపం వద్దకు చేరుకున్నారు. అయితే ఎలక్షన్ కోడ్ పేరుతో రేవంత్ రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. అమరవీరుల స్థూపం వద్దకు అనుమతించకుండా రేవంత్‌రెడ్డిని గాంధీభవన్‌కు తరలించారు.

ఎక్కడ డబ్బులు దొరికినా కాంగ్రెస్‌వేనా?

పక్క రాష్ట్రాల నుంచి కాంగ్రెస్‌కు కోట్లకొద్దీ కరెన్సీ



కట్టలు వస్తున్నాయని తమపై మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ఆరోపణలు చేస్తున్నారని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడ డబ్బులు దొరికినా కాంగ్రెస్‌వే అంటూ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తమ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ పోటీ పడి ఉప ఎన్నికల్లో వందల కోట్లు ఖర్చు చేశాయన్నారు. హుజూరాబాద్, మునుగోడు ఉపఎన్నికలను దేశ ప్రజలంతా చూశారని, అక్కడ వందల కోట్ల రూపాయలు ఖర్చు చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తే, పోటీగా బీజేపీ అలాగే ఖర్చు చేసిందన్నారు. ఇక్కడ కేసీఆర్ ప్రొటెక్షన్ మనీ కింద తమకు ఇచ్చిన మొత్తాన్ని బీజేపీ ఉపయోగించిందన్నారు. తమకు డబ్బులు రాలేదని అక్కడి ప్రజలు ధర్నా చేసేందుకు రోడ్డెక్కిన సందర్భాలు చూశామని చెప్పారు. మునుగోడు నియోజకవర్గ పరిధిలోని వైన్స్ దుకాణాల్లో ప్రతినెల రూ.60 కోట్ల మద్యం విక్రయాలు జరిగేవనీ, కానీ మునుగోడు ఉపఎన్నిక సమయంలో 20 రోజుల్లోనే రూ.300 కోట్ల విక్రయాలు జరిగాయని గుర్తు చేశారు.

అమరవీరుల స్థూపం వద్దకు వెళితే అరెస్టు చేస్తారా?

చుక్క మందు, డబ్బు పంచకుండా ఎన్నికలు నిర్వహించాలని కేసీఆర్‌కు సవాల్ విసిరానని రేవంత్ తెలిపారు. మంచి సంప్రదాయాన్ని అందిద్దామనే ఉద్దేశ్యంతో ఆయనను అమరవీరుల స్థూపం వద్దకు ఆహ్వానిస్తే ఆయన రాలేదన్నారు. కేసీఆర్ రాకపోగా అమరుల స్థూపం వద్దకు వెళితే నన్ను అరెస్టు చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు అనుమతి పేరుతో పోలీసులు నిర్బంధించారన్నారు. కేసీఆర్ మాయ చేసి ఎన్నికల్లో నెగ్గాలని చూస్తున్నారన్నారు. ఎన్నికల్లో సిద్ధాంతాలు ప్రచారం చేసి ఓట్లు అడుగుదామనీ, మ్యానిఫెస్టో చూపించి ఓట్లు అడిగేందుకు బీఆర్ఎస్ సిద్ధమా? అని సవాల్ విసిరారు. నిరుద్యోగ యువతి ప్రవల్లిక ఆత్మహత్య చేసుకుంటే, ఆ కుటుంబం పరువును మంటగలిపేలా ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. ప్రేమ విఫలమై చనిపోయిందని పోలీసు అధికారి ఎలా చెబుతారని ప్రశ్నించారు. ప్రవల్లికది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని చెప్పారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ప్రవల్లిక గురించి తప్పుగా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ప్రవల్లిక విషయంలో ప్రెస్ మీట్ పెట్టిన డీసీపీపై కేసు పెడతామన్నారు. అమ్మాయి ఫోన్ సీజ్ చేస్తే సమాచారం ఎలా బయటకు వచ్చిందని నిలదీశారు. ఫోన్ ఓపెన్ చేయాలంటే, కోర్టు అనుమతి తీసుకోవాలని అన్నారు. ఫోన్ సమాచారం పై ఫోరెన్సిక్ నివేదిక రాక ముందే...డీసీపీ ప్రెస్ మీట్ ఎలా పెడతారని ప్రశ్నించారు. డీసీపీపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. నిరుద్యోగ యువకులారా సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేయాలని కోరారు. ప్రవల్లిక కుటుంబ సభ్యులను రాహుల్‌గాంధీ వద్దకు తీసుకెళ్లాలనుకుంటే...బీఆర్ఎస్ నేతలను పంపి ఆ కుటుంబాన్ని ప్రగతిభవన్‌లో బంధిస్తారనీ, కేసీఆర్ ఇంతటి దిగజారుడు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

నేడు వరంగల్‌కు రాహుల్, ప్రియాంక గాంధీ

కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న బస్సు యాత్రలో రాహుల్, ప్రియాంక గాంధీ పాల్గొననున్నారు. అందులో భాగంగా బుధవారం సాయంత్రం 4 గంటలకు రామప్ప దేవాలయాన్ని దర్శించుకుంటారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను శివుడి ముందుంచి పూజించి, ఆ తర్వాత బస్సు యాత్ర ప్రారంభిస్తారు. మొదటి రోజు ములుగు, భూపాలపల్లిలో మహిళలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటారు. రెండో రోజు కరీంనగర్ జిల్లాలో, మూడో రోజు నిజామాబాద్ జిల్లాలో బస్సు యాత్ర కొనసాగనుంది.

రజినీకి ఉద్యోగం రేవంత్ హామీ

నాంపల్లికి చెందిన వికలాంగులరాలు రజినీ మంగళవారం గాంధీభవన్‌లో రేవంత్‌ను కలిశారు. పీజీ పూర్తి చేసినా ఉద్యోగం రాలేదనీ, ప్రయివేటు సంస్థల్లో ఉద్యోగం కూడా ఇవ్వడం లేదంటూ రజినీ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన రేవంత్....డిసెంబర్ 9న ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ సీఎం అభ్యర్థి ప్రమాణ స్వీకారానికి రావాల్సిందిగా కోరారు. ప్రభుత్వం ఏర్పాటు కాగానే అర్హతలకు తగ్గ ఉద్యోగం ఇస్తామని రేవంత్ హామీ ఇచ్చారు.

రేవంత్‌ను కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే బాపురావు

ఆదిలాబాద్ జిల్లా బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మంగళవారం హైదరాబాద్‌లోని రేవంత్ నివాసంలో ఆయన్ను కలిశారు. త్వరలో కాంగ్రెస్‌లో చేరేందుకు సుముఖత వ్యక్తం చేసినట్టు తెలిసింది. షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డిని రేవంత్ సోమవారం రాత్రి ఆయన నివాసంలో కలిశారు.

కాంగ్రెస్‌లో చేరికలు

జీహెచ్ఎంసీ పరిధిలో బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. జీహెచ్ఎంసీలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కండువా కప్పి ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించారు. పలువురు బీఆర్ఎస్, బీజేపీ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన మాజీ ఎంపీపీలు రాంరెడ్డి, సాంబయ్య గౌడ్, సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు ఉన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన సర్పంచులు ప్రతాప్, మంజుల, బాల్‌రాజు, గోపాల్, రాములు, యాదయ్య, జహంగీర్, కౌన్సిలర్లు, ఇతర నేతలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలానికి చెందిన పలువురు నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ప్రతిపక్షాలతో ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

ప్రయత్నమని చెప్పుకొచ్చారు. భవిష్యత్‌లో సిరిసిల్ల మంచి విద్యాకేంద్రంగా అభివృద్ధి చెందుతుందని మాట ఇచ్చారు. సమైక్య పాలనలో అడుగంటిన ఎగువ మానేరు ఇప్పుడు ఏడాదంతా నీటితో ఉంటూ సిరిసిల్ల వరకు సజీవ జలధారగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. ధరణిని బంగాళాఖాతంలో వేస్తామంటున్నారని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రైతులు ఆగం అవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలని చెబుతున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిలాంటి నేతలు అబద్దాలతో, ఆపద మొక్కులతో వస్తారని, వారిని ప్రజలు నమ్మవద్దని కోరారు. ఈ సభలో మంత్రి కేటీఆర్ సహా రాష్ట్ర ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షులు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పార్టీ నేతలు, నాయకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

తెలంగాణకు సిద్దిపేట తలమానికం

సిద్దిపేటలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం మాట్లాడుతూ.. జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి.. అన్నట్టుగా జన్మభూమిని మించిన స్వర్గం మరొకటి లేదని, తనను ప్రతి సందర్భంలో విజేతగా నిలిపింది ఈ గడ్డేనని గుర్తు చేసుకున్నారు. దేశానికి తెలంగాణ తలమానికమైతే.. తెలంగాణకు సిద్దిపేట తలమానికమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు గతంలో మంచినీటి కోసం గోసలు పడేవారనీ.. కానీ నేడు మానేరు డ్యామ్ నుంచి నీటిని తీసుకొచ్చి ఇక్కడ జల జాతర చేశామన్నారు. సిద్దిపేటకు సాగు, తాగునీటితో పాటు ఇటీవలే రైలును కూడా తీసుకొచ్చుకున్నామన్నారు. ప్రజలందరి ఆజ్ఞతో మొండి పట్టుదలతో వెళ్లి ప్రాణాలకు తెగించి తెలంగాణను సాధించుకున్నామ న్నారు. అప్పుడు బస్సు గుర్తు వచ్చిందని, సమైక్యవాదులందరూ తనను ఓడించడానికి ఎంత ప్రయత్నించినా.. 60 వేల మెజార్టీతో గెలుపొందాన న్నారు. కరీంనగర్ ఎంపీగా గెలిచిన తర్వాత ఆరడుగుల బుల్లెట్ హరీశ్‌రావును సిద్దిపేటకు అందించానన్నారు. హరీశ్‌రావు తన నమ్మకాన్ని నిలబెట్టాడని, మీ గౌరవాన్ని కాపాడాడన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నా ఇంత బాగా చేసే వాడిని కాదేమోనంటూ హరీశ్‌రావును మెచ్చుకున్నారు. సిద్దిపేటలో రానిది ఏంది.. లేనిది ఏంది.. ఇక్కడ అన్నింటిని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. గాలి మోటర్ ఒక్కటే తక్కువగా ఉందన్నారు. కాగా సిద్దిపేట పట్టణానికి పక్కనే ఉన్న ఇరుకోడు వద్ద మినీ యూనివర్సిటీ రాబోతుందన్నారు. హరీశ్‌రావుకు గతంలో కంటే ఎక్కువ మెజార్టీని తీసుకొచ్చి, ఆ రికార్డును ప్రజలే తిరగరాయాలని సూచించారు. దళితబంధుకు సిద్దిపేట దగ్గర ఉన్న రామంచ ఆడబిడ్డనే ప్రేరణ అని, ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందిస్తానన్నారు. బీసీ వృత్తులను కాపాడుకోవడానికి ప్రతి ఇంటికి లక్ష అందించే వరకు పథకం కొనసాగిస్తానన్నారు. కార్యక్రమంలో మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, దామోదర్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, యాదవ రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రాజనర్సు, ఏరోల్ల శ్రీనివాస్, మధుసూదనా చారి, నాయకులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రులది అవకాశవాదం

(మొదటిపేజీ తరువాయి)

జరగాలని అన్ని పార్టీలు కోరుతున్నా బీజేపీ ప్రభుత్వం మాత్రం కులగణన చేపట్టడానికి ఆసక్తి చూపడం లేదని ఆరోపించారు. కులగణన చేయడం వల్ల అట్టడుగు వర్గాలకు ఎంతో ఉపయోగం జరుగుతుందన్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికలకు ముందే మహిళా బిల్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌తో సీట్ల విషయంలో స్పష్టత రాలేదని, చర్చలు జరుగుతున్నాయని త్వరలో వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని, అవకాశవాద బీఆర్ఎస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, బుర్రి శ్రీరాములు, పారేపల్లి శేఖర్‌రావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, చెరుకు ఏకలక్ష్మి, కోట గోపి తదితరులు పాల్గొన్నారు.

టార్గెట్ ఉత్తర తెలంగాణ!

(మొదటిపేజీ తరువాయి)

పర్యటించనున్నారు. బస్సుయాత్రలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇస్తూనే...మరోవైపు తాము బలహీనంగా ఉన్న నియోజకవర్గాల్లోని బీఆర్ఎస్ బలమైన నేతలపై నజర్ పెట్టింది. వ్యూహాత్మకంగా అడుగులేస్తూ ప్రతి అంశాన్ని లోతుగా పరిశీలిస్తున్నది. ఎక్కడెక్కడైతే గ్యాప్ ఉందో అక్కడే ప్రధానంగా దృష్టిసారిస్తున్నది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ హంగుఆర్భాటాలు చూసుకున్నారే తప్ప ద్వితీయ శ్రేణి, మండలస్థాయి ముఖ్య నేతలను పట్టించుకోలేదని విమర్శ బలంగా ఉంది. ఈ నేపథ్యంలోనే ఆయా నియోజకవర్గాల్లో అసంతృప్తితో ఉన్న నేతలెవరున్నారనే దానిపై క్షేత్రస్థాయి నుంచి నివేదికలు తెప్పించుకుని మరీ వారితో రాష్ట్ర నాయకత్వం చర్చలు జరుపుతున్నది. ఇప్పటికే బీఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నేతలు చాలా మంది కాంగ్రెస్‌కు టచ్‌లోకి వచ్చినట్టు ప్రచారం జరుగుతున్నది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరులతో సైతం రేవంత్‌రెడ్డి రహస్యంగా చర్చలు జరుపుతున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్‌లో మైనార్టీ నేతగా ఎదిగిన షబ్బీర్ అలీపై సీఎం కేసీఆర్ పోటీచేయడాన్ని విమర్శనాస్త్రంగా ఎక్కుపెట్టింది.

బీఆర్ఎస్, ఎంఐఎం జత కట్టి మైనార్టీ నేతను ఓడించేందుకు కుట్ర చేస్తున్నాయంటూ ఎదురుదాడి చేస్తున్నది. ఇది బీఆర్ఎస్‌కు ఇబ్బందికరంగా మారింది. కాంగ్రెస్ దెబ్బకు కలవరపాటుకు గురైన కేసీఆర్ కామారెడ్డి నియోజకవర్గంలో ప్రతి కాలనీ నుంచి నివేదికలు తెప్పించుకుని పరిశీలిస్తున్నారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్న అంశాలేంటి? ఏ ఓటరు ఎవరు చెబితే వింటారు? కాంగ్రెస్, బీజేపీ నేతల పనితీరు ఎలా ఉంది? ఇలా ప్రతి అంశాన్నీ క్షుణ్ణంగా అధ్యయనం చేసే పరిస్థితిని కాంగ్రెస్ కల్పించింది. షబ్బీర్ అలీపై కేసీఆర్ పోటీని తమకు అనుకూలంగా మలుచుకుని ఉత్తర తెలంగాణలోని జిల్లాల్లో ప్రచారం చేయాలని భావిస్తున్నది. కరీంనగర్ జిల్లాలోనూ గులాబీ పువ్వు రెక్కలను రాల్చేందుకు కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తున్నది.


మార్పు మొదలైంది!

- తొలిసారి ఎన్నికల బరిలో జిల్లా క్రికెట్ ప్రతినిధి
- శుక్రవారం హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్‌కు ఎన్నికలు




హైదరాబాద్ : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఎన్నికల వారంలోకి అడుగు పెట్టింది. ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో శుక్రవారం అపెక్స్ కౌన్సిల్‌కు ఎన్నికలకు జరుగనున్నాయి. సోమవారంతో నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగియగా.. అపెక్స్ కౌన్సిల్‌లోని ఆరు పదవులకు నాలుగు ప్యానల్స్ పోటీపడుతున్నాయి. ఎన్నికలు, బహుముఖ పోటీ హెచ్‌సీఏకు కొత్త కాదు. కానీ, ఈ సారి ఎన్నికల బరిలో నిలిచిన ఓ అభ్యర్థి హెచ్‌సీఏ ఎన్నికలను మరింత ప్రత్యేకం చేశారు. అయనే, కరీంనగర్ జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు ఆగమ్ రావు. హైదరాబాద్ క్రికెట్ సంఘం చరిత్రలోనే తొలిసారి జిల్లా క్రికెట్ సంఘాల నుంచి ఓ అభ్యర్థి ఎన్నికల్లో పోటీ పడుతున్నారు. 1934లో మొదలైన హెచ్‌సీఏకు ఘన చరిత్ర ఉంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి వ్యవస్థాపక సభ్య రాష్ట్ర సంఘంగా బీసీసీఐలోనూ హెచ్‌సీఏకు మంచి గుర్తింపు ఉండేది. అయినప్పటికీ.. ఇన్నేండ్ల హెచ్‌సీఏ చరిత్రలో ఎన్నడూ జిల్లా క్రికెట్ సంఘం తరఫున ఎవరికీ అవకాశం కల్పించలేదు. హైదరాబాద్ క్రికెట్ సంఘం అంటే హైదరాబాద్ పరిధిలోని క్లబ్‌లకు చెందిన వ్యక్తులే పాలించాలనే సంప్రదాయానికి చెక్ పెడుతూ.. కార్యదర్శి పదవికి ఆగమ్ రావు పోటీలో నిలిచారు. నాలుగు ప్యానల్స్ పోటీపడుతున్న హెచ్‌సీఏ ఎన్నికల్లో వి. ఆగమ్ రావు విజయావకాశాలు ఎలాగున్నా.. కీలక కార్యదర్శి పదవికి పోటీపడుతూ జిల్లా క్రికెట్ సంఘాల ఉనికి నిలబెట్టారని టాక్ వినిపిస్తోంది. బహుళ యాజమాన్యంలోని 57 క్లబ్‌లపై వేటు వేయటంతో అందరికీ సమాన అవకాశాలు ఏర్పడినట్టు అయ్యాయి. హెచ్‌సీఏలో మార్పు దీనితోనే మొదలైందని చెప్పవచ్చు.

ఏడాది పొడవునా క్రికెట్ పోటీలు



'ఆరేండ్లుగా కరీంనగర్ జిల్లా క్రికెట్ సంఘం బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను. కోవిడ్ మహమ్మారితోనే సగం కాలం గడిచినా.. మిగతా సమయంలోనే కరీంనగర్ ప్రీమియర్ లీగ్, తెలంగాణ టీ20 లీగ్, అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలను నిర్వహించాను. రాష్ట్రవ్యాప్తంగా స్కూల్, కాలేజ్, కార్పోరేట్ తేడా లేకుండా అన్ని రకాల, అన్ని స్థాయిల క్రికెట్ కార్యకలాపాలను హెచ్‌సీఏ గొడుగు కిందకు తీసుకురావాలనేది నా ఆలోచన. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోనూ క్రికెట్ అభివృద్ధికి మా దగ్గర మంచి ప్రణాళికలు ఉన్నాయి. ఏడాది పొడవునా క్రికెట్ పోటీలు నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని' ప్యానల్ ఫర్ గుడ్ గవర్నెన్స్ తరఫున కార్యదర్శి పదవికి పోటీచేస్తున్న ఆగమ్ రావు తెలిపారు.



సఫారీపై డచ్ పిడుగు

- 38 పరుగులతో నెదర్లాండ్స్ గెలుపు
- దక్షిణాఫ్రికా అనూహ్య పరాజయం

ధర్మశాల (హిమాచల్ ప్రదేశ్)

2023 ఐసీసీ ప్రపంచకప్‌లో మరో సంచలనం నమోదైంది. వరుస విజయాలతో భీకర ఫామ్‌లో ఉన్న దక్షిణాఫ్రికాపై పసికూన నెదర్లాండ్స్ సంచలన విజయం సాధించింది. 2022 ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికాపై విజయంతో ఆ జట్టును సెమీస్‌కు దూరం చేసిన నెదర్లాండ్స్.. ఏడాది తర్వాత ఐసీసీ వన్డే వరల్డ్‌కప్‌లోనూ అదే ప్రదర్శన పునరావృతం చేసింది. మంగళవారం ధర్మశాలలో జరిగిన ప్రపంచకప్ గ్రూప్ దశలో దక్షిణాఫ్రికాపై నెదర్లాండ్స్ 38 పరుగుల తేడాతో గెలుపొందింది. వర్షం అంతరాయం కలిగించిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ 43 ఓవర్లలో 8 వికెట్లకు 245 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా బౌలర్ల దెబ్బకు ఓ దశలో 140/7తో కష్టాల్లో కూరుకున్న డచ్ జట్టు.. ఎనిమిదో వికెట్‌కు అద్భుతమే చేసింది. స్కాట్ ఎడ్వర్డ్స్ (78 నాటౌట్, 69 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్) అజేయ అర్థ సెంచరీతో చెలరేగాడు. 245 పరుగుల ఛేదనలో దక్షిణాఫ్రికా చేతులెత్తేసింది. 42.5 ఓవర్లలో 207 పరుగులకే కుప్పకూలింది. దక్షిణాఫ్రికా బ్యాటర్లలో డెవిడ్ మిల్లర్ (43), కేశవ్ మహరాజ్ (40) పోరాడినా.. డుసెన్ (4), మార్క్‌రామ్ (1), డికాక్ (20), బవుమా (16) విఫలమయ్యారు.

ఎడ్వర్డ్స్ అదుర్స్ : టాస్ నెగ్గిన దక్షిణాఫ్రికా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. పేస్‌కు అనుకూలించే పరిస్థితుల్లో నెదర్లాండ్స్‌ను స్వల్ప స్కోరుకు పరిమితం చేయాలనే వ్యూహంతో బవుమా సేన బరిలోకి దిగింది. అందుకు తగినట్టుగానే పేసర్లు చక్కగా రాణించారు. పవర్‌ప్లే నుంచే వికెట్ల వేట మొదలెట్టారు. లుంగిసాని ఎంగిడి, మార్కో జెన్సన్, కగిసో రబాడలు మెరవటంతో డచ్ టాప్ ఆర్డర్ కుప్పకూలింది. విక్రమ్‌జీత్ సింగ్ (2), మాక్స్ ఒడౌడ్ (18), కొలిన్ అకర్‌మాన్ (12), లీడె (2), సైబ్రాండ్ (19), తేజ (20) ఎంతోసేపు క్రీజులో నిలువలేదు. దీంతో 140 పరుగులకే నెదర్లాండ్స్ 7 వికెట్లు చేజార్చుకుంది. 200 పరుగులు చేసినా గొప్పే అనిపించిన స్థితిలో లోయర్ ఆర్డర్‌లో స్కాట్ ఎడ్వర్డ్స్ (78 నాటౌట్) విరుచుకుపడ్డాడు. 53 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించిన ఎడ్వర్డ్స్ 10 ఫోర్లు, ఓ సిక్సర్‌తో ధనాధన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఎడ్వర్డ్స్‌కు వాన్‌డర్ మెర్వె (29, 19 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) సైతం తోడటంతో నెదర్లాండ్స్ భారీ స్కోరు సాధించింది.

43 ఓవర్ల మ్యాచ్ : దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించింది. మంగళవారం సూర్యోదయానికి ముందు నుంచే ఇక్కడ వర్షం కురిసింది. చిరుజల్లులు, శీతల పరిస్థితుల్లో మైదానం అవుట్ ఫీల్డ్‌ను సమయానికి సిద్ధం చేయటం సాధ్యపడలేదు. విరామం ఇస్తూ వర్షం, అవుట్ ఫీల్డ్ తడిగా ఉండటంతో మ్యాచ్ ఆలస్యంగా ఆరంభమైంది. అంపైర్లు మ్యాచ్‌ను 43 ఓవర్లకు కుదించారు.

బంగ్లా సవాల్‌కు సిద్ధం!

పుణె (మహారాష్ట్ర) : ఐసీసీ 2023 ప్రపంచకప్ గ్రూప్ దశలో హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతున్న టీమ్ ఇండియా.. పుణెలోని ఎంసీఏ స్టేడియం వేదికగా మరో సవాల్‌కు సిద్ధమవుతోంది. ఆస్ట్రేలియా, అఫ్గనిస్థాన్, పాకిస్థాన్‌లపై మెరుపు విజయాలు సాధించిన రోహిత్‌సేన..గురువారం ఇక్కడ జరిగే నాల్గో గ్రూప్ దశ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో తలపడనుంది. అహ్మదాబాద్ నుంచి ఆదివారం సాయంత్రమే పుణెకు చేరుకున్న టీమ్ ఇండియా మంగళవారం ఎంసీఏ స్టేడియంలో ఫుల్ ప్రాక్టీస్ చేసింది. తొలుత దీన్ని ఆప్షనల్ ప్రాక్టీస్ సెషన్‌గా భావించినా.. టీమ్ ఇండియా జట్టు సభ్యులు అందరూ మైదానంలో కనిపించారు. ఫ్లడ్‌లైట్ల వెలుతురులో టీమ్ ఇండియా క్రికెటర్లు చెమటోడ్చగా.. చీఫ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మలు స్టేడియంకు చేరుకోగానే పిచ్‌ను చూసేందుకు వెళ్లారు. పిచ్‌ను పరిశీలిస్తూ కొన్ని షాడో షాట్లు ప్రాక్టీస్ చేసిన రోహిత్ శర్మ.. చీఫ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో మంతనాలు జరిపాడు. నెట్స్‌లో విరాట్ కోహ్లి దూకుడుగా బ్యాటింగ్ సాధన చేయగా.. బౌలర్లలో మహ్మద్ షమి ఫుల్ స్పీడ్‌తో బంతులు వేశాడు. పాకిస్థాన్‌పై విజయం అనంతరం రెండు రోజుల విశ్రాంతి తీసుకున్న టీమ్ ఇండియా మంగళవారమే మైదానంలోకి అడుగు పెట్టింది. మరోవైపు బంగ్లాదేశ్ క్రికెటర్లు సైతం పుణె స్టేడియంలో ప్రాక్టీస్ చేశారు.



పుణెలో రోహిత్‌సేన ప్రాక్టీస్

సింధు శుభారంభం

- లక్ష్యసేన్, శ్రీకాంత్ పరాజయం
- సాత్విక్, చిరాగ్ జోడీ వాకోవర్

డెన్మార్క్ ఓపెన్ సూపర్ 750



ఒడెన్స్ (డెన్మార్క్) : భారత బ్యాడ్మింటన్ అగ్రశ్రేణి షట్లర్, రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పి.వి సింధు డెన్మార్క్ ఓపెన్‌లో శుభారంభం చేసింది. మహిళల సింగిల్స్ విభాగంలో సింధు తొలి రౌండ్లో విజయం సాధించింది. స్కాట్లాండ్ అమ్మాయి క్రిస్టీ గిల్మోర్‌పై సింధు మూడు గేముల మ్యాచ్‌లో గెలుపొందింది. 21-14, 18-21, 21-10తో 56 నిమిషాల్లో మ్యాచ్‌ను ముగించింది. తొలి గేమ్‌ను అలవోకగా నెగ్గిన సింధుకు రెండో గేమ్‌లో గట్టి పోటీ ఎదురైంది. చివరి వరకూ పోరాడినా మ్యాచ్ నిర్ణయాత్మక మూడో గేమ్‌కు దారితీసింది. మూడో గేమ్‌లో 11-2తో విరామ సమయానికి తిరుగులేని ఆధిక్యం సాధించిన సింధు రెండో రౌండ్లోకి ప్రవేశించింది. మహిళల సింగిల్స్‌లోనే యువ షట్లర్ ఆకర్షి కశ్యప్ 10-21, 22-20, 21-12తో విజయం సాధించి ప్రీ క్వార్టర్స్‌కు చేరుకుంది. పురుషుల సింగిల్స్ విభాగంలో మాజీ వరల్డ్ నం.1 కిదాంబి శ్రీకాంత్ పరాజయం పాలయ్యాడు. తొలి రౌండ్లో 21-19, 10-21, 16-21తో చైనా షట్లర్ వెంగ్ హాంగ్ యాంగ్ చేతిలో మూడు గేముల మ్యాచ్‌లో నిరాశపరిచాడు. యువ సంచలనం లక్ష్యసేన్‌కు తొలి రౌండ్లో చుక్కెదురైంది. థాయ్‌లాండ్ షట్లర్‌తో పోరులో 21-16, 21-18తో వరుస గేముల్లో పరాజయం పాలయ్యాడు. పురుషుల డబుల్స్‌లో వరల్డ్ నం.1 సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టిలు డెన్మార్క్ ఓపెన్ నుంచి తప్పుకున్నారు. మలేషియా జోడీతో తొలి రౌండ్ మ్యాచ్ ముంగిట సాత్విక్, చిరాగ్‌లు వాకోవర్ ఇచ్చారు. ఫిట్‌నెస్ కారణాలతోనే ఆఖరు నిమిషంలో పోటీ నుంచి తప్పుకున్నట్టు తెలుస్తోంది.

అవినీతిని అంతం చేస్తాం

హెచ్‌సీఏ ప్యానల్ ఫర్ గుడ్ గవర్నెన్స్

నవతెలంగాణ-హైదరాబాద్

హైదరాబాద్ క్రికెట్ సంఘంలో అవినీతిని సమూలంగా అంతం చేస్తామని, అధికార వికేంద్రకరణతో సుపరిపాలన అందించి పూర్వ వైభవం తీసుకొస్తామని హెచ్‌సీఏ పోల్ ప్యానల్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రకటించింది. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్యానల్ మ్యానిఫెస్టో విడుదల చేసింది. 'హెచ్‌సీఏలో నెలకొన్న ప్రధాన సమస్య అవినీతి. ఆట అభివృద్ధి, జట్ల ఎంపికలో అవినీతి ఎక్కువైంది. మా ప్యానల్ గెలిస్తే.. అవినీతిని పూర్తిగా అంతం చేస్తాం. అధికార వికేంద్రీకరణతో క్లబ్ కార్యదర్శులతో సబ్ కమిటీలు ఏర్పాటు చేస్తాం. హైదరాబాద్‌లో క్రికెట్ అభివృద్ధితో పాటు కొత్త జిల్లాల్లోనూ క్లబ్‌లకు సభ్యత్వాలు అందజేస్తాం. ఆర్థిక, క్రికెట్, నిర్వహణ వ్యవహారాలను పూర్తిగా చక్కబెడతాం. తెలంగాణ ప్రీమియర్ క్రికెట్ లీగ్ నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని' ప్యానల్ తరఫున అధ్యక్షుడిగా పోటీచేస్తున్న కె. అనిల్‌కుమార్ తెలిపారు. ఈ ప్యానల్ తరఫున ఉపాధ్యక్షుడిగా దల్జీత్ సింగ్, కార్యదర్శిగా వి. ఆగమ్ రావు, సంయుక్త కార్యదర్శిగా టి. బసవరాజు, కోశాధికారిగా పి. మహేంద్ర, కౌన్సిలర్‌గా వినోద్ ఇంగ్లేలు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.



పవర్ లిఫ్టింగ్‌లో జ్యోతికి స్వర్ణం



హైదరాబాద్: డబ్ల్యూపీసీ జాతీయ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణకు చెందిన పవర్‌లిఫ్టర్ జ్యోతి సింగ్ ఓపెన్ కేటగిరీలో పసిడి పతకం సాధించింది. ఇటీవల బెంగళూర్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో మహిళల 67.5 కేజీల డెడ్‌లిఫ్ట్ ఓపెన్ విభాగంలో 120 కేజీల బరువెత్తి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ ప్రదర్శనతో స్ఫూర్తి కిర్గిస్థాన్‌లో జరగనున్న అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌కు అర్హత సాధించిందని రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ సంఘం అధ్యక్షురాలు ఇ.రేఖ తెలిపారు.

19న.. తెలుగులోనూ లియో విడుదల



సూర్యదేవర నాగవంశీ

విజయ్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ చిత్రం 'లియో'. సెవెన్ స్క్రీన్ స్టూడియో పతాకంపై లలిత్ కుమార్ నిర్మించిన ఈ సినిమాలో త్రిష, సంజయ్ దత్, అర్జున్ సర్జా, గౌతమ్ వాసుదేవ్ మీనన్ ముఖ్య పాత్రలు పోషించారు. ఈనెల 19న ప్రపంచవ్యాప్తంగా అత్యంత భారీ స్థాయిలో ఈ సినిమా విడుదల కానుంది. ఈ చిత్ర తెలుగు హక్కులను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్టైన్మెంట్స్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. తెలుగులో 'లియో' రిలీజ్‌కి సంబంధించి నిర్మాత సూర్యదేవర నాగవంశీ మీడియాతో మాట్లాడారు.

- ఈనెల 19న ఉదయం 7 గంటల షోలతో 'లియో' విడుదలవుతుంది. దసరా సెలవుల్లో ఈ సినిమా అందరినీ అలరిస్తుందని ఆశిస్తున్నాను. ఈ సినిమా బాగుంటుంది అనే నమ్మకంతోనే తెలుగు హక్కులు తీసుకున్నాం. దర్శకుడు లోకేష్ నిరాశపరచరు అని అనుకుంటున్నాను.
- తెలుగులో టైటిల్ విషయంలో చిన్న సమస్య వచ్చింది. తెలుగులో 'లియో' టైటిల్‌ని ఒకరు రిజిస్టర్ చేసుకున్నారు. వారు మమ్మల్ని సంప్రదించకుండా నేరుగా కోర్టుని ఆశ్రయించారు. ఈ విషయం నాకు కూడా మీడియా ద్వారానే తెలిసింది. టైటిల్ రిజిస్టర్ చేసుకున్న వారితో మాట్లాడుతున్నాం. సమస్య పరిష్కారం అవుతుంది. విడుదలలో ఎలాంటి మార్పు ఉండదు. ఈనెల 19నే తెలుగులో కూడా లియో విడుదల అవుతుంది.
- ఈ దసరాకి థియేటర్ల సమస్య లేదు. ఏ సినిమాకి తగ్గట్టుగా ఆ సినిమా విడుదలవుతుంది. 'లియో, భగవంత్ కేసరి, టైగర్ నాగేశ్వరరావు' సినిమాలకు ఎటువంటి సమస్య లేకుండా ఏ సినిమాకి కావాల్సినన్ని థియేటర్లు ఆ సినిమాకి కేటాయించారు. భగవంత్ కేసరి, టైగర్ నాగేశ్వరరావు కూడా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను. 'భగవంత్ కేసరి' ఘన విజయం సాధించాలని, అంతకంటే పెద్ద హిట్ సినిమా బాలకృష్ణతో మేము తీయాలని కోరుకుంటున్నాను.
- మేము నిర్మించిన వాతి(సార్) చిత్రాన్ని తమిళ్‌లో లలిత్ కుమార్ విడుదల చేశారు. ఆ సమయంలో ఏర్పడిన అనుబంధంతో ఇప్పుడు తెలుగులో మేము 'లియో' చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. ఈ ఆదివారంలోపు హైదరాబాద్‌లో 'లియో' వేడుక నిర్వహిస్తాం.

మహేష్‌బాబు, త్రివిక్రమ్ కాంబోలో రాబోతున్న 'గుంటూరు కారం' మొదటి పాట విడుదల ఎప్పుడనేది దసరా టైమ్‌లో తెలియజేస్తాం.

నవచిత్రం

వైభవంగా 69వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానం



జాతీయ ఉత్తమ నటీనటులుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డులు స్వీకరిస్తున్న కృతిసనన్, అల్లుఅర్జున్, అలియాభట్

69వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవం మంగళవారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో వైభవంగా జరిగింది. ఈ వేడుకలో జాతీయ ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటీమణులుగా అలియాభట్, కృతిసనన్‌తో పాటు ఈ అవార్డుల కోసం ఎంపికైన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పురస్కార ప్రదానం చేశారు. 2021 ఏడాదికి గాను కేంద్రప్రభుత్వం ఇటీవల ఉత్తమ చిత్రాలు, నటులు, సాంకేతిక నిపుణులను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే.

ఉత్తమ నటుడిగా 'పుష్ప' సినిమాకు హీరో అల్లుఅర్జున్ అవార్డు అందుకున్నారు. ఇన్నేండ్ల జాతీయ చలన పురస్కారాల చరిత్రలో ఉత్తమ నటుడిగా ఎంపికైన తెలుగు నటుడిగా అల్లుఅర్జున్ చరిత్ర సృష్టించారు. ఈ అవార్డుల వేడుకలో 10 అవార్డులతో తెలుగు సినిమా విజయ కేతనం ఎగురవేయటం ఓ విశేషమైతే, ఇందులో ఆరు అవార్డులను 'ఆర్ఆర్ఆర్' చిత్రం కైవసం చేసుకోవడం మరో విశేషం. ఆర్ఆర్ఆర్ సినిమాకి సంబంధించి బెస్ట్ యాక్షన్ డైరెక్టర్‌గా కింగ్ సోలోమాన్, ఉత్తమ కొరియోగ్రాఫర్‌గా ప్రేమ్ రక్షిత్, ఉత్తమ నేపథ్య సంగీత దర్శకుడిగా ఎమ్.ఎమ్. కీరవాణి, ఉత్తమ సింగర్‌గా కాల భైరవ, ఉత్తమ వీఎఫ్ఎక్స్‌కు శ్రీనివాస్ మోహన్, అన్ని వర్గాలను అలరించిన వినోదాత్మక చిత్రంగా ఆర్ఆర్ఆర్ ఎంపిక కావడంతో దర్శకుడు రాజమౌళి అవార్డులను స్వీకరించారు. అలాగే ఉత్తమ తెలుగు చిత్రంగా నిలిచిన 'ఉప్పెన' చిత్ర దర్శకుడు బుచ్చిబాబు సానా, నిర్మాతలు నవీన యెర్నేని, యలమంచిలి రవిశంకర్, సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ (పుష్ప), నిర్మాత అభిషేక్ అగర్వాల్ (కశ్మీర్ ఫైల్స్), బెస్ట్ ఫిల్మ్ క్రిటిక్ పురుషోత్తమాచార్యులు అవార్డులను అందుకున్నారు. ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే లైఫ్ టైమ్ ఎచీవ్‌మెంట్ పురస్కారాన్ని అలనాటి మేటి బాలీవుడ్ నటి వహీదా రెహ్మాన్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఈ వేడుకకు విచ్చేసిన ఆహూతులందరూ స్టాండింగ్ ఒవేషన్ ఇవ్వడంతో ఆమె భావోద్వేగంతో కంట తడి పెట్టారు.



దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారంతో వహీదా రెహ్మాన్



అవార్డుల స్వీకరణకి ముందు .. తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన విజేతలందరూ కలసిన తరుణంలో క్లిక్‌మన్న ఫొటో.. (కింగ్ సోలోమాన్, నవీన్ యెర్నేని, బుచ్చిబాబుసానా, అల్లు అర్జున్, ప్రేమ్‌రక్షిత్, దేవిశ్రీ ప్రసాద్, చంద్రబోస్, వై.రవిశంకర్)

'నాకు గొప్ప ఆనందంగా ఉంది. నేను ఈ స్థాయికి రావడానికి నటీనటులు, సాంకేతికనిపుణులు, దర్శకులు, నిర్మాతలు.. ఇలా పరిశ్రమకి చెందిన చాలా మంది ఉన్నారు. అందుకే ఈ అవార్డును వారందరికీ అంకితం ఇస్తున్నాను'.

- వహీదా రెహ్మాన్

'ఈ క్షణం మాటల్లో చెప్పలేనిది. ఈ సందర్భాన్ని ఎంతో వినయ పూర్వక మైనదిగా.. గౌరవప్రదంగా భావిస్తున్నా. 'పుష్ప' లాంటి కమర్షియల్ సినిమాకు ఈ అవార్డు రావడం నాకు డబుల్ అచీవ్‌మెంట్'.

- అల్లు అర్జున్

మౌత్ టాక్‌తో థియేటర్లు, కలెక్షన్లు పెరుగుతున్నాయి



అభయ్ నవీన్, అన్వేష్ మైఖేల్, పవన్ రమేష్, దయానంద్ రెడ్డి, కుశాలిని, రోహిణి ప్రధాన పాత్రల్లో నటించిన 'రాక్షస కావ్యం' సినిమాను గరుడ ప్రొడక్షన్స్, పింగో పిక్చర్స్, సినీ వ్యాలీ మూవీస్ బ్యానర్స్‌లో దాము రెడ్డి, శింగనమల కల్యాణ్ నిర్మించారు. శ్రీమాన్ కీర్తి దర్శకుడు.

ఈ చిత్రానికి ఆడియెన్స్ నుంచి రెస్పాన్స్ బాగుండటంతో రోజు రోజుకూ థియేటర్స్, కలెక్షన్స్ పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన సక్సెస్‌మీట్‌లో నిర్మాత దామురెడ్డి మాట్లాడుతూ, 'మా సినిమాకు ప్రేక్షకుల నుంచి రెస్పాన్స్ బాగుంది. రోజు రోజుకూ కలెక్షన్స్ పెరుగుతున్నాయి. ఈ రెస్పాన్స్ చూసి డిస్ట్రిబ్యూటర్స్ కూడా మరో 30 థియేటర్స్ పెంచారు. దీంతో మా సినిమా 130 థియేటర్స్‌లో అందుబాటులోకి రావడం ఆనందంగా ఉంది. ఈ సినిమాతో నటీనటులకు, సాంకేతిక నిపుణులకు మంచి పేరు రావడం ఖాయం. కంటెంట్ బాగుంటే తెలుగు ప్రేక్షకులు బాగా ఆదరిస్తారని మా సినిమా ప్రూవ్ చేసింది' అని తెలిపారు.

టైగర్..ఎమోషన్‌కి అందరూ కనెక్ట్ అవుతారు



వంశీ కృష్ణ

రవితేజ, దర్శకుడు వంశీ కృష్ణ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్ క్రేజీ కాంబినేషన్‌లో రూపొందిన పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'టైగర్ నాగేశ్వరరావు'. ఈ సినిమా ఈనెల 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న సందర్భంగా దర్శకుడు వంశీ కృష్ణ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

'టైగర్ నాగేశ్వరరావు గురించి రెండేళ్ళు రీసెర్చ్ చేశాం. మనకి తెలిసినంతవరకూ ఆయన ఒక దొంగే. అయితే ఆయన ఇన్నర్ సోల్ ఎవరికీ తెలీదు. అది సినిమాలో చూపించాలనిపించింది. టైగర్ నాగేశ్వరరావు అంటే ఒక ఎమోషన్. ఆయనకి మించిన ఎమోషన్ నేను చూడలేదు. ఆయనలో రెండు షేడ్స్ ఉన్నాయి. ఒక షేడ్‌లో చాలా భయంకరమైన వ్యక్తి. మరో కోణంలో చాలా మనసున్న మనిషి. ఈ రెండూ కోణాలు ఆయనలో తీవ్రంగా ఉంటాయి. టైగర్ నాగేశ్వరరావు బ్యూటీ అదే. అయితే దీన్ని తెరపై చూస్తున్నప్పుడు ఎమోషనల్ కనెక్ట్ చేస్తూ ఆసక్తిగా మలచడం ఒక సవాల్‌గా అనిపించింది. దొంగతనాలు చేసిన బంగారాన్ని అమ్మడానికి ఒక చోటు కావాలి. ఆ బెల్ట్‌లో చాలా మంది మార్వాడీలు వచ్చారు. అలా ఓ మార్వాడీ అమ్మాయితో టైగర్ నాగేశ్వర రావుకి అనుబంధం ఏర్పడుతుంది. అదే నుపూర్ పాత్ర. ఇది కల్పితం కాదు. టైగర్ నిజ జీవిత కథలో ఉంది. ఆ పాత్రని నుపూర్ చాలా చక్కగా చేసింది. హేమలత లవణం గురించి అందరికీ తెలుసు. అలాంటి పాత్రకు రేణు దేశాయ్ అయితే బావుంటుదని పించింది. ట్రైన్ సీక్వెన్స్, గోదావరి బ్రిడ్జిని రిక్రియేట్ చేయడం మామూలు విషయం కాదు. చెన్నైలో పోర్ట్ సీక్వెన్స్, జైలు నుంచి తప్పించుకునే సీక్వెన్స్.. ఇలా చాలా వండర్ ఫుల్ సీక్వెన్స్ ఉన్నాయి. అవినాష్ కొల్లా బ్రిలియంట్. తను స్టువర్ట్ పురం క్రియేట్ చేశాడు. జీవీ ప్రకాష్ స్క్రిప్ట్‌ని ఫాలో అయ్యే కంపోజర్. తను కథ సోల్‌ని పట్టుకోగలడు. అదే సమయంలో దాన్ని కమర్షియల్‌గా ఎలా చేయాలో తెలిసిన కంపోజర్. అభిషేక్ నిర్మాతలా కాకుండా ఒక ఫ్యామిలీ మెంబర్‌లా ఉంటారు. ఆయన సపోర్ట్ వలనే ఇంత గ్రాండ్‌గా వచ్చింది' అని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.